తెలంగాణ
# తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 8096660656

సంపుటి :03, సంచిక :26 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, సోమవారం జులై 21, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur




హైదరాబాద్‌లో బోనాల పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. గ్రామదేవతలకు భక్తిశ్రద్ధలతో బోనాలతో నైవేద్యాలు సమర్పించారు. తొట్టెలు, ఫలహార బండ్లు ఊరేగింపు వేడుకలు, పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో వేడుకలు సందడిగా సాగాయి.

# నేడు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం..



## •నేడు ఆల్‌పార్టీ మీటింగ్

**న్యూఢిల్లీ:జులై 20(తెలుగు - వెలుగు):** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. జూలై 21 నుంచి ఆగస్టు 21 వరకు సమావేశాలు జరుగనున్నాయి. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సింధూర్ తర్వాత మొదటిసారిగా ఉభయ సభలు సమావేశమవుతున్నాయి. 21 రోజులపాటు జరుగనున్న ఈ సమావేశాలు వాడీవేడిగా కొనసాగే అవకాశాలు న్నాయి. ఈ సందర్భంగా ఏడు పెండింగ్ బిల్లులతోపాటు 8 కొత్త బిల్లులను ప్రవేశపెట్టడానికి కేంద్ర ప్రభుత్వం మిగతా2లో...




# షాద్‌నగర్‌లో వికసించిన బ్రహ్మకమలం



# హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం..

**హైదరాబాద్:జులై 20(తెలుగు - వెలుగు):** భాగ్య నగరంలో పలు చోట్ల భారీ వర్షం కురుస్తోంది. ముఖ్యంగా గ్రేటర్‌లో మరోసారి కుండపోతగా వర్షం పడుతోంది. జీడిమెట్ల, కొంపల్లి, సుచిత్ర, బాలానగర్, బోయినపల్లి, ఆల్వాల్, మిగతా2లో...

# రాహుల్ సిప్లిగంజ్‌కు భారీ నజరానా

## - ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్:జులై 20(తెలుగు - వెలుగు):** ప్రముఖ సింగర్ రాహుల్ సిప్లిగంజ్‌కు ఇచ్చిన హామీని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకున్నారు. బోనాల పండుగ సందర్భంగా కోటి రూపాయల నగదు పురస్కారాన్ని రేవంత్ ప్రభుత్వం ప్రకటించింది. పాతబస్తీ కుర్రోడిగా మొదలైన రాహుల్ ప్రస్థానం ఆర్.ఆర్.ఆర్ సినిమాలో నాటు నాటు పాట ద్వారా అంతర్జాతీయ స్థాయిలో అస్కార్ దాకా వెళ్లింది. సొంత కృషితో ఎదిగిన అతడు తెలంగాణ యువతకు మిగతా2లో...



# గోదావరిలో పులస

## - అకాశాన్ని అంటుతున్న ధర

**యానాం,జులై 20(తెలుగు - వెలుగు):** యానాం- గోదావరి నదికి వరదలు వస్తుండడంతో యానాంలో పులసల సందడి కొనసాగుతోంది. ప్రస్తుతం వేలంలో పులస మిగతా2లో...

# హిందీని రుద్దితే చూస్తూ ఊరుకోం




- పునర్విభజనతో దక్షిణాదికి అన్యాయం..
- తెలంగాణలో అన్ని పార్టీలు ఏకాభిప్రాయం
- జాతీయ భాష అవసరం లేదు: కేటీఆర్ హెచ్చరిక
- అలా చేస్తూ తక్కువ మాట్లాడే భాషలు కాలక్రమంలో కనుమరుగవుతాయి..

**న్యూఢిల్లీ:జులై 20(తెలుగు - వెలుగు):** కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో ఉత్తర భారతదేశ ఎంపీల సంఖ్య కీలక పాత్ర పోషిస్తున్నందున, అది దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలను, ఆకాంక్షలను విస్మరించే అవకాశం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. జైపూర్‌లో జరిగిన 'టాక్ జర్నలిజం' 9వ ఎడిషన్ చర్చా కార్యక్రమంలో పాల్గొన్న కేటీఆర్, ఉత్తరప్రదేశ్ వంటి ఒక్క రాష్ట్రం కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో కీలకంగా మారడం సమాఖ్య వ్యవస్థకు మంచిది కాదని మిగతా2లో...

# మరోసారి విదేశీ పర్యటనకు నరేంద్ర మోదీ..

## - బ్రిటన్, మాల్దీవుల్లో ప్రధాని టూర్






# సాగర్‌లోకి కృష్ణమ్మ పరవళ్లు

- 242.72 టీఎంసీలకు చేరిన నిల్వలు
- మూడు, నాలుగు రోజుల్లో గేట్లుఎత్తే అవకాశం
- శ్రీశైలంకు మళ్లీ పెరిగిన వరద ఉధృతి
- ఆల్మట్టి, నారాయణపూర్ డ్యామ్‌ల నుంచి లక్ష క్యూసెక్కులు దిగువకు విడుదల

ఉరవకొండ జులై 20(తెలుగు - వెలుగు): నాగార్జునసాగర్‌లోకి కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. శనివారం మధ్యాహ్నం 12 గంటలకు నాగార్జునసాగర్‌లోకి 67,800 క్యూసెక్కులు చేరడంతో నీటి నిల్వ 564.4 అడుగుల్లో మిగతా2లో...

# వైసిపి ఎంపీ మిథున్ రెడ్డికి రిమాండ్

## - రాజమండ్రి జైలుకు తరలింపు



**విజయవాడ జులై 20(తెలుగు - వెలుగు):**ఏపీ మద్యం కుంభకోణం కేసులో ఏ4గా ఉన్న వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టు రిమాండ్ విధించింది. ఆగస్టు 1 వరకు రిమాండ్ విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాల నేపథ్యంలో మిథున్‌రెడ్డిని పోలీసులు రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించ నున్నారు. మిథున్‌రెడ్డిని శనివారం అరెస్టు చేసిన సిట్ అధికారులు.. ఇవాళ విజయవాడ కోర్టు ఎదుట హాజరుపరిచిన సంగతి తెలిసిందే. అంతకు ముందు సిట్ కార్యాలయం నుంచి విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. బీపీ, షుగర్, ఈసీజీ వంటి వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు.. ఎలాంటి అనారోగ్య సమస్యలు లేవని నిర్ధరించడంతో అధికారులు ఆయన్ను ఏసీబీ కోర్టు జడ్జి ఎదుట హాజరు మిగతా2లో...

# సింహవాహిని అమ్మవారి ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

## •ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



**హైదరాబాద్:జులై 20(తెలుగు - వెలుగు):** బోనాలు తెలంగాణ సంస్కృతిలో అనాదిగా కొనసాగుతూ వస్తున్నాయని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యా ఖ్యానించారు. గోల్కొండలో మొదలైన ఉత్సవాలు, సింహవాహిని మహంకాళి అమ్మవారి బోనాల వరకు జరుగుతున్నాయని చెప్పుకొ చ్చారు. ఇవాళ(ఆదివారం) లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారిని మల్లు భట్టి విక్రమార్క దర్శించు కున్నారు. అమ్మవారికి మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి పట్టువస్త్రాలు సమర్పించారు. అమ్మ వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మల్లు భట్టి విక్రమార్కని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. బోనాలు ప్రశాంతంగా అత్యంత భక్తి భావంతో కొనసాగుతున్నాయని తెలిపారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి రాష్ట్ర ప్రజలను చల్లగా చూడమని వేడుకున్నానని అన్నారు. దాదాపు రూ.1290 మిగతా2లో...

# షాద్‌నగర్‌లో వికసించిన బ్రహ్మకమలం



**షాద్‌నగర్ జులై 20(తెలుగు - వెలుగు):** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో బ్రహ్మకమలం వికసించింది. సిమ్లానగర్ కాలనీకి చెందిన కొనియాల అరుణ భాస్కర్ ఇంటి ఆవరణలో శనివారం రాత్రి ఈ బ్రహ్మకమలం పూసింది. ఈ సందర్భంగా దానికి ప్రత్యేక పూజలు చేశారు.బ్రహ్మకమలం హిమాలయ పర్వతాలు, శీతల ప్రదేశాల్లో సంవత్సరానికి ఒక్కసారి మాత్రమే వికసిస్తుంది. అలాంటి బ్రహ్మకమలం తమ ఇంటి ఆవరణలో వికసించడం పట్ల కొనియాల అరుణ భాస్కర్ కుటుంబసభ్యులు హర్షం వ్యక్తం చేశారు. బ్రహ్మకమలం వికసించడంతో సుగంధపు వాసన వెదజల్లిందని, వికసించిన బ్రహ్మకమలాన్ని స్థానికులు చూడటానికి ఆసక్తి చూపారు. అదే విధంగా పట్టణంలోని పలువురి ఇంట్లో బ్రహ్మకమలాలు విరబూశాయి.

# గోదావరిలో పులస

(మొదటి పేజీ తరువాయి)

చేపలు భారీ ధర పలుకుతున్నాయి. ఈరోజు కిలో పులస చేప వేలంలో 22 వేల భారీ ధర పలికింది. ఈ సీజన్‌లో ఇదే అత్యధిక ధర కావడం విశేషం. ఈ చేపను ఓ మత్స్యకార మహిళ కొనుగోలు చేశారు. ఆ పులసను ఆమె మరింత లాభంకు అమ్ముకోనుంది. ఈ సీజన్‌లో పులస చేపల కోసం చాలా మంది ఆసక్తి కనబర్చడం కారణంగానే భారీ ధర పలుకుతున్నాయట.ఈ సీజన్‌లో తొలి పులస చేప యానాం ఫిష్ మార్కెట్‌లో రూ.4000 ధర పలికింది. పులస ప్రియులు వేలంలో పోటీ పడడంతో మరో చేప రూ.15000 పలికింది. గత వారంలో దొరికిన రెండు పులస చేపలు రూ.13 వేలు, రూ.18 వేలుగా అమ్ముడయ్యాయి. తాజాగా ఏకంగా రూ.22 వేల ధర పలికింది. యానాంలో పులసల సందడి మరికొన్ని రోజుల పాటు కొనసాగనుంది. ఈ నేపథ్యంలో రికార్డు ధర పలుకుతుందేమో చూడాలి.గోదావరి నదికి వరదలు వచ్చే సమయంలో పులస సీజన్ ప్రారంభం అవుతుంది. ఈ ఏడాది గోదావరికి వరద నీటి తాకిడి పెరగడంతో పులస చేపల సీజన్ మొదలైంది. నదికి ఎర్ర నీరు ఉధృతంగా రావడంతో పులసలు ఎదురీదుతూ వస్తున్నాయి. ఈ క్రమంలోనే యానాంలో మత్స్యకారుల పంట పండుతోంది. నదీ ప్రవాహానికి అతి వేగంగా ఎదురీదడం పులస ప్రత్యేకత. అంతేకాదు.. ఎంతో రుచికరంగా కూడా ఉంటుంది. అందుకే పులస కోసం వేలంలో ఎంత ధర పెట్టడానికైనా జనాలు వెనుకాడరు. 'పుస్తెలు అమ్మైనా సరే.. పులస తినాలి' అనే నానుడి ఉన్న విషయం తెలిసిందే.

# హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం..

(మొదటి పేజీ తరువాయి)

మల్కాజ్‌గిరి, మౌలాలి,బేగంపేట్, మలక్‌పేట్, చార్మినార్, ముషీరాబాద్, అబిడ్స్, కోటి, హిమాయత్ నగర్, కాచిగూడ, లక్డీకాపూల్, ఖైరతాబాద్, అమీర్ పేట్, అశోక్ నగర్, సికింద్రాబాద్, ఉప్పల్, ముషీరాబాద్, బంజారాహిల్స్, ఓయూ, తార్నాక, నాచారం, మల్లాపూర్, హబ్సిగూడ, కొత్తపేట, హయత్ నగర్, వనస్థలిపురం, ఎల్‌బీ నగర్, దిల్‌సుఖ్‌నగర్, చంపాపేట, సరూర్‌నగర్, గాజుల రామారం, కుత్బుల్లాపూర్, నిజాంపేట్, మియాపూర్, లింగంపల్లి, బాచుపల్లి, హాఫీజ్‌పేట్, ఈసీఐఎల్, కప్రా, నేరేడ్‌మెట్, విద్యానగర్, నల్లకుంట తదితర ప్రాంతాల్లో వాన దంచికొడుతోంది. **GHMC అలర్ట్..** తీవ్ర వర్షం కారణంగా రోడ్లన్నీ జలమయం అయ్యాయి. ఆఫీసు నుంచి ఇళ్లకు వెళ్లే టైమ్ కావడంతో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రానున్న రెండు గంటల్లో నగరంలో పలు చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన భారీవర్షం కురిసే అవకాశముందని GHMC పేర్కొంది. ప్రజలు ఇళ్ల నుంచి బయటకురాకూడదని.. ముఖ్యంగా వరదనీటితో నిండిన ప్రాంతాల్లో తిరగకూడదని హెచ్చరించింది. వర్షాల కారణంగా ఏమైన సమస్యలు తలెత్తితే వెంటనే 040-29555500, 9000113667 టోల్ ఫ్రీ నెంబర్లు కాల్ చేయాలని సూచించింది.

# నేడు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం..

(మొదటి పేజీ తరువాయి)

సిద్ధమైంది. నేషనల్ స్పోర్ట్స్ గవర్నెన్స్ బిల్లు, జియోహెరిటేజ్ సైట్స్, జియో రెలిక్స్ (సంరక్షణ, నిర్వహణ) బిల్లు, మైన్స్ అండ్ మినరల్స్ (అభివృద్ధి, నియంత్రణ) సవరణ బిల్లు, నేషనల్ యాంటీ డోపింగ్ (సవరణ) బిల్లు, మణిపూర్ వస్తు సేవల పన్ను (సవరణ) బిల్లు వంటివి ఇందులో ఉన్నాయి. వీటితో పాటు ఇన్‌కం ట్యాక్స్-2025 బిల్లును కూడా కేంద్రం ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయి. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అలహాబాద్ హైకోర్టు సిటింగ్ న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్‌వర్మను అభిశంసించే తీర్మానం కూడా ఈ సమావేశాలలోనే పార్లమెంటు ముందుకు రానుంది.కాగా, ఆపరేషన్ సింధూర్ తర్వాత ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని పట్టుబట్టిన ఇండియా కూటమికి.. భారత్, పాక్ యుద్ధంలో 5 యుద్ధ విమానాలు నేలకూలాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఆయుధంగా మారనున్నాయి. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, బీహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, జమ్మూకాశ్మీర్ రాష్ట్ర హోదా పునరుద్ధరణ అంశాలపై ప్రతిపక్షాలు చర్చలకు పట్టుబట్టే అవకాశాలున్నాయి. **నేడు అఖిలపక్ష సమావేశం..** 18వ పార్లమెంట్ వర్షాకాల సమావేశాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం నేడు అఖిలపక్ష సమావేశం నిర్వహించనుంది. పార్లమెంటు భవన సముదాయంలోని ప్రధాన హాల్‌లో పార్లమెంటరీ వ్యవహారాలు, మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అధ్యక్షతన ఈ సమావేశం జరగనుంది. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే సమావేశంలో కేంద్ర మంత్రులతో పాటు, ప్రతిపక్షాలకు చెందిన పార్లమెంటరీ పార్టీ నేతలు హాజరుకానున్నారు. సభ సజావుగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించనున్నారు.

# రాహుల్ సిప్లిగంజ్‌కు భారీ నజరానా

(మొదటి పేజీ తరువాయి)

మార్గదర్శకుడని ముఖ్యమంత్రి ప్రశంసించారు.గత ఎన్నికలకు ముందు జరిగిన ఓ కార్యక్రమంలో కూడా అప్పటి టీపీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్‌రెడ్డి రాహుల్ సిప్లిగంజ్‌కు రూ.10 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కోటి రూపాయల నగదు పురస్కారం ఇస్తామని రేవంత్‌రెడ్డి చెప్పారు. ఇటీవల గద్దర్ అవార్డుల సందర్భంగా కూడా ప్రత్యేకంగా రాహుల్ సిప్లిగంజ్‌ను ప్రస్తావిస్తూ త్వరలోనే ప్రభుత్వ ప్రకటన ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. ఆ మేరకు ఇవాళ(ఆదివారం, జులై20) పాతబస్తీ బోనాల పండగ సందర్భంగా రాహుల్‌కు భారీ నజరానాను సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా రేవంత్ ప్రభుత్వానికి రాహుల్ సిప్లిగంజ్ ధన్యవాదాలు తెలిపారు.

# సింహవాహిని అమ్మవారి ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

కోట్లతో దేవాదాయ శాఖకు నిధులు విడుదల చేశామని వెల్లడించారు. రూ.20 కోట్ల నిధులు హైదరాబాద్‌లో బోనాల కోసం విడుదల చేశామని ప్రకటించారు. ప్రభుత్వపరంగా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. మహంకాళి అమ్మవారి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. **అమ్మవారి దర్శించుకున్న ప్రముఖులు** సింహవాహిని మహంకాళి అమ్మవారి దర్శనం కోసం పలువురు ప్రముఖులు క్యూ కడుతున్నారు. హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ కవిత, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన దర్శించుకున్నారు.

# హిందీని రుద్దితే చూస్తూ ఊరుకోం

(మొదటి పేజీ తరువాయి)

స్పష్టం చేశారు. **పునర్విభజన.. కేంద్రంపై అసంతృప్తి..** జనాభా నియంత్రణలో దక్షిణాది రాష్ట్రాలు అద్భుతమైన పనితీరును కనబరిచాయని, అయితే దీని ఫలితంగా నియోజకవర్గాల పునర్విభజనలో వాటికి తీవ్ర నష్టం జరుగుతుందని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. కుటుంబ నియంత్రణను పకడ్బందీగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలకు సీట్లు తగ్గించడం అన్యాయం అని ఆయన అన్నారు.1948లో 26 శాతంగా ఉన్న దక్షిణ భారతదేశ జనాభా ప్రస్తుతం 19 శాతానికి తగ్గిందని, కేరళలో 1950 నుండి ఇప్పటివరకు జనాభా కేవలం 69 శాతం మాత్రమే పెరిగిందని తెలిపారు. దీనికి భిన్నంగా, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో కుటుంబ నియంత్రణ సరిగా అమలు కాలేదని... 1950 నుండి ఇప్పటివరకు 239 శాతం జనాభా పెరిగిందన్నారు. దీనివల్ల పార్లమెంటులో ఉత్తరాది ప్రాతినిధ్యం పెరిగి, దక్షిణాది ప్రాతినిధ్యం తగ్గుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సమాఖ్య వ్యవస్థకు ఇది మంచిది కాదని, మందబలంతో అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం దక్షిణాది ప్రజల ప్రయోజనాలను విస్మరిస్తుందని కేటీఆర్ హెచ్చరించారు. "ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో తెలంగాణ, ఏపీలో ఎమ్మెల్యే స్థానాలు పెంచుతామని చెప్పి ఇప్పటివరకు చేయలేదు. కానీ తమ రాజకీయ ప్రయోజనాల కోసం జమ్మూకాశ్మీర్ , అస్సాంలో అసెంబ్లీ సీట్లను పెంచారు. పార్లమెంటు సాక్షిగా చట్టం చేసిన చోట సీట్లు పెంచకుండా, ఇతర రాష్ట్రాల్లో పెంచడం దేనికి నిదర్శనం?" అని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నియోజకవర్గాల పునర్విభజనలో అన్యాయంపై కాంగ్రెస్‌తో పాటు బీఆర్ఎస్ కూడా ఒకే అభిప్రాయంతో ఉందని, ఇటీవల చెన్నైలో జరిగిన సమావేశంలో ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశామని ఆయన స్పష్టం చేశారు. జనాభా ఆధారంగా సీట్లు తగ్గిస్తే దక్షిణాదికి నష్టం జరుగుతుందని, అందుకే ఎంపీ సీట్లు అలాగే ఉంచి ఎమ్మెల్యే సీట్లు పెంచాలని సూచించారు. **హిందీని రుద్దే ప్రయత్నాలను ఖండించిన కేటీఆర్..** కేంద్ర ప్రభుత్వం జాతీయ భాషగా హిందీని బలవంతంగా రుద్దే ప్రయత్నాలను కేటీఆర్ తీవ్రంగా వ్యతిరేకించారు. దేశానికి ఒక జాతీయ భాష ఉండాల్సిన అవసరం లేదని ఆయన తేల్చి చెప్పారు. "మంద బలం, అధికారం ఉందని జాతీయ భాషగా హిందీని బలవంతంగా రుద్దుతామంటే చూస్తూ ఊరుకునేది లేదు" అని ఆయన హెచ్చరించారు. భారతదేశం విభిన్న సంస్కృతులు, భాషలకు నిలయమని, ప్రతి 250 కిలోమీటర్లకు భాష, సంస్కృతి, ఆహారం, వేషభాషలు మారతాయని ఆయన గుర్తు చేశారు. ఒక జాతీయ భాషను బలవంతంగా రుద్దితే తక్కువ ప్రజలు మాట్లాడే భాషలు కాలక్రమంలో కనుమరుగు అవుతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా ఇంగ్లీష్ కున్న ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, హిందీ నేర్చుకొని అమెరికా, ఇంగ్లాండ్ లాంటి దేశాలకు వెళ్తే ప్రయోజనం ఉంటుందా అని ఆయన ప్రశ్నించారు. ఈ విషయంలో తెలంగాణలోని ప్రధాన రాజకీయ పార్టీలన్నీ ఏకాభిప్రాయంతో ఉన్నాయని కూడా కేటీఆర్ స్పష్టం చేశారు. **ప్రజాస్వామ్యం, ఎన్నికల ప్రక్రియపై ఆందోళనలు..** దేశంలో ప్రజాస్వామ్యం ఉందని, తమకు ఇష్టం వచ్చినట్లు చేస్తానని బీజేపీ అనుకుంటే దాని పరిణామాలకు ఆ పార్టీనే బాధ్యత వహించాల్సి ఉంటుందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అర్హత కలిగిన ఏ ఒక్క వ్యక్తి కూడా ఓటు హక్కును కోల్పోకూడదని ఆయన స్పష్టం చేశారు. బీహార్‌లో జరుగుతున్న ఎన్నికల ఓటర్ల సవరణపై తీవ్ర విమర్శలు వస్తున్నాయని, ఐదు లక్షల మంది ఓట్లు గల్లంతు అయ్యాయని ఆరోపణలు వస్తున్నాయని కేటీఆర్ అన్నారు. ఇది ఆందోళన కలిగించే విషయమని, ఈ పరిణామాలపై ఎన్నికల కమిషన్ ఏం చేస్తుందని ప్రశ్నించారు. "ప్రజలు రోడ్ల మీదకు వచ్చి ఆందోళన తెలపనంత మాత్రాన అంతా బాగుందని కాదు. ఓటర్లు రాజకీయ పార్టీలు, వ్యవస్థ మీద చాలా అసంతృప్తిగా ఉన్నారు. నగరాల్లో ఓటింగ్ శాతం తక్కువగా ఉండటం ఇందుకు ఒక కారణం" అని ఆయన పేర్కొన్నారు.ఎన్నికల తర్వాత ఫలితాల మీద మాట్లాడటం కంటే ఎన్నికలకు ముందే వాటిపై దృష్టి పెట్టాలని, ఒక్క వ్యక్తి ఓటు కోల్పోయినా దానిమీద చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. గత ఎన్నికల్లో కేవలం 12,500 ఓట్ల తేడాతోనే బీహార్‌లో ఆర్జేడీ అధికారాన్ని కోల్పోయిందని, ఓట్ల గల్లంతు ఎంత పెద్ద ప్రభావం చూపుతుందో ఇది స్పష్టం చేస్తుందని ఆయన వివరించారు. **భవిష్యత్ రాజకీయాలపై కేటీఆర్ అభిప్రాయాలు:** ఉత్తర భారతదేశంలో ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్, మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ సంగ్మా, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ అంటే తనకు అభిమానం ఉందని కేటీఆర్ అన్నారు. దక్షిణ భారతదేశం నుంచి శశిథరూర్‌కు మంచి భవిష్యత్తు ఉందని పేర్కొన్నారు. "భారతీయత మాత్రమే కోట్లాది మందిని కలిపి ఉంచగలుగుతుంది. ముందు దేశం.. ఆ తర్వాతే ప్రాంతం, మతం, కులం" అని కేటీఆర్ తన ప్రసంగాన్ని ముగించారు. ఈ వ్యాఖ్యల ద్వారా, నియోజకవర్గాల పునర్విభజన, భాషా విధానం, ఎన్నికల పారదర్శకత వంటి కీలక అంశాలపై దక్షిణాది రాష్ట్రాల ఆందోళనలను, ప్రధానంగా బీఆర్ఎస్ పార్టీ వైఖరిని కేటీఆర్ స్పష్టం చేశారు.

# మరోసారి విదేశీ పర్యటనకు నరేంద్ర మోదీ..

**• బ్రిటన్, మాల్దీవుల్లో ప్రధాని టూర్**

**న్యూఢిల్లీ:జులై 20(తెలుగు - వెలుగు):** ప్రధాని నరేంద్ర మోదీ జులై 23-24 తేదీల్లో బ్రిటన్‌లో పర్యటించనున్నారు. ఇది మోదీకి నాల్గో అధికారిక పర్యటన కానున్నది. అనంతరం ప్రధాని మోదీ జులై 25-26 తేదీల్లో మాల్దీవుల్లో పర్యటించను న్నారు. ఆ దేశ అధ్యక్షుడు డాక్టర్ మొహమ్మద్ మోయిజు ఆహ్వానం మేరకు ప్రధానమంత్రి మోదీ మాల్దీవుల పర్యటనకు వెళ్లబోతున్నారు. ఇది ఆయనకు మూడో మల్దీవుల పర్యటన. అధ్యక్షుడు మోయిజు మాల్దీవుల్లో అధికారం చేపట్టిన తర్వాత ప్రధాని మోదీ మాల్దీవుల పర్యటన ఒక విదేశీ దేశాధినేత తొలి పర్యటన కానున్నది. యూకే పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్‌తో వివిధ అంశాలపై చర్చించనున్నారు. ప్రాంతీయ, ప్రపంచ సమస్యలపై ఇద్దరు నాయకుల మధ్య చర్చలు జరుగనున్నాయి. ప్రధానమంత్రి మోదీ తన యూకే పర్యటన సందర్భంగా కింగ్ చార్లెస్-3ను సైతం కలిసే అవకాశం ఉన్నది. రెండు దేశాలు సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం, పురోగతిపై చర్చించనున్నాయి. వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థ, సాంకేతికత, ఆవిష్కరణ, భద్రత, వాతావరణ మార్పులు, ఆరోగ్యం, విద్య, ప్రజల మధ్య సంబంధాలను మెరుగుపరచడం తదితర అంశాలపై చర్చలుంటాయి. జూలై 26న జరిగే మాల్దీవుల 60వ స్వాతంత్ర్య దినోత్సవానికి ప్రధానమంత్రి మోదీ ముఖ్య అతిథిగా హాజరవుతారు. వివిధ అంశాలపై మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ మొయిజుతో ప్రధాని మోదీ



ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. భారత్-మాల్దీవులు ఉమ్మడి ఆర్థిక, సముద్ర భద్రతా ఒప్పందంపై పురోగతిని ఇద్దరు నాయకులు సమీక్షిస్తారు. 2024 అక్టోబర్‌లో మొహమ్మద్ మొయిజు భారతదేశాన్ని సందర్శించినప్పుడు రెండు దేశాల మధ్య ఈ ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే.

# సాగర్‌లోకి కృష్ణమ్మ పరవళ్లు

(మొదటి పేజీ తరువాయి)

242.72 టీఎంసీలకు చేరుకుంది. సాగర్ నిండాలంటే ఇంకా 69 టీఎంసీలు అవసరం. ఎగువన ఉన్న జలాశయాల నుంచి భారీగా వరద విడుదల చేస్తున్న నేపథ్యంలో మరో మూడు నాలుగు రోజుల్లో నాగార్జున సాగర్ నిండుతుందని అధికారవర్గాలు అంచనా వేస్తున్నాయి. జూరాల, సుంకేశుల బ్యారేజ్‌ల నుంచి శ్రీశైలం ప్రాజెక్టులోకి 1,56,327 క్యూసెక్కులు చేరుతుండగా.. విద్యుదుత్పత్తి ద్వారా ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు 68 వేల క్యూసెక్కులను దిగువన సాగర్‌కు విడుదల చేస్తున్నాయి. శ్రీశైలం నుంచి పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ ద్వారా 20వేల క్యూసెక్కులు, హంద్రీనీవా కోసం 1,013 క్యూసెక్కులను ఏపీ తీసుకుంటుండగా, కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా 1,600 క్యూసెక్కులను తెలంగాణ తీసుకుంటోంది. మహారాష్ట్ర, కర్ణాటకల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కృష్ణా ప్రధాన పాయతోపాటు మలప్రభ, ఘటప్రభలు వరదెత్తుతున్నాయి. దాంతో ఆల్మట్టి, నారాయణపూర్ డ్యామ్‌లలోకి వరద ఉధృతి పెరిగింది. ఆల్మట్టి డ్యామ్‌లోకి 94వేల క్యూసెక్కులు చేరుతుండగా.. 90 వేల క్యూసెక్కులను దిగువకు వదిలేస్తున్నారు. నారాయణపూర్ డ్యామ్‌లోకి 1.15 లక్షల క్యూసెక్కులు చేరుతుండగా.. 1.01 లక్షల క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. జూరాల ప్రాజెక్టులోకి 1.15 లక్షల క్యూసెక్కులు చేరుతుండగా.. 1.22 లక్షల క్యూసెక్కులను దిగు వకు వదిలేస్తున్నారు. తుంగభద్ర డ్యామ్‌కి వస్తున్న 39,339 క్యూసెక్కుల వరదను వచ్చిందొచ్చినట్టుగా దిగువన శ్రీశైలంకు విడుదల చేస్తున్నారు



# వైసిపి ఎంపీ మిథున్ రెడ్డికి రిమాండ్

(మొదటి పేజీ తరువాయి)

పర్చారు.మిథున్‌రెడ్డి అరెస్టుకు 29 కారణాలను సిట్ కోర్టుకు నివేదించింది. సెక్షన్ 409, 420, 120(బీ), రెడ్‌విత్ 34, 37, ప్రివెన్షన్ ఆఫ్ కరెప్షన్ యాక్టు 7, 7ఏ, 8, 13(1)(బీ), 13(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్టు తెలిపింది.సిట్ తరఫున న్యాయవాది కోటేశ్వరరావు, మిథున్‌రెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది నాగార్జునరెడ్డి వాదనలు వినిపిం చారు. పోలీస్ కస్టడీకి తీసుకోవాల్సి ఉన్నందున గుంటూరు సబ్ జైలుకు రిమాండ్ ఇవ్వాలని సిట్ తరఫు న్యాయవాది కోరారు. మిథున్‌రెడ్డి వై కేటగిరీ భద్రత కలిగిన ఎంపీ అని, రిమాండ్ విధిస్తే భద్రత దృష్ట్యా నెల్లూరు జైలులో ప్రత్యేక బ్యారక్ ఇవ్వాలని ఆయన తరఫు న్యాయవాదులు పేర్కొన్నారు. మిథున్‌రెడ్డి ప్యానెల్ స్పీకర్‌గా పనిచేశారని, ఆయన అరెస్టుపై స్పీకర్‌కు సమాచారం ఇవ్వలేదని కోర్టు దృష్టికి తెచ్చారు. ఇరువైపు వాదనలు విన్న న్యాయస్థానం ఆగస్టు 1 వరకు రిమాండ్ విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

# తప్పుడు ప్రచారం తగదు..

**• పాశ్చాత్య మీడియాకు కేంద్ర మంత్రి చురకలు**



**న్యూఢిల్లీ:జులై 20(తెలుగు - వెలుగు):** అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమాన ప్రమాద ఘటనపై పాశ్చాత్య మీడియా కథనాలను కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు తప్పుపట్టారు. విమాన ప్రమాదంపై తుది నివేదిక రాకుండానే వ్యాఖ్యలు చేయడం మంచి పని కాదని సూచించారు. ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో హిండాన్ ఎయిర్‌పోర్ట్ నుంచి తొమ్మిది సిటీలకు ఇండిగో విమాన సర్వీసులను మంత్రి ఆదివారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఆయన తాజా వ్యాఖ్యలు చేశారు.'ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటనకు సంబంధించి తప్పుడు ప్రచారాలు చేయవద్దని ఇప్పటికే పాశ్చాత్య మీడియా సంస్థలకు ఏఏఐబీ విజ్ఞప్తి చేసింది. అయినప్పటికీ స్వప్రయోజనాల కోసం తప్పుడు కథనాలు ప్రచారం చేస్తున్నారు. ఏఏఐబీపై నాకు నమ్మకం ఉంది. బ్లాక్ బాక్స్‌లోని సమాచారాన్ని డీకోడ్ చేయడంలో ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) అసాధారణ ప్రతిభ చూపించింది. దర్యాప్తుపై తుది నివేదిక రాకుండా ఎవరూ ఎలాంటి నిర్ధారణకు రావద్దు' అని మంత్రి పునరుద్ఘాటించారు.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
సోమవారం, 21 జులై 2025


# ఘనంగా శ్రీ మడేళేశ్వర స్వామి ఉత్సవాలు



**తెలుగు వెలుగు ప్రతినిధి (ఏర్గట్ల మండల్):** ఏర్గట్ల మండలంరజక బిడ్డల ఆరాధ్య దైవమైన శ్రీ మడేలేశ్వర స్వామి ఉత్సవాలను ఏర్గట్ల మండల రజక సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రం ఏర్గట్ల లో స్థానిక రజక సంఘ సభ్యులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం లో భాగంగా బోనాలు, డప్పు వాయిధ్యాలతో ఊరేగింపుగా వెళ్లి స్వామి వారి ఆలయం లో ప్రత్యేక పూజాలు నిర్వహించి, నైవేద్యం సమర్పించారు. వర్షలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగుండాలని, ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండేలా దీవించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మునిమాణిక్యం అశోక్, మునిమణిక్యం కిషన్, సాయి,చేపూరి రాజు, చేపూరి సుమన్, ముని మాణిక్యం అజయ్, ఏం మహేష్, ఏం కృష్ణ, ఏం సవిన్, ఏం సంతోష్,ఏం వినోద్, చేపూరి భూమేష్, రజక సంఘం సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు

# అక్కన్న, మాదన్న ఆలయంలో మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు పూజలు



హైదరాబాద్ నగరంలోని అక్కన్న, మాదన్న ఆలయంలో బోనాల సందడి ఘనంగా సాగుతోంది. ఎంతో పురాతన చరిత్ర కలిగిన ఈ దేవాలయాన్ని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు సందర్శించారు. ఆలయ పూజారులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అక్కన్న, మాదన్నల చరిత్ర ఎంతో గొప్పదని కొనియాడారు. వారి చరిత్రను నేటి యువతరం తెలుసుకొని వారి అడుగుజాడల్లో నడవలన్నారు. ఈ కార్యక్రమంలో నాగు నాగేష్, బి. వై. శ్రీకాంత్, కె. జోగేందర్ సింగ్, సత్యకృష్ణ, ఆర్. అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహంకాళి ఆలయంలో బోనాలలో మాజీ ఎమ్మెల్యే బక్కనీ నర్సింలు



బోనాల ఉత్సవాలలో బక్కని నర్సింహులు భాగ్యనగరంలో బోనాలు ఉత్సవాలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. అమ్మవారి దేవాలయాలన్ని భక్తులతో కిటకిటలాడుతున్నాయి. టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ ఎమ్మెల్యె బక్కని నర్సింహులు అక్కన్న, మాదన్న అమ్మవారి ఆలయంతో పాటు, గోలిపూర మహంకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు అందరిని చల్లగా చూడాలని కోరారు. నాగు నాగేష్, బి. వై. శ్రీకాంత్, కె. జోగేందర్ సింగ్, సత్యకృష్ణ, ఆర్. అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

# నల్లమిల్లి “సనాతని”కి మినిమల్ ఆక్సిస్ సర్టిఫికెట్

**తెలుగు - వెలుగు, తూ. గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి మండలం రామవరంకు చెందిన నల్లమిల్లి సనాతని ఢిల్లీలోని ప్రపంచ లాపరోస్కోపి ఆసుపత్రి నుండి మినిమల్ ఆక్సిస్ సర్జరీ ఫెలోషిప్ విజయవంతంగా పూర్తి చేసారు. అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కుమార్తె సనాతని. ఆదివారం ఢిల్లీలో సనాతనికి మినిమల్ ఆక్సిస్ సర్జరీ శిక్షణ సర్టిఫికెట్ అందజేయడం జరిగింది. మినిమల్ ఆక్సిస్ సర్జరీ అనేది సర్జన్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం.



# గురువును పూజిస్తే దేవుడిని పూజించినట్టే :విభిషణ్ ప్రభుజీ





**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి,జూలై 20:** గురుదేవులను సంతృప్తి పరచటం ద్వారా భగవంతుడు సంతృప్తి చెందుతాడని సంగారెడ్డి జిల్లా కంది హరేకృష్ణ టెంపుల్ ప్రతినిధి విభిషణ్ ప్రభుజీ వ్యాఖ్యానించారు. గురుదేవుని సంతృప్తి పరచకుండా కృష్ణ భక్తిభావన స్థితికి ఉద్ధరించబడే అవకాశమే లేదని నొక్కి చెప్పారు. జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు 164 వ నగర సంకీర్తన అట్టహాసంగా జరిగింది. పట్టణంలోని శ్రీరామ్ మందిర్ నుండి హనుమాన్ మందిర్ వరకు, పిమ్మట అట్నుంచి రాచన్న మందిర్ మీదుగా భక్తులు శ్రీకృష్ణ కీర్తనలు పాడుతూ శోభాయాత్ర జరిపారు. అనంతరం శ్రీరామ్ మందిర్ లో ఏర్పాటు చేసిన సత్సంగ సమావేశంలో ఆయన భక్తులను ఉద్దేశించి ప్రవచించారు. కృష్ణ భక్తి భావన గురించి సంపూర్ణంగా తెలుసుకొన్నవారే గురు భక్తి పరంపరను కొనసాగిస్తారని, గురువు ఆజ్ఞలను పాటించడం ద్వారా జీవిత లక్ష్యాలను సాఫల్యం చేసుకోవచ్చని సూచించారు. జీవితపు భౌతిక భావనను పూర్తిగా త్యాగం చేస్తూ భక్తిలో నిమగ్నం కావడమే కృష్ణ భక్తి భావనలో పరిపూర్ణ స్థితి అని చెబుతూ తద్వారా మనిషి పురోగతి సాధించవచ్చని తెలియజేసారు. భగవదనుగ్రహం కోసం ప్రతినిత్యం హరేకృష్ణ మహామంత్రాన్ని జపించాలని హితవు పలికారు. సంపద పెరిగిన కొలదీ భోగానుభవాలపై వాంఛ పెరుగుతుందని, ఈ వాంఛను భగవంతుడిపై మళ్ళించడం ద్వారా ఆత్మ సంతృప్తితో పాటు కుటుంబానికి, సంఘానికి, ప్రాంతానికి సేవ చేసినవారుగా ఉండిపోతారని వివరించారు. తదనంతరం జహీరాబాద్ పట్టణంలో గత 83 సంవత్సరాలుగా అప్రతిహతంగా కొనసాగుతూ వస్తున్న సప్తాహ కార్యక్రమం లో పాలుపంచుకోవడమే కాకుండా స్థానిక హనుమాన్ మందిరం నుండి గడి మొహల్లా లోని బాలాజీ మందిరం వరకు నిర్వహించిన గోపాల కాడ యాత్రలో భక్తులు భాగస్వాములై తమ భక్తిని చాటుకొన్నారు. ఇదిలా ఉండగా మండలం లోని హుగ్గెల్లి గ్రామంలోనూ 129 వ పల్లె సంకీర్తన వైభవంగా జరిగింది. చిన్నారులు, పెద్దలు భక్తి పూర్వకంగా శ్రీకృష్ణుడిని కొలుస్తూ భజనలు చేశారు. గ్రామ ఆంజనేయ స్వామి దేవాలయంలో సత్సంగ సమావేశం నిర్వహించి గ్రామస్థులకు హితోపదేశాలు చేశారు.

# అమ్మవారి అనుగ్రహం అందరిపై ఉండాలి

- బోనాల సందర్భంగా పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు
- పూజా కార్యక్రమాలలో పాల్గొన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి
- 6వ వార్డులో పోచమ్మ బోనాలు






అమ్మ వారి అనుగ్రహం అందరిపై ఉండాలని ప్రజలందరు అమ్మవారి ఆశీస్సులతో సుఖశాంతులతో ఉండేలా దీవించమ్మ అని వేడుకున్నారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.షాద్ నగర్ పట్టణంలోని 6వ వార్డ్ లో జరుగుతున్న పోచమ్మ బోనాలలో బాగంగా పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్న ఎమ్మెల్సి నాగర కుంట నవీన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్లత శ్రీశైలం గౌడ్,విజయ్ కుమార్ రెడ్డి,కమిటీ ప్రెసిడెంట్ మంగ శంకర్,భాను శర్మ,సెక్రెటరీ శ్రీను,క్యాషియర్ షాప్ శ్రీశైలం,కాలనీ పెద్దలు అమర్నాథ్ రెడ్డి బ్యాంకు వెంకటయ్య, చంద్రశేఖర్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్ , శివ , వెంకన్న బాబు ,కిరణ్,బబ్లు రెడ్డి,విష్ణు వర్ధన్ రెడ్డి,అనిల్,దినేష్ సాగర్,సుధీర్,మధు,గుట్ట రాజు, శబరిష్,అన్మరి రాజు,నరసింహ,జిజో జాన్సన్,తదితరులు పాల్గొన్నారు.

# ముచ్చటగా మూడో స్లాబ్..

- భవన విజయంతో అక్షరాభ్యుదయం ..
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..
- ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనం మూడవ స్లాబ్ ప్రారంభం
- త్వరలో సాకారం కానున్న విద్యార్థుల కల







అక్షరంతోనే విద్యార్థులలో అభ్యుదయం వస్తుందని, నూతన భవన విజయంతో విద్యార్థులను ఆ దిశగా నడిపిస్తానని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ పట్టణంలో దాతల సహకారంతో తన సొంత ఖర్చులు కూడా కలిపి నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల మూడవ అంతస్తు స్లాబ్ పనులను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత వేగంగా, అత్యాధునిక వసతులతో ఈ కళాశాల నిర్మాణం పనులను చేపడుతున్నామని స్పష్టం చేశారు. నూతన భవనం కలను త్వరలో సాకారం చేసి పిల్లల చేతికి అందిస్తామని అన్నారు. విద్యార్థులు చక్కని చదువులతో మంచి ఫలితాలు తీసుకురావాలని, తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలని అన్నారు. భవన నిర్మాణం విషయంలో అనుకున్న బడ్జెట్ చేయి దాటిపోతున్నప్పటికీ ఎక్కడా రాజీ పడకుండా నిర్మాణం జరుపుతున్నామని వెల్లడించారు. చరిత్రలో ఎప్పుడు ఎవరు కనివిని ఎరుగని రీతిలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ఎంతో ఆత్మసంతృప్తిని ఇస్తుందని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, చెంది తిరుపతి రెడ్డి, కొందుర్గు మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, పశువుల బుచ్చయ్య, ఫరూక్ నగర్ మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, లింగారెడ్డి గూడ అశోక్, ముబారక్, ఖదీర్, మహబూబ్, నందిగామ శంకర్, చటాన్ పల్లి శేఖర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి భావానికి ప్రతీకగా నిలిచే ఆషాఢ మాస బోనాలు

- షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి



షాద్ నగర్ మున్సిపల్ 6వ వార్డు. సాయి బాబా కాలనీలో పోచమ్మ తల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, సంస్కృతిక విలువలకు, మరియు భక్తి భావానికి ప్రతీకగా నిలిచే ఆషాఢ మాస బోనాల పండుగను ఘనంగా జరుపుకుంటున్న ఈ సందర్భంగా, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి షాద్ నగర్ మున్సిపాలిటీ 6 వార్డు సాయి బాబా కాలనీ లో పోచమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో, ఆరోగ్యంగా, అభివృద్ధి బాటలో ముందుకు సాగాలని తల్లిని ప్రార్థించినమాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి “బోనాల పండుగ మాకు ఒక ఆధ్యాత్మిక ఉత్సవమే కాదు – ఇది మన ఐక్యత, మన గొప్ప సంస్కృతి, మన విలువలకు నిదర్శనం. ఈ సందర్భం ప్రజలకు శుభం కలగాలని, అన్నివిధాలా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను,” అని మాజీ ఎమ్మెల్యేచౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, మాజీ కౌన్సిలర్ విజయ్ కుమార్ రెడ్డి, శ్రీశైలం గౌడ్, మురళీ మోహన్(అప్పి),కాలనీ వాసులు అమర్నాథ్ రెడ్డి, వెంకన్న బాబు, భాను శర్మ, మంగ శంకర్ ,శ్రీను, శ్రీశైలం, చంద్రశేఖర్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్ ,కిరణ్,బబ్లు రెడ్డి,విష్ణు వర్ధన్ రెడ్డి,నీరటి వాసు, రాజేష్లు పాల్గొన్నారు.

# సెకండ్ ఊటీగా షాద్ నగర్ నామం సార్థకం

- కార్మిక నేత ఇంట్లో వికసించిన బ్రహ్మ కమలం..
- 11పుష్పాలతో “కమల సోయగం”
- కార్మిక నాయకులు పినపాక ప్రభాకర్ మంగాదేవి స్వగృహంలో బ్రహ్మ కమలాలు

ఉత్తరఖాండ్? రాష్ట్ర పుష్పమైన బ్రహ్మ కమలం పువ్వు సోయగాలు ఇప్పుడు షాద్ నగర్ ప్రాంతంలో అబ్బుర పరుస్తున్నాయి. చల్లని ప్రదేశాలలో వికసించే ఈ పుష్పాలు ఇప్పుడు షాద్ నగర్ గడ్డపై కూడా అదే రీతిలో పుష్పాలు వికసిస్తుండడంతో ఈ ప్రాంతం మరోసారి సెకండ్ ఊటీగా తన పేరును సార్థకం చేసుకుంటుంది. ఈ ప్రాంతానికి అన్ని సీజన్లతో పోలిస్తే చల్లని ప్రదేశంగా పేరు ఉంది. చాలామంది సెకండ్ ఊటీగానే పిలుస్తారు. అయితే ఇప్పుడు ఈ ప్రాంతంలో కూడా ఎక్కడో హిమాలయాల్లో ఇతర చల్లని ప్రదేశాల్లో ఉండే బ్రహ్మ కమలాలు విరివిగా ఇక్కడ పూస్తున్నాయి. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో కార్మిక సంక్షేమ సంఘం నేత పినపాక ప్రభాకర్ రావు, మంగాదేవి దంపతుల ఇంట్లో 11 బ్రహ్మ కమలాలు పూశాయి. నిన్న రాత్రి పట్టణంలో అనేకమంది ఇండ్లలో కూడా ఇదే విధంగా గుత్తులు గుత్తులుగా బ్రహ్మ కమలాలు విరబూశాయి. తాజాగా కార్మిక నేత ప్రభాకర్ రావు ఇంట్లో కూడా 11 బ్రహ్మ కమలాలు వికసించడంతో వారు ఆనందం వ్యక్తం చేశారు. సీజన్ వైస్ గా పూచే ఈ పువ్వులు ఇలా ఇంట్లో ఒక్కసారిగా సందడి చేయడంతో



వారి ఆనందానికి అవధులు లేకుండా పోయింది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 11 పుష్పాలు వికసించాయి. పినపాక ప్రభాకర్ రావు సతీమణి మంగాదేవి తమ ఇంట్లో కుండిల్లో కొంత కాలం క్రితం బ్రహ్మకమలం చెట్టును నాటారు. మొదటిసారి పువ్వులు వికసించడంతో కాలని వాసులు చూసి తరిస్తున్నారు. ఇంట్లో బ్రహ్మ కమలం ఇన్ని పువ్వులు పూయడం చాల సంతోషంగా ఉందని కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు. బ్రహ్మకమలం చూడాలంటే అదృష్టం ఉండాలని అందరి చెబుతుంటారు. భారతీయ సంస్కృతిలో దీనికి చాల ముఖ్యమైన స్థానం ఉంది. హిందూ పురాణాల ప్రకారం బ్రహ్మ కమలం పై బ్రహ్మదేవుడు కూర్చుని ఉంటాడు. అలాగే దీనిని కింగ్? హిమాలయన్? ఫ్లవర్స్? అని పిలుస్తారు. దీనిలో అనేక ఔషధ గుణాలు కూడా ఉంటాయి. పరమ శివుడికి బ్రహ్మకమలం చాలా ఇష్టమని పురాణాలు చెబుతున్నాయి.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# ఒకేసారి వికశించిన 22 బ్రహ్మ కమలాలు..

**• షాద్ నగర్‌లో గుత్తులు గుత్తులుగా బ్రహ్మ కమలాలు**



బ్రహ్మ కమలం ఒక దైవిక పుష్పం. ఇది చాలా అరుదైన పుష్పం.. రాత్రిపూట వికసించి ఉదయానికి వాడిపోయే ప్రత్యేకత దీనికి ఉంది. బ్రహ్మ కమలం మతపరమైన ప్రాముఖ్యం, పౌరాణిక నేపథ్యం ఉంది. ఈ అరుదైన పుష్పం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఆఫీసర్స్ కాలనీలోసునీత, వెంకట్ రెడ్డి దంపతుల ఇంట్లో ఒకేసారి గుత్తులు గుత్తులుగా 22 పుష్పాలు వికశించి చూపరులను ఆకట్టుకుంది. ప్రకృతిలో రకరకాల పువ్వులున్నాయి. అటువంటి పువ్వుల్లో ఒకటి బ్రహ్మ కమలం. ఈ పువ్వులకు హిందూ మతంలో పువ్వులకు విశిష్ట స్థానం ఉంది. హిమాలయాల్లో కనిపించే ఈ అరుదైన మొక్కను ఇప్పుడు ఇంట్లో కూడా పెంచుకుంటున్నారు. మొగ్గ తొడిగిన తర్వాత రెండు, మూడు వారాలకు ఈ బ్రహ్మ కమలం వికశిస్తుంది. అయితే ఈ అరుదైన పుష్పం రాత్రి సమయంలో మాత్రమే వికశిస్తాయి. ఉదయం వాడిపోతాయి. అయితే బ్రహ్మ కమలాలు వికశించినప్పుడు వచ్చే పరిమళం చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. మతపరమైన ప్రాముఖ్యం, పౌరాణిక నేపథ్యం ఉన్న ఈ బ్రహ్మ కమలం ఒకేసారి పదుల సంఖ్యలో వికశించి చూపరులను ఆకట్టుకున్నాయి.సునీత వెంకట్ రెడ్డి దంపతుల ఇంట్లో బ్రహ్మకమలం పుష్పాలు వికసించి ఒకేసారి ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 22 పుష్పాలు విరబూసాయి. గతంలో ఇదే మొక్కకు కొంచెం తక్కువ పుష్పాలు వికశించాయి. ఈసారి మాత్రం పువ్వులు విరగబుశాయి.ఈ పువ్వులు పూచిన ఇంట్లో సమస్యలు తొలగిపోతాయని ఆధ్యాత్మిక నమ్మకం. అయితే రాత్రి సమయంలో పూసే ఈ పువ్వులు సూర్యోదయానికి ముందే వాడిపోతాయి. బ్రహ్మ కమలం వికసించే ప్రదేశం పవిత్రమైనదిగా భావిస్తారు. అందుకనే చాలామంది ఇళ్లలో బ్రహ్మ కమలం మొక్కను పెంచుతారు. ఈ మొక్క ఉన్న ఇంట్లో లక్ష్మీదేవి నివాసం ఉండటంతో పాటు ఆనందం, శాంతి, శ్రేయస్సు లభిస్తాయని నమ్ముతారు. అంతేకాదు బ్రహ్మ కమలం వికసించిన ఇంట్లో అప్పటి వరకూ ఉన్న సమస్యలు తొలగిపోతాయని విశ్వాసం.

# భక్తిశ్రద్ధలతో బోనాలతో నైవేద్యాలు సమర్పించడం మన సంస్కృతి

**• బీమారంలో అంగరంగ వైభవంగా బోనాల ఉత్సవాలు**

**• యువనాయకులు రాఘవేందర్ గౌడ్ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**• జన్మదిన సందర్భంగా పాఠశాలకు స్మార్ట్ టీవీని అందించిన రాఘవేందర్ గౌడ్**









గ్రామదేవతలకు భక్తిశ్రద్ధలతో బోనాలతో నైవేద్యాలు సమర్పించడం పోతరాజుల విన్యాసాలు,శివసత్తుల పూనకాలతో బోనాల వేడుకలు జరగడం మన తెలంగాణ సంస్కృతికి నిదర్శనమని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి అన్నారు.ఫరూక్ నగర్ మండలంలోని భీమారం గ్రామంలో జరుగుతున్న బోనాల కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం బీమారం గ్రామ బీఆర్ఎస్ యువ నాయకులు రాఘవేందర్ గౌడ్ జన్మదిన వేడుకలలో పాల్గొని రాఘవేందర్ గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ సందర్భంగా గ్రామంలోని పాఠశాలకు స్మార్ట్ టీవీని రాఘవేందర్ గౌడ్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి చేతులమీదుగా అందచేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వీరేశం గుప్త,కుమ్మరి మహేష్,కే రాఘవేందర్ యాదవ్, గిరి బాబు,టీ ప్రశాంత్ గౌడ్,పి శ్రీనివాస్, నీలం జగన్,వై యాదయ్య,బాల్ రాజ్,దినేష్ సాగర్, శివా చారి,సుధీర్, మధు, అన్వారి రాజు,తదితరులు పాల్గొన్నారు

# శ్రీవాణి నగర్ కాలనీలో భక్తిశ్రద్ధలతో బోనాల ఉత్సవం

**• కాట శ్రీనివాస్ గౌడ్‌కు ఘన స్వాగతం - ప్రత్యేక పూజలతో అమ్మవారి దర్శనం**







ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీవాణి నగర్ కాలనీలో భక్తిశ్రద్ధలతో బోనాల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ గారు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాట శ్రీనన్న గారిని స్థానికులు ఘనంగా స్వాగతించి, సన్మానించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ గారు మాట్లాడుతూ, "బోనాల పండుగ మన తెలంగాణ సంస్కృతి యొక్క ప్రతీక అని అన్నారు. భక్తుల ఆకాంక్షలు తల్లి తీర్చి, సమాజానికి శాంతి, సౌభాగ్యం ప్రసాదించాలని ఆకాంక్షిస్తున్నాను" అని అన్నారు

# ఈర్ష్యా ద్వేషాలు మంచివి కావు: సామాజిక వేత్త వంగూరి గంగిరెడ్డి



సమాజంలో ఈర్ష్య ద్వేషాలు మంచివి కావని వాటి వల్ల వినాశనం తప్ప మరో ప్రయోజనం ఉండదని షాద్ నగర్ ప్రముఖ రచయిత కవి సామాజికవేత్త వంగూరి గంగిరెడ్డి అభిప్రాయపడ్డారు. జర్నలిస్ట్ కేపీని కలుసుకొని వాహనంపై దాడి ఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి ఆకృత్యాలకు పాల్పడిన వారిని పోలీసు శాఖ ఖచ్చితంగా శిక్షించాలని ఆయన కోరారు. కారణాలు ఏవైనా అది వ్యక్తిగతమైన లేదా వృత్తి పరమైన ఈర్ష్యద్వేషాలు మంచివి కావని సూచించారు. దాడి ఎందుకు జరిగిందో ఎందుకు చేశారు తెలియదు కానీ దీనిని మాత్రం తాము మీడియాపై జరిగిన దాడిగానే చూస్తామని కరాకండిగా చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టు ఏపీ సమాజంలో ఎందరికో సుపరిచితులని అతని కలం ద్వారా అనేక విషయాలు వెలుగులోకి వస్తున్నాయని వృత్తిపరమైన లేదా ఇతర అంశాలలో లక్ష్యంగా చేసుకొని ఇలాంటి దాడులను చేసి భయపెట్టే విధంగా చూసేందుకు ఇలాంటివి చేస్తుంటారని ఇలాంటి వాటికి భయపడే ప్రసక్తే ఉండదని సమాజమే అండగా ఉంటుందని గంగిరెడ్డి స్పష్టం చేశారు. ఈ ఘటనను తాను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో ఇలాంటి చేష్టలు సరికాని పోలీసులు వెంటనే దీనిపై కఠిన చర్యలు తీసుకొని మీడియాకు భద్రత కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని గంగిరెడ్డి పేర్కొన్నారు.

# రేవంత్ రెడ్డి మాటలు సరికావు

**• నాగర్ కర్నూల్ సభలో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ఆక్షేపన**

**• ముదిరాజ్, రజక జాతులకు క్షమాపణలు చెప్పాలి**

**• బీజేపీ నాయకులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ డిమాండ్**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల నాగర్ కర్నూల్ సభలో రజక మరియు ముదిరాజ్ జాతుల గురించి చేసిన వ్యాఖ్యలు బీసీ సమాజాన్ని అవమానపరిచేలా ఉన్నాయనీ ఇలాంటి వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలని షాద్ నగర్ బిజెపి నాయకులు ప్రశాంత్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. "బట్టలు ఉతికే జాతి వీర్లపల్లి శంకర్, చేపలు పట్టే జాతి వాకిటి శ్రీహరి అంటూ కులవృత్తులను అవమానపరిచే విధంగా అహంకార ధోరణితో సీఎం రేవంత్ రెడ్డి మాటలు మాట్లాడటం రాష్ట్ర రాజకీయ వ్యవస్థలో అసభ్యకరమైన ధోరణి అని ఆందోళన వ్యక్తం చేశారు. మా ఓట్లు లేకుండా రేవంత్ రెడ్డి కనీసం సర్పంచ్ స్థానానికే కూడా చేరుకోలేరని, ప్రజాస్వామ్యంలో కులాలు, మతాలు ఆధిపత్యానికి చిహ్నాలు కావనీ కష్టపడే, పోరాడే బీసీ సమాజం తెలంగాణలో రాజకీయ శక్తికి ప్రధాన స్తంభం అని కొనియాడారు. రాష్ట్ర ప్రజలకు అవమానం కలిగించేలా మాట్లాడినందుకు రేవంత్ రెడ్డి వెంటనే బహిరంగంగా క్షమాపణ చెప్పాలనీ బీసీ సమాజం గౌరవాన్ని కాపాడే పోరాటం భవిష్యత్తులో మరింత బలంగా కొనసాగుతుందని ప్రశాంత్ స్పష్టం చేశారు.

# అమీన్‌పూర్ మున్సిపాలిటీలో ఘనంగా ఆషాఢ మాస బోనాలు

**• బోనాల ఉత్సవంలో పాల్గొన్న కాట సుధా శ్రీనివాస్ గౌడ్**











ఆషాఢ మాస బోనాల పండుగను పురస్కరించుకుని అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఇక్రిసెట్ కాలనీ, శివ సాయి రామ్ నగర్ కాలనీ, లింగమయ్య కాలనీల్లో భక్తిశ్రద్ధలతో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారికి బోనాలు సమర్పిస్తూ, గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కాట సుధా శ్రీనివాస్ గౌడ్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె ఆలయాన్ని సందర్శించి అమ్మవార్లను దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులతో కలిసి హారతులు సమర్పించారు.ఈ సందర్భంగా కాట సుధా గారు మాట్లాడుతూ, "బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు ప్రతిరూపం. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ ఆరోగ్యం, శాంతి, సంతోషం నిండిన జీవితం కలగాలనీ కోరుకుంటున్నాను" అని అన్నారు.

# ఖచ్చితంగా మీడియాపై దాడిగానే పరిగణిస్తాం

**- షాద్ నగర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్**



జర్నలిస్టు కేపీపై జరిగిన దాడిని మీడియాపై దాడిగానే భావిస్తామని ఇలాంటి ఆకృత్యాలకు పాల్పడే వారిని చట్టం ప్రకారం కఠినంగా శిక్షించాలని షాద్ నగర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, లారీ యజమానుల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సయ్యద్ సాదిక్ పేర్కొన్నారు. జర్నలిస్ట్ కేపీని ఆయన స్వగృహంలో కలుసుకొని మాట్లాడారు. వాహనాలపై దాడి చేసే వారిని పిరికిపంద చర్యగా ఆయన పేర్కొన్నారు. ఏం ఆశించి ఏ ప్రయోజనం కోసం అదంతాకులు దాడి చేశారు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. సమాజం ముందు ఇలాంటి వారి విపరీత పోకడలను బయటపెట్టాల్సిన అవసరం ఉందన్నారు. భౌతిక దాడులకు పాల్పడాలని అనుకుంటే సమాజంలో శాంతిభద్రతలు ఉండవని ఇలాంటివి మంచి పద్ధతి కాదని సూచించారు. వాహనాన్ని ధ్వంసం చేసినంత సునాయాసంగా వ్యక్తుల ఆశయాలను ధ్వంసం చేయలేరని సాధిక్ తెలిపారు. ఆశయాలే ఆయుధాలే అసాంఘిక శక్తులను వెంటాడుతాయని హెచ్చరించారు

# బొంతపల్లిలో ఘనంగా బోనాల పండుగ





గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లి బోనాల పండుగను గ్రామస్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తి ఊరేగింపుగా ఆలయం వరకు వెళ్లగా, పోతురాజు విన్యాసాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. డప్పుల వాద్యం, వాతావరణాన్ని ఉత్సాహంగా మార్చాయి. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకలో ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తుల మధ్య ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, విజయభాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నాగేందర్ గౌడ్,శంకర్ యాదవ్,గోపాల్, రమేష్, చక్రపాణి, వినోద్ గౌడ్,హరికృష్ణ, సత్యనారాయణ, ఆంజనేయులు, యువకులు మహిళలు పాల్గొన్నారు.

# నేడు స్వాగ్రామానికి రానున్న జనార్ధన్ మృత దేహం



తెలుగు వెలుగు ప్రతినిధి,(ఏర్గట్ల మండలం)లోని తాళ్ళ రాంపూర్ గ్రామానికి చెందిన బక్కురి జనార్ధన్ 48, పది రోజుల క్రితం ఒమాన్ దేశం లో శీన మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తుండగా వేగంగా వచ్చిన కారు ఢీ కొనడంతో జనార్ధన్ అక్కడికక్కడే మృతి చెందినట్లు జనార్ధన్ కుటుంబ సభ్యులు తెలిపారు. కంపెనీ, ఎన్ ఆర్ ఐ ల సహకారం తో జనార్ధన్ మృత దేహం నేడు స్వగ్రామానికి రానున్నట్లు తెలిపారు.మృతునికి భార్య లలిత తో పాటు ఇద్దరు కుమార్తెలు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. జనార్ధన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

# "నవీన్ రెడ్డి" టైం స్టార్ట్ నౌ..!

- నీ దూకుడు.. సాటెవ్వరు..?
- సునామీలా దూసుకొస్తున్న ఎమ్మెల్సీ..
- జెట్ స్పీడ్‌తో బిఆర్ఎస్ పార్టీలో కీలక పాత్ర..
- భవిష్యత్‌లో ప్రత్యర్థులను కట్టడి చేసేందుకు వ్యూహాలు..
- పార్టీలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు లాంటి హేమాహేమీల అండ..











ఒక నేత ఎదిగాడంటే దానికి చాలా సమయం పడుతుంది.. కార్యకర్త నుంచి మొదలుపెట్టి నాయకుడు దాకా ఎన్నో మైళ్ళు రాళ్లు దాటాల్సి ఉంటుంది.. మరెన్నో పాట్లు పడాల్సి ఉంటుంది.. అవన్నీ చేస్తే అతడు నవీన్ రెడ్డి ఎలా అవుతాడు..? దూకుడుగా ముందుకు వెళ్లాడు.. సుడిగాలిలా చుట్టి తన స్థానాన్ని పదులపరుచుకున్నాడు.. తుఫానులా ప్రత్యర్థులను ఎదిరించాడు.. ప్రస్తుతం సునామీలా రాజకీయాల్లో తన ప్రత్యర్థులను భయపెడుతున్నాడు.. అతడే డేర్ అండ్ డాషింగ్ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి. తన వేగంతో అటు ప్రత్యర్థులలో భయాన్ని, సొంత పార్టీలో ఆశ్చర్యాన్ని కలిగిస్తూ ముందుకు నడుస్తున్న మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి గురించి నాలుగు మాటలు చెప్పుకుంటే..**సడెన్ స్టార్.. నవీన్** ఈ మాట షాద్ నగర్ నియోజకవర్గంలో అతికినట్టుగా సరిపోయే వ్యక్తి నవీన్ రెడ్డి. ఒక్క మాటలో చెప్పాలంటే తనకు ఇది చేయాలి అనిపిస్తే "ఎవరి మాట వినడు సీతయ్య" అన్నట్టే ఉంటారు. ఎందుకంటే తాను ఏదైనా మనసులో అనుకుంటే ఎవరి మాట వినకుండా తనదైన ఆలోచనలతో ముందుకు సాగి తన ప్రతి స్వప్నాన్ని సాకారం చేసుకుంటాడు. ఇతనిది పెద్ద వయస్సు కాదు.. అనుభవం ఉన్న నాయకుడు కాదు.. కొమ్ములు తిరిగిన రాజకీయవేత్త కాదు.. కానీ తనకేం కావాలో తనకి తెలుసు.. అది ఎలా సాధించుకోవాలో తెలుసు.. కొమ్ములు తిరిగిన రాజకీయ నేతలైనా, అపార అనుభవం గల ఎవరైనా నవీన్ రెడ్డి ముందు రాజకీయంగా ఎత్తువేస్తే చిత్తు కావాల్సిందే. ఇదేదో మెహర్బానీ ల కోసం ఏదో నాలుగు అక్షరాలు రాయడం కోసం కాదు.. అతను రాజకీయాల్లో జెడ్పిటిసి గా గెలిచి ఎవరూ ఊహించని విధంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ అయ్యాడంటేనే అర్థం చేసుకోవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ హవా నడుస్తూ గత అసెంబ్లీ ఎన్నికల్లో విజయ విహారం చేస్తుంటే సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా పాలమూరులో ఎవరి అంచనాలకు అందని విధంగా ఎమ్మెల్సీ సీటు కొట్టి సాక్షాత్తు కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావు మరెందరో చేత భళా నవీన్ అని అనిపించుకున్నారు. కెసిఆర్ భుజం తట్టి ఆశీర్వదించి నీకు తిరుగు లేదన్న ఆ అభిశంస తన జీవితంలో మర్చిపోలేని ఘట్టం. తన రాజకీయ చతురతతో వేగంగా పావులు కదిపే నైజం అతని సొంతం.. ఎవరి అంచనాలకు అందని వ్యూహాలతో ముందుకు సాగుతాడు. అదే అతని విజయ రహస్యం. గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు జెడ్పిటిసిగా గెలిచిన తాను ఎవరు ఊహించని విధంగా జడ్పీ వైస్ చైర్మన్ గా పదవి అందుకొని తన సత్తా చాటాడు. ఇక గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ పార్టీలోకి అడుగుపెట్టి పార్టీ విజయం కోసం తీవ్రంగా శ్రమించాడు. కానీ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వ్యతిరేకతకు కారణంగా నియోజకవర్గంలో బీఆర్ఎస్ ను షాద్ నగర్ నియోజకవర్గంలో గట్టెక్కించలేకపోయాడు. కానీ అందరి అంచనాలను తారుమారు చేస్తూ అతి కొద్ది కాలానికి పార్టీ నుంచి ఎమ్మెల్సీ టికెట్ అందుకొని అందరూ తనవైపు చూసేలా చేసుకోగలిగాడు. ఎమ్మెల్సీగా ముఖ్యమంత్రి సొంత జిల్లాలోని విజయ బావుటా ఎగురవేసి అప్పటికే అసెంబ్లీ ఫలితాలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న బిఆర్ఎస్ పార్టీకి పాలమూరు జిల్లాలో లభించిన బాహుబలిలా కెసిఆర్ కు లభించాడు. ఇది ప్రత్యర్థుల్లోనే కాదు, సొంత పార్టీలోనూ అందరిని ఆశ్చర్యానికి గురి చేసే అంశం. గెలుపు కూడా అంత సులువేం కాదు.. కానీ తన సకల శక్తులను వడ్డి గెలుపు రేసుగుర్రంగా నిలిచాడు. ఎవరు నమ్మిన నమ్మకపోయినా మొదల్లగూడెం ఒక గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చి ఉమ్మడి జిల్లాకే నాయకుడిగా ఇంత వేగంగా ఎదగడం నవీన్ రెడ్డికి మాత్రమే సాధ్యమయ్యే విషయం.**అందరి చూపు తనవైపే..** ప్రస్తుతం అందరి చూపు నాగర్ కుంట నవీన్ రెడ్డి వైపే ఉంది. ఎందుకంటే రాజకీయంగా ఎప్పటికప్పుడు కొత్త ట్విస్టులు ఇస్తూ ముందుకు సాగే నవీన్ రెడ్డి మున్ముందు ఇంకా ఎలాంటి సంచలనాలు సృష్టిస్తాడో అన్న ఉత్కంఠ ప్రతి ఒక్కరిలోనూ ఉంది. ప్రస్తుతానికి అయితే స్థానిక సంస్థల ఎన్నికల మీద తన ఉమ్మడి జిల్లాపై దృష్టి పెట్టిన ఆయన ప్రత్యర్థుల మీద విజయం సాధించి పార్టీని గ్రామీణ స్థాయిలో మళ్లీ నిలబెట్టాలనే కృతనిశ్చయంతో ఉన్నారు. తనకంటూ ప్రత్యేకంగా నాయకులను, కార్యకర్తలను, అభిమానించే వర్గాన్ని సృష్టించుకున్న నవీన్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవుల వైపు వెళ్లాలని లక్ష్యంతో ప్రతి అడుగు వ్యూహాత్మకంగా ముందుకు వేస్తున్నాడు. ప్రస్తుతం షాద్ నగర్ అసెంబ్లీ రాజకీయాలలో నాగర్ కుంట నవీన్ రెడ్డి శైలి ప్రత్యేకంగా మారింది. వివిధ కార్యక్రమాల ద్వారా నిత్యం జనాలలో ఉంటూ, సీఎం సహాయ నిధిని కూడా బాధితులకు అందిస్తూ తనదైన ముద్ర వేసే ప్రయత్నం చేస్తున్నాడు. ఈ ప్రయాణం తన ప్రస్థానంలో అత్యంత ప్రత్యేకంగా మారండి. మంత్రి కేటీఆర్ కూడా పలు సందర్భాలలో నవీన్ రెడ్డిని అభినందించడం ఇక్కడ విశేషం. రాజకీయంగా పార్టీలో తన ప్రాధాన్యతను పెంచుకుంటున్న నవీన్ రెడ్డి భవిష్యత్తులో ఎటువైపు ఎలాంటి పదవుల కోసం అడుగులు వేస్తాడో.. ఎలాంటి విజయాలు సాధిస్తాడో.. అన్నది చర్చనీయాంశంగా మారింది. షాద్ నగర్ నియోజకవర్గంలో భారత రాష్ట్ర సమితిలో తురుపుముక్క నవీన్ రెడ్డి. నియోజకవర్గంలో అతనికి ఉన్న క్రేజ్ ఇప్పుడు అంత ఇంతా కాదు. నవీన్ రెడ్డి ఫాలోయింగ్ ని చూస్తే అతని ప్రత్యర్థులకే జలక్ పుడుతుంది. నవీన్ రెడ్డి యువర్ టైం స్టార్ట్ నౌ..!

## మైనంపల్లి హనుమంతరావు పైన చట్టారీత్యా చర్యలు తీసుకోవాలి

**తెలుగు వెలుగు ప్రతినిధి(ఏ ర్గట్ల మండలం):** ఏ ర్గట్ల మండలం.టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీటిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారకరామారావు మీద ఇష్టారీతిన అనుచిత వ్యాఖ్యలు చేసిన మైనంపల్లి హనుమంతరావు పైన చట్టారీత్యా చర్యలు తీసుకోవాలని ఏర్గట్లమండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కెసిఆర్ పెట్టిన భిక్షతో రాజకీయంగా పదవులు అనుభవించి ఈరోజు కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లి కేటీఆర్ గారి పైన నోటికి వచ్చినట్లు, అరేయ్ తోరెయ్ అంటూ సంగతి చూస్తా అంటూ మాట్లాడుతున్న మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మీద చట్టారీత్యా చర్యలు తీసుకోవాలని ఏర్గట్ల మండల బిఆర్ఎస్ పార్టీ తరఫున పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇలాంటి భాష మరోమారు ఇలాగే మాట్లాడితే తమదైన శైలిలో సమాధానం చెబుతామని పార్టీ కార్యకర్తలు నాయకులు ఊరుకోరని మైనంపల్లి హనుమంతరావుని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజాపూర్ణానందం, తాజా మాజీ ఎంపీపీ ఉపేందర్ రెడ్డి, మండల టిఆర్ఎస్ జనరల్ సెక్రెటరీ



శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి మధుసూదన్, గ్రామ శాఖ అధ్యక్షులు లు నరసయ్య నాయకులు లోలం అశోక్ అంజిరెడ్డి,బద్దం హనుమాండ్లు, గడ్డం రమేష్ రెడ్డి, కొలిపాక శ్రీనివాస్, పౌలింగ్, జైనొద్దున్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు మంత్రివర్యులు సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారకరామారావు మీద ఇష్టారీతిన అనుచిత వ్యాఖ్యలు చేసిన మైనంపల్లి హనుమంతరావు పైన చట్టారీత్యా చర్యలు తీసుకోవాలని ఏర్గట్లమండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కెసిఆర్ పెట్టిన భిక్షతో రాజకీయంగా పదవులు అనుభవించి ఈరోజు కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లి కేటీఆర్ గారి పైన నోటికి వచ్చినట్లు, అరేయ్ తోరెయ్ అంటూ సంగతి చూస్తా అంటూ మాట్లాడుతున్న మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మీద చట్టారీత్యా చర్యలు తీసుకోవాలని ఏర్గట్ల మండల బిఆర్ఎస్ పార్టీ తరఫున పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇలాంటి భాష మరోమారు ఇలాగే మాట్లాడితే తమదైన శైలిలో సమాధానం చెబుతామని పార్టీ కార్యకర్తలు నాయకులు ఊరుకోరని మైనంపల్లి హనుమంతరావుని హెచ్చరించారు. మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజాపూర్ణా నందం, తాజా మాజీ ఎంపీపీ ఉపేందర్ రెడ్డి, మండల టిఆర్ఎస్ జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి మధుసూదన్, గ్రామ శాఖ అధ్యక్షులులు నరసయ్య నాయకులు లోలం అశోక్ అంజిరెడ్డి,బద్దం హనుమాండ్లు, గడ్డం రమేష్ రెడ్డి, కొలిపాక శ్రీనివాస్, పౌలింగ్, జైనొద్దున్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## రామచంద్రపురంలో ఘనంగా ఆషాఢ మాసం బోనాలు

**- ఉత్సవంలో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్**





ఆషాఢ మాస బోనాలను పురస్కరించుకుని రామచంద్రపురం ప్రాంతంలో బోనాల ఉత్సవాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రీ పోచమ్మ తల్లి ఆలయంలో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమాల్లో స్థానిక మహిళలు, భక్తులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ గారు ప్రత్యేక అతిథిగా హాజరై, శ్రీ పోచమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇతర దేవాలయాలను కూడా సందర్శించి అమ్మవార్లకు హారతులు సమర్పించారు.శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ గారు మాట్లాడుతూ, "ఈ బోనాల పండుగ మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిబింబమని. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు ఆరోగ్యంగా, శాంతియుతంగా, సమృద్ధిగా ఉండాలని కోరుకుంటున్నాను" అని అన్నారు.



## కాంగ్రెస్ కార్యకర్తల జోలికొస్తే ఖబర్దార్..!

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- చిలకమర్రి రవీందర్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే
- హత్యాయత్నం ఘటనపై ఎమ్మెల్యే సీరియస్

తమ పని తాము చేసుకుంటూ పోయే కాంగ్రెస్ కార్యకర్తలపై రాజకీయంగా దెబ్బతీయాలని చూసిన వారిపై దాడులకు దిగినా చూస్తూ ఊరుకునే పరిస్థితి ఉండబోదని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అసాంఘిక శక్తులకు, అల్లరిమూకలకు హెచ్చరికలు జరిచేశారు. షాద్ నగర్ కాంగ్రెస్ నాయకుడు చిలకమర్రి గ్రామానికి చెందిన రవీందర్ రెడ్డి పై గ్రామంలో బోనాల సందర్భంగా ఇటీవల కొందరు హత్యాయత్నానికి



ప్రయత్నించడాన్ని ఎమ్మెల్యే శంకర్ తీవ్రంగా ఖండించారు. ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే శంకర్ తదితర కాంగ్రెస్ నాయకులు చిలకమర్రి రవీందర్ ఇంటికి స్వయంగా వెళ్లి ఆయనను పరామర్శించారు. ప్రాణాపాయస్థితి నుండి తప్పించుకున్న రవీందర్ రెడ్డి ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయ్యాక ఎమ్మెల్యే శంకర్ ఆయన ఇంటికి వెళ్లి నేరుగా కలుసుకున్నారు. జరిగిన సంఘటనపై ఆరా తీశారు. పచ్చని గ్రామాల్లో రాజకీయ కక్షలు కార్పన్యాలు రాజేస్తు కొన్ని అల్లరిముకలు అసాంఘిక శక్తులు ఇలాంటి ఘాతుకాలకు పాల్పడుతున్నాయని రాజకీయంగా రవీందర్ రెడ్డిని అడ్డుకోలేక ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే చట్టం చూసుకుంటూ పోదని కఠినమైన చర్యలు చేపడతామని ఇలాంటి ఘటనలు గ్రామంలో తిరిగి పునరావృతం కాకుండా అటిష్టమైన చర్యలు చేపడతామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. రాజకీయాల్లో ఇలాంటి ఘటనలకు తావు లేదని ప్రజాస్వామ్యబద్ధంగా ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా ఉండాలని ప్రజా స్వేచ్ఛకు ఎవరైనా అడ్డు తగిలితే చూస్తూ ఊరుకోబోమని ఎమ్మెల్యే హెచ్చరించారు. రవీందర్ రెడ్డి కి పూర్తి న్యాయం చేస్తామని అదేవిధంగా గ్రామంలో భద్రత కూడా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్,సీనియర్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి,అగ్గనూర్ బస్వ%శీ%,బాలరాజు గౌడ్,, శ్రీశైలం గౌడ్ కొప్పునూరి ప్రవీణ్,మురళీమోహన్ (అప్పి), రాయికల్ శ్రీను, ఖదీర్, నరేష్, తుపాకుల శేఖర్, నెహ్రూ నాయక్, శ్రీను నాయక్, దిలీప్, శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# ఏయ్ చిందేయ్.. శివమెత్తేయ్..!

**• బోనాల జాతరలో చర్నకోలతో "ఎమ్మెల్యే శంకర్"**
**• షాద్ నగర్ లో"బోనాల తీన్మార్"**
**• ఆషాఢ మాసంలో బోనాల సందడితో జోష్ పెంచిన కాంగ్రెస్ శ్రేణులు • పట్టణంలోని అనేక వార్డుల్లో ఎమ్మెల్యే శంకర్ "బోనాల పర్యటన" • పోతురాజుల విన్యాసాలతో కలిసి నృత్యాలు - శివ సత్తుల పూనకాలు**








బోనాల జాతరలో ఏయ్ చిందేయ్.. శివమెత్తేయ్ అంటూ పోతురాజుల విన్యాసాలతో పాటు తనదైన శైలిలో చేతిలో చర్నకోల పట్టి అమ్మవారి ముందు చందులు వేసి ఆధ్యాత్మిక భక్తితో అలరించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆదివారం జరిగిన బోనాల సందర్భంగా పట్టణంలోని వివిధ కాలనీలలో ఆయన పర్యటించి బోనాల వేడుకల్లో హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హడావిడి చేశారు. భక్తులతో సమానంగా కలిసి ఆడిపాడుతూ అమ్మవారి అనుగ్రహం కోసం ముందుకు కదిలారు. ఆషాడ బోనాల సందర్భంగా షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో 9 వార్డు మల్లికార్జున కాలనీలో, 6 వార్డు సాయిబాబా కాలనీలో 7 వార్డ్ సాయి బాలాజీ టౌన్ షిప్ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పొతురాజులతో కలసి నత్యాలు చేసిన ఎమ్మెల్యే నియోజక వర్గంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్ బాబర్, సీనియర్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి,అగ్గనూర్ బస్వం,బాలరాజు గౌడ్,, శ్రీశైలం గౌడ్ కొప్పునూరి ప్రవీణ్, మురళీమోహన్ (అప్పి),, రాయికల్ శ్రీను, ఖదీర్, నరేష్, తుపాకుల శేఖర్, నెహ్రూ నాయక్, శ్రీను నాయక్, దిలీప్, శేఖర్,తదితరులు పాల్గొన్నారు..

## క్రీడల పట్ల ప్రతి ఒక్కరు ఆసక్తి పెంపొందించుకోవాలి: ఎమ్మెల్యే నల్లమిల్లి



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** క్రీడల పట్ల ప్రతి ఒకరు ఆసక్తి పెంచుకోవాలని నేటి పరిస్థితుల్లో శారీరక శ్రమ తగ్గడం వలన అనేక వ్యాధులకు గురికావడం జరుగుతుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం గొల్లల మామిడాడలో శివరామారెడ్డి యూత్ ఆధ్వర్యంలో జిఆర్ఎస్ఏ ఫ్యామిలీ క్లబ్ దివాకర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో నిర్వహించే స్వర్గీయ శ్రీ నల్లమిల్లి మూలారెడ్డి మెమోరియల్ జిల్లాస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలను ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ శారీరక శ్రమ లోపించడం వలన జీవనశైలి వ్యాధులకు గురి కావడం జరుగుతుందని అన్నారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించాలని దీంతో జీవన శైలి వ్యాధులకు గురికాకుండా అడ్డుకట్ట వేయవచ్చని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో శివ రామారెడ్డి,సూర్య కుమారి, రావాడ నాగు, ఇంకా పలువురు ఎన్డిఏ నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్న చంద్రబాబు: మాజీ ఎమ్మెల్యే సత్తి



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి, రాజమహేంద్రవరం):** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకపోవడంతో ప్రజల్లో రోజు రోజుకి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుందని దీంతో అధికార పక్షం డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతుందని అనపర్తి మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి విమర్శించారు. ఆదివారం పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని మద్యం కేసులో అరెస్టు చేసి రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు తరలిస్తున్న సందర్భంలో ఆయనకు సంఘీభావం తెలిపేందుకు సెంట్రల్ జైలు వద్దకు జిల్లాలోని వైసీపీ నేతలు చేరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి గ్రాఫిక్ పెరగడంతో ఏదో విధంగా వైసిపి నేతలను అక్రమ అరెస్టులు చేసి "డైవర్షన్" రాజకీయాలకు కోటమ్మ ప్రభుత్వం పాల్పడుతుందని ఆరోపించారు. వైయస్ఆర్సీపీని నిర్వీర్యం చేయాలని చంద్రబాబు కుట్ర చేస్తున్నారని కానీ ఎవరిని పన్నాగాలు పన్నినా, కుట్రలు, అరెస్టులు చేసిన ప్రజల గుండెల నుండి జగన్మోహన్ రెడ్డిని, వైయస్సార్సీపీని తీయలేరని డాక్టర్ సత్య సూర్యనారాయణ రెడ్డి వ్యాఖ్యానించారు. కాగా మిథున్ రెడ్డి అరెస్ట్, రాజమహేంద్రవరం తరలింపు అని వార్తలు వెలువడటంతో భారీ ఎత్తున ఉమ్మడి జిల్లాలోని మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు, కార్యకర్తలు అక్కడికి చేరుకున్నారు.

## బోనాల పండుగ సందర్భంగా కూకట్పల్లిలో ప్రత్యేక పూజలు చేసిన బండి రమేష్...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** తెలంగాణలో తొలి పెద్ద పండుగ బోనాలు ఆదివారం అమ్మవారి ఆలయాలన్నీ బోనాల ఉత్సవాలతో భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి బోరబండ బస్టాండ్ లోని అమ్మవారిని దర్శించుకుని బోనాలు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని కోరుకున్నట్లు ఈ సందర్భంగా రమేష్ పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా మూసాపేట కూకట్పల్లి ,కెపిహెచ్బి ,కాలనీ ప్రగతి నగర్ యాదవ బస్తి ముస్కిపేట్ బాలానగర్ ప్రాంతాల్లోని అన్ని అమ్మవారి ఆలయాలను అయన స్థానిక నాయకులతో కలిసి దర్శించుకున్నారు. జేఎన్టీయూ రోడ్ లోని లులు మాల్ దగ్గరలో ఉన్న పోచమ్మ ఆలయంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. బోనాల సందర్భంగా ఆలయాలను విద్యుత్ దీపాలతో పూలమాలలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని తగిన ఏర్పాట్లు చేశారు.




## బోనాల పండుగను అదికారికాంగా ప్రకటించింది కెసిఆర్...

**• బిఆర్ఎస్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు...**

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** తెలంగాణ బోనాల పండుగను అదికారికాంగా ప్రకటించింది కెసిఆర్ అని శేర్లింగంపల్లి నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పేర్కొన్నారు. బోనాల పండుగ సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పలు అమ్మవార్ల దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్లను సందర్శించి అమ్మవార్లకు శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు సందర్శించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సాయి గౌడ్, రాజు, అరవింద్, మున్నీర్, లక్ష్మణ్, బాలు, వెంకట్, శ్రీను, వెంకటేష్, యాదగిరి, సంతోష్, రమేష్ రావు, శ్రీధర్, నాగేశ్వర్ రావు, మల్లేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## సీనియర్ జర్నలిస్ట్ బి.వెంకటేశ్వర్లును పరామర్శించిన డీఎస్పీలు వెంకట్ రెడ్డి, భాస్కర్..





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** సీనియర్ జర్నలిస్ట్ బి.వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను డిఎస్ పి లు కడారు వెంకటరెడ్డి, వేముల భాస్కర్ పరామర్శించారు. ఇటీవల బి.వెంకటేశ్వర్లు తల్లి కిష్టమ్మ ఆకస్మిక మృతి చెందిన విషయం తెలిసిందే. మోత్కూర్ లోని వారి స్వగృహంలో దివంగత కిష్టమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి డిఎస్పీలు ఘనంగా నివాళులు అర్పించారు. స్వర్గీయ కిష్టమ్మ కు నివాళులర్పించిన వారిలో పలువురు బాల్యమిత్రులు, గ్రామస్తులు, వివిధ పార్టీల నేతలు ఉన్నారు.

## చిత్తరమ్మ దేవాలయాన్ని దర్శించుకున్న కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు...




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లో ఆశాఢ మాసాన్ని పురస్కరించుకుని చిత్తరమ్మ గుడి,కనకదుర్గమ్మ గుడిలో అమ్మవారికి పట్టు వస్త్రాలు, ఒడిబియ్యం సమర్పించి అమ్మవారి ఆశీస్సులు అందుకున్న కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు దంపతులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ప్రార్థించినట్టు చెప్పారు.

## ఆషాడ బోనాల పండుగ జాతర మహొత్సవంలో పాల్గొన్న జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్...




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లిలోని పలు డివిజన్ లొగల అమ్మవారుల దేవాలయ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు జనసేన పార్టీ కూకట్పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ బోనాల పండుగ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజలలొ పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాలలో జరిగిన పూజ కార్యక్రమాలలో ఆలయ కమిటీ సభ్యులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ను శాలువాతో సత్కరించి గౌరవించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు , బండ్రెడ్డి గోపి పాల్గొన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రత్యక్షంగా ప్రజల పక్షం
సోమవారం,
21 జులై 2025







## బోనాల విందు కార్యక్రమాన్ని జయప్రదం చేసిన నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన మంత్రి

**రాయచోటి జులై 20:-** చిన్నమండెం మం డలం పడమటికొన గ్రామం, బోరెడ్డిగారిపల్లెలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శ్రీ శ్రీ విరుపాక్షమ్మ బోనాల పండుగ సందర్భంగా వారు ఇచ్చిన విందుకు జిల్లా నలమూలల నుండి వచ్చిన కార్యకర్తలు నాయ కులు మండిపల్లి అభిమానులకు ధన్యవాదాలు తెలియజేశారు

## గోపగుడిపల్లి హై స్కూల్ కాంప్లెక్స్ జాయింట్ సెక్రటరీగా బి విశ్వనాథ ఎన్నిక




**రామాపురం జులై 20:-** రామాపురం మండలం గోపగుడిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్లస్టర్ జాయింట్ సెక్రెటరీగా ఎంపీపీ ఎస్ గాలంగుండ్లపల్లి ఉపాధ్యాయుడు బి విశ్వనాథ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ సుకన్య లక్ష్మీ తెలియజేశారు. విశ్వనాథ గతంలో ఎంఆర్పి గా పనిచేసిన అనుభవం ఉన్నందువలన పాఠశాల కాంప్లెక్స్ కార్యక్రమాలు నిర్వహణలో తమ వంతు సహాయ సహకారాలు అందించి సమావేశాలను సజావుగా నిర్వహించగలరని ఆశిస్తున్నామని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు ఈ సమావేశంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బషీర్ ఖాన్ మృతికి నివాళు లర్పించిన శ్రీకాంత్ రెడ్డి



**రాయచోటి టౌన్ జులై 20:-** వైసీపీ మైనారిటీ సీనియర్ నాయకుడు బేపారి బషీర్ ఖాన్ మృతికి వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి నివాళులు అర్పించారు. రాయచోటి లోని వారి నివాసంలో ఆదివారం బషీర్ ఖాన్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. బషీర్ ఖాన్ తో తనకున్న అనుబంధాన్ని ఆయన గుర్తుకు చేసుకుని శ్రీకాంత్ రెడ్డి దిగ్భ్రాంతికి గురయ్యారు. ప్రజలకు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివన్నారు.

# చంద్రబాబు హయాంలో జరిగింది లిక్కర్ స్కాం

- మిథున్ రెడ్డి అరెస్ట్ అక్రమం!
- కక్షసాధింపు చర్యల్లో భాగంగా మిథున్ రెడ్డి అరెస్ట్..



**విజయవాడ జులై 20:-** లిక్కర్ స్కాం కేసులో అరెస్ట్ అయి.. విజయవాడలోని ఏసీబీ కోర్టులో విచారణ ఎదుర్కొంటున్న ఎంపీ మిథున్ రెడ్డికి మద్దతుగా వైసీపీ సీనియర్ నేత సజ్జల రామకృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు హయాంలో జరిగింది లిక్కర్ స్కాం అన్నారు. ఇప్పుడు లిక్కర్ స్కాం అంతా ఊహాజనితమే అని పేర్కొన్నారు. ఈ కేసులో ఇప్పటి వరకు ఎలాంటి ఆధారాలు లేవు.. కక్షసాధింపు చర్యల్లో భాగంగానే మిథున్ రెడ్డిని అరెస్ట్ చేశారని ఆరోపించారు. చంద్రబాబు హయాంలో సుమారు రూ. 40 వేలకు పైగా బెల్ట్ షాపులు పెట్టి, రాష్ట్రంలో మద్యం ఏరులై పారించారు.. టీడీపీ నేతలే సిండికేట్ గా ఏర్పడి మద్యం షాపులు నడుపుతున్నారు అని వైసీపీ రాష్ట్ర కార్యాదర్శి సజ్జల అన్నారు.లిక్కర్ స్కామ్ కేసులో ఇప్పటికీ చంద్రబాబు నిందితుడిగా ఉన్నారని సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. మిథున్ రెడ్డి అరెస్ట్ కసోం చంద్రబాబు ప్రభుత్వం కల్పిత ఆధారాలను సృష్టిస్తోంది అని ఆరోపించారు. కార్పొరేషన్ లో గవర్నమెంట్ పాత్ర ఏముంటుందని ప్రశ్నించారు. ఇప్పటి వరకు ఒక్కటంటే ఒక్క ఆధారం కూడా చూపించలేదని అన్నారు. ఇల్లీగల్ అరెస్టులపై కోర్టుల్లో పోరాడుతామన్నారు. చంద్రబాబు పాలన కంటే మా హయాంలో మద్యం వినియోగం తగ్గింది.. రూ. 50 వేల కోట్లు అని మొదట అన్నారు.. ఇప్పుడు 3 వేల కోట్లు అంటున్నారు.. 3 వేల కోట్లను 30 రకాలుగా చెప్తున్నారు.. డబ్బు ఎక్కడుందంటే.. మాత్రం ప్రభుత్వం సమాధానం చెప్పడం లేదు.. టీవీ సీరియల్ లాగా సాగదీస్తున్నారు అని సజ్జల మండిపడ్డారు.ప్రజల నుంచి వచ్చే ప్రశ్నలు తప్పించుకోవడానికి తమపై అక్రమ కేసులు పెడుతున్నారని వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. చంద్రబాబు స్కిల్ స్కామ్ లో అన్ని ఆధారాలతో అరెస్ట్ అయ్యాడు.. ప్రభుత్వ నిధులు దారిమళ్లించిన ఆధారాలు ఉన్నాయి.. కేంద్ర ఏజెన్సీ విచారణలో స్కిల్ స్కామ్ వెలికి తీసింది.. ఇక్కడ లిక్కర్ కేసులో ఒక్క ఆధారం లేదు.. అన్యాయంగా అందరిని అరెస్ట్ చేస్తున్నారు.. అక్రమంగా అరెస్ట్ చేసిన అందరి ఉసురు చంద్రబాబు కుటుంబానికి తగులుతుంది.. ఎన్ని కేసులు పెట్టిన ఎదుర్కొంటాం.. కేసుల్లో ఏమి లేదని ఈరోజు తేలిపోయింది.. దీన్ని మళ్ళీ మా అధ్యక్షుడుకి అంతగట్టడానికి ప్లాన్ చేస్తున్నారని సజ్జల ఆరోపించారు

# విశాఖలో ఐటీసీ గోడౌన్‌లో అగ్నిప్రమాదంపై కేసు నమోదు..


- అగ్నిప్రమాదంపై పోలీసులకు గోడౌన్ యాజమాన్యం ఫిర్యాదు..



**విశాఖపట్నం జులై 20:-** విశాఖపట్నంలోని నగర శివార్లో గల ఐటీసీ గోడౌన్లో జరిగిన భారీ అగ్నిప్రమాదంపై కేసు నమోదైంది. సుమారు 75 కోట్ల రూపాయల ఆస్థి నష్టం జరిగినట్టు యాజమాన్యం ఆనందపురం పోలీసులకు ఫిర్యాదు చేసింది. వీటిలో దాదాపు రూ. 50 కోట్లు విలువైన సిగరెట్ ప్రొడక్ట్స్ వున్నాయి. మిగిలిన ఆహార ఉత్పత్తులుగా యాజమాన్యం పేర్కొంది. ఆనందపురం మండలం గండిగుండం దగ్గర లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో నాలుగేళ్ళ క్రితం గోడౌన్ ఏర్పాటైంది. పశ్చిమ బెంగాల్ కు చెందిన బాబీ ఘోష్ సహా మరికొంత మంది లీజుదారులు. శుక్రవారం రాత్రి 10గంటల సమయంలో సిబ్బంది వెళ్ళిపోయారు. కంప్లీట్ గా లాక్ చేసిన గోడౌన్ లో నుంచి పొగలు వస్తున్నట్టు సెక్యూరిటీ సిబ్బంది గుర్తించారు.అయితే, సిగరెట్స్, కాస్మోటిక్స్ ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించాయి. విజయనగరం, విశాఖ, అనకాపల్లి జిల్లాల నుంచి వచ్చిన ఫైర్ ఇంజన్లు దాదాపు 8 గంటల పాటు శ్రమించిన తర్వాత కానీ మంటలు అదుపులోకి రాలేదు.. వేడి తీవ్రతకు ఐరన్ గడ్డర్లు కరిగిపోయి గోడౌన్ పైభాగం మొత్తం కూలిపోయింది. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటం. కోట్లాది రూపాయల ఆస్తి నష్టం కావడంతో డీఎస్పీ స్థాయి అధికారి విచారణ చేపట్టే అవకాశం ఉంది. వివిధ కోణాల్లో దర్యాప్తు కోసం పోలీసులు రెడీ అవుతున్నారు.

# గుడ్ మార్నింగ్, గుడ్ ఈవెనింగ్ కాదు

- గుండెపై చేయి వేసి 'జై తెలంగాణ' అనండి!



**హైదరాబాద్ జులై 20:-** హైదరాబాద్ నగరంలోని బోరబండలో ఆషాఢ బోనాలు ఘనంగా సాగుతున్నాయి. మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసీయుద్దీన్ ఆధ్వర్యంలో వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ వేడుకలకు కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి హాజరై.. అమ్మవారికి బోనం సమర్పించారు. అమ్మవారి దర్శనం అనంతరం విజయశాంతి మీడియాతో మాట్లాడారు. తెలంగాణను దోచుకోవడానికి మరలా ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. తెలంగాణ నాశనం కోరుకుంటున్న వారికి వినాశనం తప్పదని హెచ్చరించారు.'తెలంగాణ వచ్చినప్పుడు రాష్ట్రం బంగారు బాతు. బంగారు బాతును విచ్ఛిన్నం చేసేందుకు కొన్ని శక్తులు ప్రయత్నం చేస్తున్నాయి. రాష్ట్రంలోకి వచ్చి మనల్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తున్న వారిని ఎదురించాలి. రాష్ట్రంలోకి వస్తున్న శక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి. తెలంగాణను దోచుకోవడానికి మరలా ప్రయత్నాలు జరుగుతున్నాయి. తెలంగాణ నాశనం కోరుకుంటున్న వారికి వినాశనం తప్పదు. గుడ్ మార్నింగ్, గుడ్ ఈవెనింగ్ కాదు.. పిడికిలి బిగించి గుండెపై చేయి వేసి జై తెలంగాణ అనండి. తెలంగాణ ప్రజల గుండెల్లోనే తెలంగాణ ఉంది, ఎవరు విచ్ఛిన్నం చేయలేరు. పేద ప్రజల పార్టీ కాంగ్రెస్ పార్టీ. త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఎన్నికలు ఎప్పుడూ జరిగినా కాంగ్రెస్ పార్టీదే విజయం. ఏ ఎన్నిక వచ్చినా బాబా ఫసీయుద్దీన్ కుటుంబం గెలవాలని కోరుకుంటున్నా'అని ఎమ్మెల్సీ విజయశాంతి చెప్పారు.

# రాజీనామా చేయ్యమంటే చేస్తా: ఎమ్మెల్యే రాజాసింగ్ షాకింగ్ కామెంట్స్!



**హైదరాబాద్ జులై 20:-** గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి షాకింగ్ కామెంట్స్ చేశారు. ఎంఐఎంతో దోస్తీ ఉన్న కాంగ్రెస్ పార్టీలోకి తాను అస్సలు వెళ్లను తెలపారు. తాను ఏ పార్టీలో చేరను అని స్పష్టం చేశారు. బీజేపీ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటే దానికి కట్టుబడి ఉంటాను అని, ఎమ్మెల్యే పదవికీ బీజేపీ రాజీనామా చేయ్యమంటే చేస్తాను అని చెప్పారు. గోషామహల్‌లో ఉప ఎన్నిక వస్తే తనకు ఎలాంటి అభ్యంతరం లేదని రాజాసింగ్ చెప్పుకొచ్చారు. లాల్‌దర్వాజ సింహవాహిని అమ్మవారిని ఎమ్మెల్యే రాజాసింగ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో చేరికపై క్లారిటీ ఇచ్చారు.సింహవాహిని మహంకాళి అమ్మవారిని ఎమ్మెల్యే రాజాసింగ్ దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆయన్ను ఘనంగా సత్కరించారు. తెలుగు ప్రజలకు బోనాల శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాజాసింగ్ మీడియాతో మాట్లాడుతూ%ౌ% 'అమ్మవారి దర్శనం అనంతరం ఓ మంత్రితో మాట్లాడా. మోడల్ గోశాల కట్టడానికి నా సహకారం కావాలని కోరారు. ఏ పార్టీలో ఉన్నా అందరి లక్ష్యం ఒకటే, ప్రజలకు మంచి చేయడం. సింహవాహిని మహంకాళి అమ్మవారి ఆలయాన్ని వైభవంగా కడతామని గత ప్రభుత్వాలు రాజకీయం చేశాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అయినా అమ్మవారి గుడిని వైభవంగా కట్టాలని కోరుతున్నా. తాగి ఆడే బోనాలని కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. బోనాల సంస్కృతి నాశనం చేయడానికి చాలా కాలంగా కుట్ర జరుగుతోంది' అని అన్నారు.అలానే తన పార్టీ మార్పుపై కూడా ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. 'నేను ఏ పార్టీలోకి వెళ్లను. బీజేపీ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటే దానికి కట్టుబడి ఉంటాను. ఎమ్మెల్యే పదవికీ నన్ను బీజేపీ రాజీనామా చేయ్యమంటే చేస్తాను. గోషామహల్ అంటే భారతీయ జనతా పార్టీ అడ్డా. గోషామహల్‌లో ఉప ఎన్నిక వస్తే నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. ఎవరు పోటీ చేసినా నాకు ఎలాంటి బాధ లేదు' అని రాజాసింగ్ స్పష్టం చేశారు. కొంతకాలంగా పార్టీ నాయకత్వంపై తీవ్ర అసంతృప్తిగా ఉన్న రాజా సింగ్.. జూన్ 30న బీజేపీకి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే

# సీఎం రేవంత్ రెడ్డి పగటికలలు కనడం మానుకోవాలి!

- తెలంగాణ భవన్‌లో గండ్ర ప్రెస్ మీట్
- రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు



**హైదరాబాద్ జులై 20:-** పది సంవత్సరాలు సీఎంగా ఉంటానని చెప్పడానికి రేవంత్ రెడ్డి ఎవరు? అని బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి మండిపడ్డారు. సీఎం రేవంత్ పగటికలలు కనడం మానుకోవాలని సూచించారు. యూరియా దొరక్క రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ప్రేక్షకపాత్ర పోషిస్తుందని ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు. ఏ మీటింగ్ అయినా కేసీఆర్, కేటీఆర్ పేరు ఎత్తకుండా రేవంత్ రెడ్డి మాట్లాడరు అని విమర్శించారు. రాష్ట్రంలో వర్షపాతంపై రివ్యూ చేశారా? అని గండ్ర ప్రశ్నించారు.తెలంగాణ భవన్‌లో గండ్ర వెంకటరమణా రెడ్డి మీడియాతో మాట్లాడారు. ' రాష్ట్రంలో రైతులు యూరియా దొరక్క తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మతం ప్రేక్షకపాత్ర పోషిస్తుంది. భూపాలపల్లి నియోజకవర్గం మొగుళ్లపల్లిలో ఎరువుల కోసం రైతులు రోడ్డు ఎక్కారు. రైతుల పక్షాన మేము రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చింది. కాంగ్రెస్ నేతలు రైతులను మోసం చేసి అధికారంలోకి వచ్చారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌ను అమలు చేయడంలేదు. సీఎం రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. ఏ మీటింగ్ అయినా కేసీఆర్, కేటీఆర్ పేరు ఎత్తకుండా సీఎం మాట్లాడరు. స్కూల్ పిల్లల మీటింగ్లో సైతం కేసీఆర్ పేరు ఎత్తకుండా రేవంత్ రెడ్డి మాట్లాడరు. రేవంత్ రెడ్డికి పరిపాలనపై అనుభవం లేదు. పది సంవత్సరాలు సీఎంగా ఉంటానని చెప్పడానికి రేవంత్ ఎవరు అని కాంగ్రెస్ ఎమ్మెల్యే అంటున్నారు. రేవంత్ రెడ్డి పగటికలలు కనడం మానుకోవాలి. రాష్ట్రంలో వర్షపాతంపై అసలు రివ్యూ చేశారా?' అని గండ్ర ప్రశ్నించారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి..

**హైదరాబాద్ జులై 20:-** సింగర్ రాహుల్ సిప్లిగంజ్‌కు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకున్నారు. బోనాల పండుగ సందర్భంగా కోటి రూపాయల నగదు పురస్కారాన్ని ప్రభుత్వం ప్రకటించింది. పాతబస్తీ కుర్రోడిగా మొదలైన రాహుల్ ప్రస్థానం 'ఆర్.ఆర్.ఆర్' సినిమాలో నాటు నాటు పాట ద్వారా అంతర్జాతీయ స్థాయిలో అస్కార్ దాకా వెళ్లింది. సొంత కృషితో ఎదిగిన అతడు తెలంగాణ యువతకు మార్గదర్శకుడు అని ముఖ్యమంత్రి ప్రకటించారు.గత ఎన్నికలకు ముందు జరిగిన ఓ కార్యక్రమంలో కూడా అప్పటి పీసీసీ అధ్యక్షుడి హోదాలో రాహుల్ సిప్లిగంజ్‌కు పది లక్షల ఆర్థిక సాయం ప్రకటిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కోటి రూపాయల నగదు పురస్కారం ఇస్తామని రేవంత్ రెడ్డి చెప్పారు. ఇక ఇటీవల గద్దర్ అవార్డుల సందర్భంగా కూడా ప్రత్యేకంగా రాహుల్ సిప్లిగంజ్‌ను ప్రస్తావిస్తూ, త్వరలోనే ప్రభుత్వ ప్రకటన ఉంటుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ మేరకు ఇవాళ పాతబస్తీ బోనాల పండుగ సందర్భంగా రాహుల్ కు నజరానా ప్రకటించారు. మొత్తానికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు సీఎం రేవంత్ రెడ్డి.



# ఆడి కృతిక ప్రత్యేక కుంభభిశేకం



**కడప జూలై 20:-** కందుల విద్యా సంస్థల అధినేత డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి కడప లోని కొత్త కలెక్టరు కార్యాలయం దగ్గరలోని మహావీర్ సర్కిల్ వద్ద గల సుబ్రమణ్య స్వామి ఆలయం నందు ఆడీ కృత్తిక సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారనీ ఆలయ అర్చకులు సందీప్ శర్మ తెలిపారు. ఉదయమే 5 గంటలకు గుడికి చేరుకుని ప్రత్యేకంగా ఆషాధ భాహుల దశమి ఆడికృతిక ప్రత్యేక అభిషేకాలు , నిర్వహించి పట్టు వస్త్రాలు సమర్పించి, భక్తులకు తగు ఏర్పాట్లు పూర్తి చేసి, స్వామి వారి మూల విరాట్టు కి అభిషేకాలు , హెూమాలు నిర్వహించారు. అనంతరం నూతనంగా ప్రతిష్టించిన 18 అడుగుల సుబ్రమణ్య స్వామి విగ్రహానికి 108 లీటర్ల ఆవు పాలుతో కుంభాభిశేకం నిర్వహించారు మరియు గజమాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉదయం 11 గంటలకు భక్తులకు అన్న ప్రసాద వినియోగం, సాయంత్రం 5 గంటలకు ఉత్సవ విగ్రహానికి క్షీరాభిషేము, ప్రసాద వినియోగము. సాయంత్రం 6 గంటలకు శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి కళ్యాణోత్సవం ఉంటుందన్నారు

# వైసీపీ ఎంపీ మిధున్ రెడ్డి అరెస్ట్ అక్రమం

**- వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు మంజునాథరెడ్డి**

**- తాటాకు చప్పుళ్ళకు భయపడేది లేదు**




**ఉరవకొండ జులై 20:-** లిక్కర్స్ స్కాంకి ఏ సంబంధం లేని ఎంపీ మిథున్ రెడ్డి ని అన్యాయంగా అరెస్టు చేశారనిఅలాగే చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబాన్ని రాజకీయంగా అణిచివేస్తే తనుకు ఎదురులేకుండా పోతుందనే ఒకే ఒక్క దురుద్దేశంతో చంద్రబాబు నాయుడు అరెస్టు చేయించారనివైసిపీ విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షులు మంజునాథ్ రెడ్డి విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు టార్గెట్ చేసి అక్రమ అరెస్టులతో భయభ్రాంతులకు గురిచేయాలని భావిస్తుంది. ఇలాంటి అక్రమ అరెస్టులు ఎన్ని చేసినా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లోనే నాయకులు కార్యకర్తలు ఎవరు భయపడే ప్రసక్తే లేదని ప్రభుత్వం పెట్టే తప్పుడు కేసులు న్యాయపరంగా ఎదుర్కొని అంతిమంగా విజయం సాధిస్తామని మంజునాథ్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల పట్ల ఎప్పుడు పోరాడుతూనే ఉంటుందని మంజునాథ్రెడ్డి హెచ్చరించారు

# వర్షం కోసం ఉపవాస దీక్షతో విరాటపర్వం చదివిన అంబకపల్లె గ్రామస్తులు



**పులివెందుల జులై 20:-** నియోజకవర్గం లింగాల మండలం అంబకపల్లె గ్రామంలో వర్షాలు కురవాలని పూజలు నిర్వహించారు గ్రామ ప్రజలు. ఉదయం ఆరు గంటల నుంచి ఉపవాస దీక్షతో మొదలైన పూజలు సాయంత్రం ఆరు గంటలకు ముగించారు. గ్రామంలో ప్రతి ఇంటికి గ్రామ దేవత గంగమ్మ తల్లికి బోనాలు సమర్పించారు.గ్రామ నడిబొడ్డున ఉన్న బొడ్రాతి గంగమ్మ 101 బిందెలతో అభిషేకం నిర్వహించారు. భజనలు ప్రజలను అలరింపజేశాయి. గ్రామం మొత్తం ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# గ్యాస్ వినియోగదారులు ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలి

**● ప్రభాకర్ ఇండియన్ గ్యాస్ డిస్టిబ్యూటర్ సివి సుబ్బారెడ్డి**



**రామాపురం జులై 20:-** గ్యాస్ వినియోగదారులు ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలి శ్రీప్రభాకర్ ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ సి వి సుబ్బారెడ్డి తెలిపారు పీకేవైసీ లేనివారికి ఫ్రీ సిలిండర్ల వర్తించదనీ డబ్బు లేకుండా ఎలిజిబుల్ ఉన్నవారికి గుంటూరు జిల్లాలో పైలట్ ప్రాజెక్టు కింద గ్యాస్ సరఫరా ఇస్తున్నారనీ తొందర్లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో సంవత్సరానికి మూడు సిలిండర్లు ఇవ్వడానికి అమలు అవుతుందనీ అందువలన ప్రతి కష్టమర్ ఈ కేవైసీ చేయించుకోవాలనీ తెలియజేశారుగతంలో దీపం మరియు ఉజ్జల కనెక్షన్ పొంది చనిపోయిన వారు ఉంటే వాళ్ల కుటుంబ సభ్యులు పైన మార్చబడు తుందని ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద కనెక్షన్ పొందిన వారు ఆఫీస్ దగ్గరికి వచ్చి సిలిండర్ రెగ్యులేటర్ స్టవ్ సురక్ష రబ్బరు ట్యూబ్ డిజిసిసి బుక్ రిటర్న్ చేయాలని వాటిని ఆ సిలిండర్లో కంపెనీకి సరెండర్ చేయడానికి అనుమతి వచ్చిందనీ తెలిపారు కనెక్షన్ లేనివారికి డిపాజిట్ కనెక్షన్ ఇస్తున్నామనీ ప్రతి వినియోగదారుడు ఇంటిలో గ్యాస్ ఫైర్ అయినప్పుడు. ఆ మంటలను ఆర్పే దానికి (ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్) వారు ఫైర్ బాల్ చేశారని వాటి విలువ ధర 999 అని వినియోగదారుల సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారునీకేవైసీ చేసుకోకుండా ఫ్రీ సిలిండర్లు అర్హత కోల్పోతారనీ ఫ్రీ సిలిండర్లో అమలు అయ్యేలోపు ప్రతివినియోగదారుడు ఈకేవైసీ చేయించు కోవాలని సివి సుబ్బారెడ్డి తెలిపారు

# స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఉద్యమానికి పిలుపు

**● సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప**



**ఉరవకొండ జులై 20:-** స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించడానికి సమాయత్తం కావాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఓ నల్లప్ప పిలుపునిచ్చారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆదివారం మండల కమిటీ ప్రత్యేక సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటిలో దోపిడీకి ఆస్కారం కలిగించే విధంగా ఆదానీ విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగించి ప్రజలపై భారం మోపుతున్నారని ఆరోపించారు.. మోడీ ప్రభుత్వ ఆదేశాలకు లొంగిపోయి గత వైసిపి ప్రభుత్వం స్మార్ట్మీటర్లకు ఒప్పందాలు చేసుకుని, అదాని సంస్థకు టెండర్లను కట్టబెట్టి, భారీ కుంభకోణానికి పాల్పడిందని ధ్వజ మెత్తారు. అందుకే గత ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించారని గుర్తు చేసారు.ఆనాడు స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని పిలుపునిచ్చిన ప్రభుత్వం ఈనాడు మీటర్లను బిగించాలని ఆదేశాలు ఇవ్వటంతోపాటు, విద్యుత్ భారాలను తగ్గిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారని తెలిపారు. అయితే సంవత్సరంలో 15,485 కోట్ల రూపాయలు సర్దుబాటు ఛార్జీలను అదనంగా మోపింది. మొత్తం సర్దుబాటు ఛార్జీలు (ఎఫ్.పి.పి.సి.ఏ) వసూలు చేస్తున్నారని దుయ్యాబట్టారు. దీనితో బిల్లులు అధికంగా వస్తున్నాయి. స్మార్ట్మటర్లు బిగించిన అనంతరం షాపులు, చిన్నపరిశ్రమలు రెండు, మూడు రెట్లు, కొందరికి 10రెట్లు ఛార్జీలు పెరిగాయి. మీటర్లకు అయ్యే ఖర్చు రూ.10వేల-17వేల వరకు దశలవారీగా వినియోగదారులమైన మాపైనే మోపడం మరింత దారుణం. అధిక విద్యుత్ వినియోగించే సమయాలలో అధికరేట్లు నిర్ణయించి వసూలు చేయడం అన్యాయని తూర్పారబట్టారు ప్రీపెయిడ్ మీటర్ల వల్ల అందరిపై అధిక భారం పడుతుంది. కరెంట్ బిల్లులు ఆన్లైన్లో పంపడం వల్ల బిల్లులకు జవాబుదారీతనం ఉండదని చెప్పారు. అదానీ స్మార్ట్ మీటర్లు, సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని ఇంటికి స్మార్ట్మీటర్ బిగించడాన్ని ప్రజలు తిరస్కరించి. పాత మీటర్లనే కొనసాగిస్తూ, పాత రీడింగ్ పద్ధతినే అమలు చేయాలని, గృహాలకు స్మార్ట్ మీటర్లు పెట్టవద్దని, షాపులు, సంస్థలకు పెట్టిన మీటర్లు తొలగించాలని, సర్దుబాటు ఛార్జీలు పూర్తిగా రద్దు చేసి బిల్లులు తగ్గించాలని విద్యుత్ వినియోగదారులను సిపిఎం పార్టీ చైతన్యానికి శ్రీకారం చుట్టింది. వివిధ ప్రజా సంఘాల ఐక్యవేదికల ద్వారా స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమానికి సిపిఎం, దాని అనుబంధ సంస్థలుసంపూర్ణ సహకారం అందిస్తోందన్నారు సిపిఎం పార్టీ మండల కార్యదర్శినెట్యం మధుసూదన్నాయుడు జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణ మూర్తి ప్రాంతీయ కార్యదర్శి రంగారెడ్డి మండల కమిటీ సభ్యులు సీనప్ప మురళి వీరాంజనేయులు సిద్ధప్ప రవి పాల్గొన్నారు.

# ఇంజినీరింగ్ కార్మికులకు 21 వేలు జీతం పెంపునకు విఓ విడుదల చేయాలి



**రాయచోటి టౌన్ జులై 20:-** ప్రరాష్ట్ర వ్యాపితంగా మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు వారం రోజులుగా చేస్తున్న సమ్మె ప్రధాన డిమాండ్ 21 వేల వేతనం పెంపు మీద కూటమి ప్రభుత్వం జీ ఓ జారీ చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. రామాంజులు డిమాండ్ చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బీవీ రమణ, జిల్లా కోశాధికారి సీ రాంబాబు వాటర్ సెక్షన్ విభాగపు అధ్యక్షులు అక్బర్ గౌరవ అధ్యక్షులు శంకరయ్య ల ఆధ్వర్యంలోఎనిమిదో రోజుసమ్మె సందర్భంగా ఆదివారం ఉదయం 9 నుండి సాయంత్రం 5 వరకు నిరశిస్తూ ఇంజినీరింగ్ కార్మికులకు గతం లో కరోనా సేవలను గుర్తుంచి, 36 జీ ఓ అమలు లో భాగంగా పారిశుధ్య కార్మికులతో పాటు సమానంగా వేతనం 21 వేలకు పెంచాలన్న ఇంజినీరింగ్ మనోభావాలనుగుణంగా కూటమి ప్రభుత్వం తరుపున మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ స్పష్టమైన జి ఓ జారీ చేస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాలు అమలుచేయాలని పారిశుధ్య వాహన డ్రైవర్ల కు 24500/- వేతనం అమలు చేయాలని టీ యల్ యఫ్ ద్వారా ఇవ్వాలసిన 8 నెలల పెండింగ్ పి యఫ్ బకాయిలు విడుదల చేయాలని కోరారు. ఆప్కాస్ కొనసాగించి పని గంటల పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని పేర్కొన్నారు.రిటైర్డ్ మెంట్ బెనిఫిట్ 5 లక్షలతో పాటు వయో పరిమితి 62 సంవత్సరాలకు పెంచాలన్నారు. ఈ కార్యక్రమం లో ఇంజినీరింగ్, పారిశుధ్య కార్మికులు మంగమ్మ, రమాదేవి,మల్లికార్జున రమణ రెడ్డి ప్రసాద్, గంగులయ్య, కృష్ణారెడ్డి, బ్రహ్మయ్య, పాల్గొన్నారు

# రక్తదానం సామాజిక బాధ్యత

**● జేబీవీఎస్ ది ప్రిజర్వర్ సేవా సమితి**



**కడప జులై 20 :-** కడప మరియు అన్నమయ్య జిల్లా స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా రక్త వారోత్సవాల రెండో వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా మొదటి రోజు కడప నగరంలోని బాలాజీ నగర్ రోడ్ నెంబర్ 13 వద్ద జేబీవీఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వరయ్య, డిస్టిక్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ నాగరాజు, ఏఆర్ డిఎస్పి శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వరయ్య మాట్లాడుతూ రక్తదానం అనేది అత్యంత పవిత్రమైన సేవా కార్యక్రమం మరియు ఒక వ్యక్తి రక్తం ఇంకొకరి ప్రాణాలను కాపాడగల శక్తి కలిగి ఉందని కావున దీని దృష్టిలో ఉంచుకొని స్వచ్ఛంద సంస్థలు ఇంత గొప్ప కార్యాన్ని నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి మరో అతిథిగా విచ్చేసిన డిస్టిక్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ నాగరాజు మాట్లాడుతూ రానున్న రోజుల్లో వర్షాకాల ప్రభావం వల్ల రక్త అవసరాలు పెరుగుతున్న వేళ స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న ఈ రక్తదాన శిబిరాలు ఎంతో సహాయపడతాయని అన్నారు. ఈ కార్యక్రమానికి మరో అతిథిగా విచ్చేసిన ఏ .ఆర్ డి.ఎస్.పి శ్రీనివాసులు మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే సేవల్లో రక్తదానం ప్రత్యేక స్థానం కలిగి ఉందని ప్రతి ఒక్కరూ తమలోని బాధ్యతను గుర్తించి రక్తదానానికి ముందుకు రావాలని మరియు ఈ తరహా కార్యక్రమాలు యువతకు స్ఫూర్తిగా నిలవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకుడు అశోక్ ,సభ్యులు ఈశ్వరయ్య, వికసిత ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మీదేవి, వెంకటనారాయణ రెడ్డి, ప్రభుత్వ సిబ్బంది, డాక్టర్ ఓ.వి రెడ్డి, లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ రంగనాథరెడ్డి బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, ఇతర స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, 40 మందికి పైగా రక్త దాతలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేశారు.

# ఉచిత కంటి గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన



**బొమ్మనహళ్ జూలై 20:-**మండల పరిధిలోని, ఉంతకల్లు గ్రామం, జనసేన పార్టీ మండల నాయకుడు,ముల్లా సికిందర్ భాష, ఆధ్వర్యంలో,కిమ్స్ సవేరా, హాస్పిటల్,వారు నిర్వహించిన, ఉచిత కంటి,గుండె వైద్య శిబిరానికి,ఆదివారం, మండల పరిధిలోని,ఉంతకల్లు గ్రామ, ప్రాథమిక పాఠశాలలో, నిర్వహించారు,ఈ కార్యక్రమానికి, ప్రజల నుండి విశేష స్పందన లభించింది,ఈ శిబిరంలో,కంటి, గుండెకు,సంబంధిత వ్యాధులకు, సంబంధించిన పరీక్షలు నిర్వహించారు,ఈ శిబిరంలో కంటి,గుండె వ్యాధులకు సంబంధించిన,ఈ.సి.జి,బి.పి. షుగర్,ఈ.సి.జీ,కంటి వైద్య పరీక్షలు,మరియు ఇతర పరీక్షలు నిర్వహించారు,ప్రజలు ఈ వైద్య శిబిరంలో,దాదాపుగా 150 మందికి పైగా,వైద్య పరీక్షలు చేయించుకోవడం జరిగింది, ముఖ్య అతిథులుగా రాయదుర్గం జనసేన పార్టీ ఇంచార్జ్, మంజునాథ్ గౌడ్,హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు,ఈ సందర్భంగా జనసేన పార్టీ ఇంచార్జి, మంజునాథ్ గౌడ్,మాట్లాడుతూ జనసేన నాయకుడు,సికిందర్ భాష గుండె వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు, మున్ముందు ప్రతి గ్రామంలో,జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఇలాంటి ఉచిత వైద్య సేవలు చేస్తామన్నారు, గ్రామీణ ప్రజలు ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు, కిమ్స్ సవేరా ఆసుపత్రి వైద్య బృందం,టిడిపి యువ నాయకుడు, మురళి,లేపాక్షి, ప్రేమ్,జనసేన,నాయకులు,శివరాజ్, శివరామ్,ఖాదర్ బాషా,రాజేష్, సురేష్,నవీన్,సుపుత్ర, రామాంజినేయులు,రాజశేఖర, బిజెపి నాయకులు,హీరోజీ రావు, ప్రజలు,పాల్గొన్నారు,

# వరుణా..కరుణ చూపవా...

**● అమ్మవారికి బోనాలు సమర్పన**



**పులివెందుల రూరల్ జులై 20:-** వరుణ దేవుడా కరుణించు అంటూ అమ్మవారికి ప్రజలు వేడుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారంపులివెందుల మండలంలోని ఎర్రబల్లి పంచాయతీ లో ఉన్న మల్లికార్జున పురం గ్రామంలో ప్రజలందరూ వానలు పడలేదని గ్రామంలో ఉన్న అమ్మవారికి బోనాలు సమర్పించడం జరిగినది.రోహిణి కార్తెకి ముం దు వెనుక రెండు రోజులు తొలకరి వర్షాలు పలకరించి అన్నదాతను మురిపించాయి. ముం దుగా మురిపించిన మేఘాలు ఇప్పుడు ముఖం చాటేశాయి. మృగశిర పోయి ఆరుద్ర కార్తె వచ్చినా వర్షపు నీటి బొట్టు కురువక పోవటంతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. తొలకరిలో కురిసిన వర్షానికి కొంత మంది రైతులు పత్తి, నువ్వులు, మొక్కజొన్న, పచ్చజొన్న సాగు చేశారు. ఆశించిన మేరకు వర్షం కురువక పోవడంతో నాటిన విత్తనం కొంత మేరకే మొలకెత్తింది. దుక్కుల సాగు అంతంత మాత్రం గానే సాగింది. వర్షం లేక పోవటంతో రైతులు తడి లేని ఎండిన భూమిలోనే విత్తనాలను నాటుకున్నారు. వర్షం కురిసినప్పుడు విత్తనం మొలకెత్తక పోతదా.. అని అధికమొత్తంలో ఖర్చు చేసి విత్తనాలను ఆశతో విత్తుకున్నారు. పొడి నేలలో విత్తుకున్న విత్తనాలు నెల రోజుల నుంచి చినుకు కురువక పోవటంతో విత్త నం మొలకెత్త లేదు. అక్కడక్కడ మొలకెత్తిన చిన్న చిన్న మొక్కలను కాపాడుకునేందుకు రైతులు పడరాని పాట్లు పడుతున్నారని అమ్మవారికి బోనాలు సమర్పించి అమ్మవారు అనుగ్రహం పొందేందుకు నిర్వహించడం జరుగుతుందని గ్రామ ప్రజలు తెలిపారు.

# మళ్లీ వస్తే కార్యకర్తల కాళ్లు మొక్కి బీఆర్ఎస్ పార్టీలోకి రావాలి : మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి

**గీసుకొండ జూలై 20 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజల, రైతుల కష్టాలు పట్టించుకునే తీరిక లేదని.. ఆయనకున్నది కేవలం ఢిల్లీకి సంచులు మోయటమే ఆయనకు తెలిసిన విద్య అని మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి విమర్శించారు. ఆదివారం గీసుగొండ మండలంలోని ఊకల్ శివారులోని ఎస్ఎస్ గార్డెన్ లో గీసుకొండ, సంగం మండలాల బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు యూరియా అందించలేని ఈ ప్రభుత్వం ఎందుకని ఆయన ప్రశ్నించారు.పదేళ్లలో ఎప్పుడైనా రైతులు యూరియా కోసం లైన్లలో ఉన్నారా..? రైతులు గమనించాలని, ఆశపడి మీరు ఓటేస్తే మిమ్మల్ని నట్టేట ముంచిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెబుదామని అన్నారు. సంగం మండలంలో ఓ రైతు యూరియా బస్తాలను తీసుకుని ఇంటికి వెళుతుండగా నీకు ఎవరు బస్తాలు ఇచ్చారని పోలీసులు ఆ రైతుపై కేసు పెట్టారని.. దీని వెనుక ఎమ్మెల్యే హస్తం ఉందని, సిగ్గు ఉంటే ఎమ్మెల్యే ఆ కుటుంబానికి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.ఇలాంటి దుర్మార్గమైన ఆలోచనతో ఉన్న కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల పేరుతో కాంగ్రెస్ నాయకులు మట్టి దందాలు, ఇసుక దందాలు చేస్తూ సామాన్య ప్రజలను దోచుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. జిల్లాకు చెందిన ఓ మంత్రి క్రషర్ నిర్వాహకులు కమిషన్లు ఇవ్వడం లేదని వాటిని సీజ్ చేయించి మార్కెట్‌లో కంకర లేకుండా చేశాడని



అన్నారు. గాలిలో గెలిచిన ఇక్కడ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ఆయనకు ఏం చేయాలో తెలియక నేను గతంలో శంకుస్థాపన చేసిన పనులకు శిలాఫలకాలు తొలగించి మళ్లీ శిలాఫలకాలు వేస్తూ శంకుస్థాపన చేస్తూ తిరుగుతున్నాడని అన్నారు.బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చిన అండగా ఉంటానని మీరు ఎవరూ అధైర్య పడవద్దని భరోసా కల్పించారు. కొత్తవారిని పార్టీలోకి తీసుకువచ్చేది లేదని మీలో ఉన్న నాయకులను గుర్తించి మీరు గ్రామస్థాయిలో సమావేశం నిర్వహించి మీరు సూచించిన వ్యక్తికే పార్టీ టికెట్లు ఇస్తానని ఆయన తెలిపారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు నాతో ఉండి పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత పార్టీ మారిన నాయకులను మళ్లీ పార్టీలోకి తీసుకునేది లేదని వాళ్ళు వస్తే గ్రామ స్థాయిలో ఉన్న కార్యకర్తల కాళ్లు మొక్కి బీఆర్ఎస్ పార్టీలోకి రావాలని అన్నారు.గ్రామాల్లో పారిశుధ్యం పూర్తిగా లోపించిందని.. కేసీఆర్ ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్ ఇచ్చిందని వాటిలో డీజిల్ పోయక గ్రామాల్లో ట్రాక్టర్లు మూలకు పడ్డాయని అన్నారు. కేసీఆర్ పేదవారికి విద్యా అందించాలని గురుకులాలు పెడితే గురుకులాల నిర్వీర్యానికి ఈ ప్రభుత్వం పూనుకుందని ఆయన పండిపడ్డారు. గురుకులాల్లో విద్యార్థుల చావుకు కారణమైన ఈ ప్రభుత్వాన్ని కఠినంగా శిక్షించాలని ఆయన హెచ్చరించారు. గురుకులాల్లో చదువుకునే విద్యార్థుల చేత వంటలు చేయించాలని జీవో జారీ చేసిన ఈ ముఖ్యమంత్రికి ఏం చెప్పాలని కనీసం సిగ్గు, శరం ఉందా అని ఆయన మండిపడ్డారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటేస్తే రాష్ట్రాన్ని దోచుకుని ఢిల్లీకి మూటలు పంపుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గీసుకొండ జెడ్పీటీసీ పోలీస్ ధర్మారావు, సంగం మండల అధ్యక్షుడు సారంగపాణి. జిల్లా నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు. మాజీ జెడ్పిటిసి సుదర్శన్ రెడ్డి. నాయకులు బోడకుంట్ల ప్రకాష్, ముంత రాజయ్య, గోలి రాజయ్య. సాగర్ రెడ్డి. గుర్రం రఘు. ప్రమోద్. సోషల్ మీడియా కన్వీనర్ రఘుపతి, యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ కృషితో పచ్చదనానికి

## నిలయంగా మారిన పల్లె ప్రకృతి వనాలు



**కందుకూరు, జూలై 20:** తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ కృషి వల్ల పచ్చదనంతో పల్లెలు మురుస్తున్నాయి. పర్యావరణం మెరుగుపడుతుంది. సకాలంలో వర్షాలు కురిసి పల్లెలు ప్రగతి పథం వైపు పయనిస్తున్నాయి. పచ్చదనం పెంచేందుకు బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామానికి ఒక పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేసింది. అవి నేడు పచ్చదనంతో పల్లెలు మురిసేలా చేస్తున్నాయి. ఏడేళ్ల క్రితం గ్రామాల్లో ఉపాధి హామీ నిధులతో చేపట్టిన పల్లె పకృతి వనాల్లోని మొక్కలు ఏ పుగా పెరిగి అడవిని తలపిస్తున్నాయి.గ్రామీణ ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణతో పాటు పలు ప్రయోజనాలు ఆశిస్తూ ప్రభుత్వం ప్రకృతి వనాలకు శ్రీకారం చుట్టింది. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలో 35 గ్రామ పంచాయతీలు ఉండగా.. వీటన్నింటిలోనూ పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేశారు. ఒక్కో గ్రామంలో 2 వేల నుంచి 4వేల మొక్కలను నాటారు. దీనికోసం ఒక్కో ప్రకృతి వనానికి రూ.5లక్షల నుంచి 7 లక్షల వరకు ఖర్చు చేశారు. కరోనా సమయంలో కొన్ని ఇబ్బందులు తలెత్తినా వాటిని అధికారులు, ప్రజాప్రతినిధులు అధిగమించేలా చర్యలు చేపట్టారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పల్లె ప్రకృతి వనాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అవి ఇప్పుడు పచ్చదనానికి నిలయంగా మారాయి. దీంతో కేసీఆర్ కృషిని గ్రామస్తులు అభినందిస్తున్నారు. ప్రకృతి వనాల మధ్య ఏర్పాటు చేసిన కాలి బాటల్లో వాకింగ్ చేస్తూ ఉదయం, సాయంత్రం సేద తీరుతున్నారు.

# ఇంటి పన్నులే ఆధారం



**హైదరాబాద్, జులై 20:** తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్ మహానగరంలో వరుసగా నాలుగో రోజు వివిధ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అంబర్‌పేట్, తార్నాక, ఉప్పల్, హబ్సిగూడ, మలక్ పేట, చాదర్‌ఘాట్, సైదాబాద్, సంతోష్ నగర్, హిమాయత్ నగర్, నల్లకుంటతోపాటు బషీర్‌బాగ్‌లో భారీ వర్షం కురుస్తుంది బంగాళాఖాతంలో ఉపరితల ద్రోణి అవరించి ఉంది. దీంతో జులై 24వ తేదీన ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుంది. ఆ క్రమంలో రెండు రోజుల పాటు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. అలాగే తెలంగాణలో పలు జిల్లాల్లో భారీ వర్షం కురవనుందని సూచించింది అందులోభాగంగా హైదరాబాద్ సహా 10 జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. అలాగే మరో 15 జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను వాతావరణ శాఖ జారీ చేసింది. మరోవైపు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.మరోవైపు శని వారం భాగ్యనగరంలో కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం సూచించింది. వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేసింది. మరోవైపు హైదరాబాద్‌లో భారీ వర్షాలపై సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులతో చర్చిస్తూ.. కీలక సూచనలు చేస్తున్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు రావాలని ప్రజలకు ఆయన సూచించారు.ఇంకోవైపు జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా కలెక్టర్, హైడ్రా కమిషనర్, పోలీస్ కమిషనర్, వాటర్‌వర్క్స్‌తోపాటు ఇతర అధికారులను అప్రమత్తం చేశామని చెప్పారు. భారీ వర్షాలపై ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రజలకు సీఎం సూచించారు. నగరంలో వర్షపు నీరు నిల్వకుండా చర్యలు తీసుకున్నామని వివరించారు.

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలి : ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

**బిజినేపల్లి :** ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అన్నారు. మండలంలోని వట్టెం గ్రామం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం పరిసరాల్లో హరిత హారంలోభాగంగా ఆదివారం మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటి పచ్చదనం పెంచడం వల్ల సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని, తద్వారా పంటలు బాగా పండుతాయని పేర్కొన్నారు. మొక్కలు నాటి రక్షణ కంచలు ఏర్పాటు చేయాలని సూచించారు.కార్యక్రమంలో దేవస్థాన



వ్యవస్థాపక సభ్యులు సందడి ప్రతాప్ రెడ్డి, అభివృద్ధి కమిటీ చైర్మన్ అనంత నరసింహా రెడ్డి, నిత్యాన్న సత్రం కమిటీ అధ్యక్షులు వాస ఈశ్వరయ్య, సందడి రామచంద్రా రెడ్డి, సురేందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, సుబ్బా రెడ్డి, చంద్రా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణారెడ్డి, హకీమ్ మురళి, బండారు రాజశేఖర్, బాదం కృష్ణయ్య, శ్రీరామ్ రెడ్డి, భాస్కరాచారి, తిరుపతయ్య, ఈశ్వర్, రాములు, శీను, నసీర్, ఎంపీడీవో కథలప్ప, నవోదయ పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానానికి యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలి

**ఊట్కూర్ :** నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలో శక్తి ఫౌండేషన్ 5 వ వార్షికోత్సవం సందర్భంగా యువకులు ఆదివారం రక్తదానం చేశారు. శక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు చింతనపల్లి శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని నారాయణపేట యశోద కేర్ హాస్పిటల్ ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రీతి రెడ్డి , సింగిల్ విండో చైర్మన్ బాల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సూర్యప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.డాక్టర్ ప్రీతి రెడ్డి మాట్లాడుతూ.. రక్త దానంతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. ముఖ్యంగా గర్భిణులకు ప్రసవ సమయంలో రక్తం అత్యవసరమవుతుందని పేర్కొన్నారు. రక్తదానం చేసేందుకు యువత స్వచ్ఛందంగా ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. శక్తి ఫౌండేషన్ ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం అభినందనీయమని పేర్కొన్నారు.ఫౌండేషన్ అధ్యక్షుడు




శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గడచిన ఐదేళ్లలో 25 వేల మంది రోగులకు అత్యవసర సమయంలో తెల్ల రక్త కణాలు, ప్లాస్మా, రక్తదానం చేశామని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. రక్తదానం చేసిన యువకులకు శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్లను అందజేశారు.కార్యక్రమంలో డాక్టర్ భరత్ రెడ్డి, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు ఎల్కోటి జనార్ధన్ రెడ్డి, వసంత కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యజ్ఞేశ్వర్ రెడ్డి, మోహన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, జమీర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వడ్ల మోనప్ప, మాజీ ఉప సర్పంచ్ ఒబెదుర్ రహిమాన్, జేవీవీపీఎస్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ హాజమ్మ, బీఎస్పీ మండల అధ్యక్షుడు గౌతమ్, ఎంఐఎం జిల్లా నాయకులు పాషా, మునీర్, శక్తి ఫౌండేషన్ సభ్యులు నరేష్, ఉత్తేజ్, అర్ఫత్ అలీ, అశోక్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలో ఉంటే కష్టాలు, నష్టాలు : మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి




**మక్తల్ :** కాంగ్రెస్ అంటే కర్మ కాలిన పార్టీ అని , ఆ పార్టీ అధికారంలో ఉన్నన్ని రోజులు రాష్ట్ర ప్రజలకు కష్టాలు , నష్టాలు ఉంటాయని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. మక్తల్ నియోజకవర్గంలోని బీఆర్ఎస్నర్వా మండల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం పార్టీ మండల అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ నిర్వాహకానికి హైకోర్టు మెట్టికాయలు వేయడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల కోసం హడావుడి చేస్తున్నాడని, రాష్ట్ర ప్రజలను మోసం చేయాలని మరొక్కసారి పన్నాగం పన్నారని విమర్శించారు. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా తీసుకువెళ్లి, స్థానిక సంస్థల ఎన్నికల్లో పల్లె తీర్పు నుంచే కాంగ్రెస్ పతనం ప్రారంభం కావాలని పిలుపునిచ్చారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో వచ్చిన అనుమతుల ప్రకారంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రి తమ ప్రభుత్వంలో వచ్చినట్లు గొప్పలు చెప్పుకుంటూ తిరుగుతున్నారని ఆరోపించారు. మక్తల్ నియోజకవర్గాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో చిట్టెం సుచరిత రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, సింగల్ విండో వైస్ చైర్మన్ లక్ష్మణ్, మరి కల్ మాజీ ఎంపీపీ శశికళ రాజవర్ధన్ రెడ్డి, నాయకులు దండు అయ్యప్ప, విజయ్, జనార్ధన్, అశోక్,శంకర్,శేఖర్‌యాదవ్,రాజారెడ్డి,నరసింహా, మాధవరెడ్డి లతోపాటు కార్యకర్తలు ఉన్నారు.

# మోదీ బిగ్ బ్రదర్‌లా ఉండాలి బిగ్‌బాస్‌లా కాదు కేటీఆర్ హితవు

**హైదరాబాద్, జూలై 20 :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బిగ్‌బాస్‌లా కాకుండా బిగ్ బ్రదర్‌లా వ్యవహరించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోరారు. బిగ్‌బాస్‌లాగా చిన్న రాష్ట్రాలను, దక్షిణాది రాష్ట్రాలపై ఆధిపత్యం చెలాయించకూడదని సూచించారు. రాజస్థాన్‌లోని జైపూర్‌లో ఆదివారం నిర్వహించిన జర్నలిజం టాక్ షోలో కేటీఆర్ మాట్లాడారు. జర్నలిస్టు మారియాతో సుమారు అర్ధగంటపాటు జరిగిన టాక్ షోలో కేటీఆర్ అనేక అంశాలను ప్రస్తావించారువలస కార్మికులను కేసీఆర్ సొంత బిడ్డల్లా చూసుకున్నారని కేటీఆర్ గుర్తుచేశారు. 2020-21 కొవిడ్ కాలంలో యూపీ, రాజస్థాన్‌తోటు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులకు ప్రత్యేక రైళ్లు ఏర్పాటుచేసి స్వస్థలాలకు పంపించారని చెప్పారు. దేశంలో ఇలా పంపించిన తొలి ముఖ్యంత్రి కేసీఆర్ అని పేర్కొన్నారు.హిందీ బెల్ట్ లీడ్ చేసే పరిస్థితిపార్లమెంట్ నియోజకవర్గాల డీలిమిటేషన్ జనాభా పరంగా కావద్దని కేటీఆర్ అన్నారు. కేంద్రం ఆదేశాల మేరకు నాడు దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణ పాటించాయని.. జనాభా నియంత్రణ పాటించని ఉత్తరాది రాష్ట్రాలు ఇప్పుడు జనాభా పరంగా బాగా ఉన్నాయన్నారు. జనాభా పరంగా పార్లమెంట్ నియోజకవర్గాల డీలిమిటేషన్ జరిగితే ఉత్తరాది



రాష్ట్రాల అజమాయిషి పెరుగుతుందని తెలిపారు. ఇది భారతదేశానికి ఎంతో ప్రమాదకరమని.. దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. దేశాన్ని మొత్తం హిందీ బెల్ట్ లీడ్ చేసే పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.సమాఖ్య స్ఫూర్తికి మోదీ గండి‘ బీజేపీకి లాభం ఉంటేనే ఏదైనా పనిచేస్తుంది. పార్టీపరంగా తనకు ఏమి లాభం లేదని ఏమీ చేయదు. కశ్మీర్‌ను రెండు రాష్ట్రాలుగా ఎవరైనా మార్చాలని అడిగారా? ఎందుకు మార్చారు. రాజకీయ ప్రయోజనం కోసం కాదా? మోదీ సర్కారు భారత దేశ సమాఖ్య స్ఫూర్తికి గండికొడుతున్నారు. ప్రధాని మోదీ బిగ్ బ్రదర్‌గా ఉండాలి. బిగ్‌బాస్‌లాగా చిన్న రాష్ట్రాలను, దక్షిణాది రాష్ట్రాలపై ఆధిపత్యం చెలాయించకూడదు. 2014-23 వరకు మోదీకి పూర్తిగా ఎప్పుడూ మద్దతు ఇవ్వలేదు. అంశాలవారీగా మద్దతు ఇచ్చాము. సమాఖ్య దేశంలో రాష్ట్రాలు, దేశం కలిసి వెళ్లాలన్నదే తమ అభిమతం. ఎంఎస్ఎంఈ కంపెనీలు హైదరాబాద్‌లో పెట్టండి. అక్కడ మంచి వనరులు ఉన్నాయి.’ కేటీఆర్ తెలిపారు.హిందీ ప్రమోషన్‌కు కోట్ల నిధులు‘ హిందీని బలవంతంగా దక్షిణాదిపై ఎందుకు రద్దుతున్నారు. భారతదేశం అంటేనే భిన్నత్వంలో ఏకత్వం అలాంటి దేశంలో హిందీ భాష అందరూ నేర్చుకోవాల్సిందేనని చెప్పడం తగదు. హిందీ ప్రమోషన్ కోసం కేంద్రం రూ. కోట్లు కేటాయిస్తున్నది. తెలుగు కోసం ఎందుకు నిధులు ఇస్తలేరు? దేశంలో 22 అధికార భాషలు ఉన్నాయి. సంస్కృతి, స్థానిక ఉనికికి ప్రతీకలుగా భాషలు ఉంటాయి. తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ హిందీని బలవంతంగా రుద్దడాన్ని వ్యతిరేకిస్తున్నాయి. రాజ్‌ఠాక్రే కూడా మరాఠీని బలవంతంగా రుద్దవద్దు. తెలుగు, తమిళనాడు.. ఎక్కడా బలవంతంగా రద్దుతున్నారు? దేశానికి రాజ్య భాష ఎందుకు? స్వాతంత్ర్యం ఇచ్చి ఇన్నేండ్లయింది. ఇప్పటికీ అందరూ బాగానే ఉన్నారు. ఇప్పుడు కొత్త హిందీ అనేది అందరిపై ఎందుకు బలవంతంగా రుద్దాలి?’ అని కేటీఆర్ ప్రశ్నించారు.

# యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకూడదు :

**మాగనూరు జులై 20 :** రైతులకు యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బ ందులు కలకుండా చూసుకో



వాలని నారాయణపేట్ జిల్లా వ్యవ సాయ అధికారి జాన్ సుధాకర్ అన్నారు. ఆదివారం మాగనూరు మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రైతు ఆగ్రో సేవ కేంద్రంలోని ఎరువుల దుకాణాలను తనిఖీలు చేశారు. రైతులకు యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా, ప్రస్తుత అవసరాలకు మేర రైతులు యూరియా కొనుగోళ్లు చేయాలన్నారు. చాలా మంది రైతులు ముందస్తుగానే రెండవ, మూడవ దఫా ఎరువులు కొని దాచుకుంటున్నారు. అలా కాకుండా ఎప్పుడు అవసరం ఉంటే అప్పుడే కొనుగోలు చేయాలని కోరారు. మార్కెట్ నుండి ఎప్పటికప్పుడు యూరియా సరఫరా చేస్తాం అని తెలిపారు.ప్రస్తుతం ప్రాథమిక వ్యవసాయ సహకారం కేంద్రంలో 1500 బస్తాలు, రైతు ఆగ్రో సేవా కేంద్రంలో 500 బస్తాల యూరియా అందుబాటులో ఉందని, ప్రతిరోజు కూడా వస్తూ ఉంటుందని, రైతులు అధైర్య పడవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాగనూరు మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్. పిఏసిఎస్ చైర్మన్ వెంకటరెడ్డి రైతు అగ్రో సేవా కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డులపై బియ్యం ఎప్పుడు ఇస్తారు



**పరిగి, జూలై 20:** ప్రభుత్వం కొత్తగా తెల్లరేషన్‌కార్డులను అందజే స్తుందని ఊరూరా తిరిగి అధికార పార్టీ నాయకులు ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేస్తుండగా వాటికి రేషన్ కోటా కేటా యింపులు ఇప్పటివరకు జరగకపోవడంతో బియ్యం ఎపుడు ఇస్తారని కార్డుదారులు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి ఇటీవల తెల్ల రేషన్‌కార్డులు జారీ చేసింది. మే 25వ తేదీ లోపు మంజూరైన వాటికి జూన్ నెలలో కేంద్ర ప్రభుత్వ సూచనతో మొత్తం రేషన్‌కార్డుదారులకు మూడు నెలలకు సరిపడ రేషన్ బియ్యం అందజేశారు. వికారాబాద్ జిల్లాలో 2.41లక్షల పైచిలుకు తెల్ల రేషన్‌కార్డులు ఉన్నాయి. ఈ కార్డుదారులందరికీ జూన్ నెలాఖరు లోపు మూడు నెలల బియ్యం పంపిణీ చేపట్టారు. మే 25వ తేదీ తర్వాత దరఖాస్తు చేసుకున్న వారికి, గతంలో దరఖాస్తు చేసుకున్న వారిలో కొంతమందికి ప్రభుత్వం ఇటీవల కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేసింది. ఇందులో భాగంగా వికారాబాద్ జిల్లా పరిధిలో మొత్తం 17,563 కొత్త రేషన్‌కార్డులు ఇటీవల మంజూరు చేశారు. వాటిలో వికారాబాద్ నియోజకవర్గానికి 3267 రేషన్‌కార్డులు, పరిగి నియోజకవర్గానికి 5629 కార్డులు, కొడంగల్ నియోజకవర్గానికి 2579 కార్డులు, తాండూరు నియోజకవర్గానికి 6021కార్డులు, చేవెళ్ల నియోజకవర్గం పరిధిలోని నవాబుపేట మండలానికి 67 తెల్ల రేషన్‌కార్డులు మంజూరు చేశారు. ఈ మేరకు ఆయా మండలాల పరిధిలోని గ్రామాలలో స్థానిక ఎమ్మెల్యేల చేతులమీదుగా రేషన్‌కార్డుల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ చేపడుతున్నారు..

## భార్యను కొట్టడంతో ఆసుపత్రిపాలు

## అక్కడికెళ్లి కత్తితో పొడిచి చంపిన భర్త



**చెన్నై:** కుటుంబ గొడవల వల్ల ఒక వ్యక్తి తన భార్యను కొట్టాడు. తీవ్రంగా గాయపడిన ఆమె ఆసుపత్రిలో చేరింది. అక్కడకు వెళ్లిన భర్త తన భార్యను కత్తితో పొడిచి హత్య చేశాడు.ఆ తర్వాత హాస్పిటల్ నుంచి పారిపోయాడు. తమిళనాడులోని కరూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. కులితలైకు చెందిన విశ్రుత్, అతడి భార్య శ్రుతి మధ్య శనివారం రాత్రి వాగ్వాదం జరిగింది. ఈ నేపథ్యంలో జరిగిన గొడవలో భార్య గాయపడింది. అస్వస్థతకు గురైన శ్రుతిని చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారుకాగా, ఆదివారం ఉదయం విశ్రుత్ తన భార్య శ్రుతిని చూసేందుకు ఆ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నాడు. అయితే రహస్యంగా దాచి వెంట తెచ్చిన కత్తితో ఆమెను పొడిచి చంపాడు. అక్కడున్న మిగతా రోగులు, ఆసుపత్రి సిబ్బంది ఇది చూసి షాక్ అయ్యారు. విశ్రుత్‌ను పట్టుకునేందుకు ప్రయత్నించగా తప్పించుకుని అక్కడి నుంచి పారిపోయాడు.మరోవైపు ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. శ్రుతి హత్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పరారైన ఆమె భర్త విశ్రుత్‌ను అరెస్ట్ చేసేందుకు పోలీస్ బృందాలను ఏర్పాటు చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు.

## నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల

## పథకంలో భూ నిర్వాసితులను ఆదుకోవాలి



**దామరగిద్ద :** నారాయణపేట్ కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టు కింద భూములు కోల్పోతున్న కానుకుర్తి రైతులను మాజీ వైస్ ఎంపీపీ మహేష్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో భూములు కోల్పోతున్న రైతులతో వారు మాట్లాడారు.ప్రభుత్వం ఎకరాకు రూ. 14 లక్షలు ఇస్తాననడం సమంజసం కాదని అన్నారు. ఈ ప్రాంతంలో ఎకరా 30 లక్షల పైబడి ధర ఉందనిఅన్నారు. జయమ్మ చెరువు క్రింద 792 ఎకరాల భూమి సేకరిస్తున్నారని, ఇందులో కొంతమంది రైతులకు సంబందించి ఉన్న మొత్తం భూమి కోల్పోతున్నారని అన్నారు. అలాంటి వారికి భూమికి బదులు భూమి చూయించాలని, ఇంట్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం బలవంతంగా భూములు తీసుకోవడం ఆపాలని, రైతులకు న్యాయమైన పరిహారం ఇచ్చి వారిని సంతృప్తి పరిచిన తరువాత భూములు సేకరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రాజెక్ట్ సైజ్ తగ్గించి లిఫ్ట్ ద్వారా కొడంగల్ ప్రాంతానికి నీళ్లు తీసుకెళ్ళాలని అన్నారు. మొగులప్ప అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బస్వరాజ్, రామకృష్ణ, ఉపసర్పంచ్ జ్ఞానేశ్వర్, జోషి,శ్రీహరిగౌడ్,షేరీ వెంకట్ రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి,శివకుమార్, గౌస్, ఆశప్ప,అశోక్,షేకర్, పంకజ్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్‌లో ఆర్మీకి సహకరించిన

## బాలుడు అతడి చదువుకు సహకారం



**చండీగఢ్:** ఆపరేషన్ సిందూర్ సమయంలో పదేళ్ల బాలుడు ఆర్మీకి సహకరించాడు. పాకిస్థాన్ సైనికుల కాల్పులకు ధీటుగా సమాధానం ఇచ్చిన ఆర్మీ జవాన్లకు ఆహారం, తాగు నీరు వంటివి అందించాడు. ఆ బాలుడి ధైర్యసాహసాలను ఆర్మీ ప్రశంసించింది. అతడి చదువుకు సహకరించేందుకు ముందుకు వచ్చింది. ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 26 మంది ప్రాణాలు కోల్పోయారుకాగా, దీనికి ప్రతీకారంగా మే 7న 'ఆపరేషన్ సిందూర్' పేరుతో సైనిక చర్యను భారత్ చేపట్టింది. పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఈ సందర్భంగా పంజాబ్‌లోని సరిహద్దు ప్రాంతాల్లో పాక్ సైన్యం కాల్పులకు పాల్పడింది. దీంతో భారత ఆర్మీ ధీటుగా తిప్పికొట్టింది. సరిహద్దు గ్రామమైన తారావాలికి చెందిన పదేళ్ల ష్వాన్ సింగ్ ఈ సందర్భంగా భారత సైనికులకు సహరించాడు. పాక్ సైన్యంపై కాల్పుల్లో బిజీగా ఉన్న జవాన్లకు ఆహారం, తాగునీరు, టీ, పాలు, లస్సీ, ఐస్ వంటివి ఒంటరిగా అందించాడు. పెద్దవాడైన తర్వాత తాను కూడా సైన్యంలో చేరుతానని ఆ బాలుడు నాడు మీడియాతో అన్నాడు.మరోవైపు 4వ తరగతి చదువుతున్న ష్వాన్ సింగ్ సేవలను భారత ఆర్మీ ప్రశంసించింది. అతడ్ని హీరోగా అభివర్ణించింది. ఆ బాలుడి ధైర్యం, ఉత్సాహాన్ని గోల్డెన్ యారో డివిజన్ కొనియాడింది. అతడి చదువుకు సహకరిస్తామని ప్రకటించింది. శనివారం ఫిరోజ్‌పూర్ కంటోన్మెంట్‌లో జరిగిన కార్యక్రమంలో వెస్ట్రన్ కమాండ్ జనరల్ ఆఫీసర్, కమాండింగ్-ఇన్-చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ మనోజ్ కుమార్ కటియార్ ఆ బాలుడిని సత్కరించారు.

## కర్ర సాయంతో చెప్పు తీసుకోబోయి

## నదిలో కొట్టుకుపోయిన యువకుడు



**మధ్యప్రదేశ్:** నదీ పరివాహక ప్రాంతాలు, పర్యాటక స్థలాల్లో జాగ్రత్తలు తీసుకోవడంతో కొందరు ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. తాజాగా మధ్యప్రదేశ్‌లో ఓ యువకుడు నదిలో కొట్టుకుపోయాడు. స్నేహి తులతో కలిసి సరదాగా విహా రయాత్రకు వెళ్లిన అతడు అందరూ చూస్తుండగానే గల్లంత య్యాడు. నదిలో పడిన చెప్పును తీసుకోబోయి తమ కళ్ల ముందే స్నేహితుడు నది ప్రవాహంలో కొట్టుకుపోవడం చూసి మిగతా నలుగురు కన్నీరుమున్నీరుగా విలపించారు.మధ్యప్రదేశ్‌లోని సియోని జిల్లాలో ఉన్న పరేవా కోహ్ స్థానికంగా చాలా ఫేమస్ పర్యాటక స్థలం. కొండలు, నది నీళ్లతో ఆహ్లాదకరంగా ఉంటుందీ ప్రదేశం. ఆదివారం సెలవురోజు కావడంతో ఆయుశ్ తన ఐదుగురు స్నేహితులతో కలిసి 'పరేవా కోహ్' కు వెళ్లాడు. అక్కడి ప్రకృతిని ఆస్వాదిస్తున్న క్రమంలో అతడి చెప్పు అనుకోకుండా పక్కనే ప్రవహిస్తున్న నదిలో పడిపోయింది. నీళ్లలో తేలుతున్న ఆ చెప్పును అతడు ఒక కర్ర సాయంతో బయటకు తీసేందుకు ప్రయత్నించాడు. ప్రవాహ ధాటికి చెప్పు కొంచెం ముందుకు వెళ్లగా.. ఆయుష్ కూడా రాళ్ల మీద ుగా అక్కడికి చేరుకున్నాడు. స్నేహితులు వారిస్తున్న వినకుండా అతడు నీళ్లకు దగ్గరగా వెళ్లాడు.

# ఫెర్టిలైజర్స్‌లో సిండి'కేటు'గాళ్ల నకిలీ

# బిల్లులతో దందా నష్టపోతున్న రైతన్నలు



**కేశంపేట, జులై 20 :** ఫర్టిలైజర్ దుకాణదారులు సిండికేటుగా ఏర్పడి రైతన్నలను నట్టేట ముంచుతున్నారు. ప్రస్తుత వర్షాకాల సీజన్‌లో రైతులు పంటలను అత్యధికంగా సాగు చేయడాన్ని ఆసరాగా చేసుకుని రంగారెడ్డి జిల్లా కేశంపేట మండల ఫర్టిలైజర్ దుకాణదారులు సీడ్స్, రసాయన ఎరువులు, మందులతోపాటు పిచ్చికారి చేసేందుకు వస్తున్న బూమ్ స్ప్రేయర్ (సన్న పయ్యల ట్రాక్టర్) ధరను అమాంతం పెంచి అందినకాడికి దండుకు ంటున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఫెర్టిలైజర్స్ దుకాణదారులు ఆడింది ఆట.. పాడింది పాటగా మారిందని మండల రైతులు వాపోతున్నారు.తమ అవసరాన్ని అవకాశంగా తీసుకున్న ఫెర్టిలైజర్ వ్యాపారులు రెండింతల డబ్బులను వసూళ్లు చేస్తూ అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇదేమని ప్రశ్నిస్తే నిస్సిగ్గుగా బూతులకు పని చెబుతూ రైతులను తూలనాడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల ఓ దుకాణదారుడు రైతును బూతు మాటలు తిట్టడంతో ఆగ్రహించిన రైతన్నలు మండల కేంద్రంలో ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. తమ దుకాణంలోని ఎరువు, రసాయన మందులకు సంబంధించిన ధరలను తమ ఇష్టానుసారం నిర్ణయించుకుంటామని, మేము చెప్పే రేట్లు నచ్చకపోతే దుకాణం పరిసరాల నుంచి వెళ్లిపోవాలంటూ హుకుం జారీ చేస్తూ మానసికంగా హింసిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఫర్టిలైజర్ దుకాణాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేసి రైతులు మోస పోకుండా కాపాడాలని మండల ప్రజలు వేడుకుం టున్నారు.ఎరువుల పిచ్చికారికి విచ్చలవిడి వసూళ్లకేశంపేట మండలంలో ఆయా పంటలను సాగు చేసిన రైతులు మందులు పిచికారి కోసం ఫర్టిలైజర్స్ దుకాణదారులను ఆశ్రయిస్తున్నారు. అప్పటికే సిండికేటుగా ఏర్పడిన దుకాణదారులు ఓ ధరను ఫిక్స్ చేసుకొని తమ వద్దకు వచ్చే రైతులకు ఆ ధరను చెబుతున్నారు. అయితే రైతుకు నచ్చిన మందులు పిచికారి చేసేందుకు ఫర్టిలైజర్ దుకాణదారుడు ఒప్పుకోవడంలేదు. దుకాణదారుడి వద్ద అందుబాటులో ఉన్న అధిక ధరల మందును రైతుకు చూపెట్టి దానినే పిచికారి చేయాలని, అలా చేస్తేనే తన బూమ్ స్ప్రేయర్‌ను పంపిస్తానని తెగేసి చెబుతున్నారు. బూమ్ స్ప్రేయర్‌తో ఒక ట్యాంకు నీటిని పిచ్చికారి చేసేందుకు మందులతో కలిసి రూ.10వేలు వసూలు చేస్తున్నారని, దానికి అదనంగా మరో రూ.300 ట్రాక్టర్ కిరాయి అని చెప్పి తీసుకుంటున్నారని రైతులు చెబుతున్నారు. ఫర్టిలైజర్ దుకాణదారుడు పత్తి, మొక్కజొన్న పంటకు మందును పిచ్చికారి చేసేందుకు ఎకరానికి రూ.10వేల వరకు వసూళ్లు చేస్తున్నారని, దుకాణదారుడు ఇచ్చిన మందులు కాకుండా రైతుకు నచ్చిన మందులు కొనుగోలు చేస్తే ఎకరానికి రూ.4వేల వరకు ఆదా అవుతుందని రైతులు చెబుతున్నారు. రైతులకు నచ్చిన మందులు పిచికారి చేసుకునేందుకు దుకాణ దారుడు అనుమతించండని, దుకాణదారుడి ఇష్టానుసారంగానే మందును పిచికారి చేయాల్సి ఉంటుందని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయశాఖ అధికారులు స్పందించి అత్యధికంగా వసూళ్లు చేస్తున్న ఫెర్టిలైజర్స్ దుకాణాలపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.నకిలీ రశీదులతో దందా.కేశంపేట మండల కేంద్రంలోని పలువురు ఫెర్టిలైజర్ దుకాణదారులు తమ దుకాణాలకు సంబంధించి ముద్రించిన రశీదుల్లో సీల్, దుకాణదారుడి సంతకాలు లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. నామమాత్రంగా దుకాణం పేరు ముద్రించిన రశీదును కంప్యూటర్ నుంచి ప్రింట్ తీసి రైతులకు ఇస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇటీవల మండల కేంద్రంలోని శ్రీనివాసా'స్ నాగలి' దుకాణం వద్దకు ఎరువులు కొనుగోలు చేసి బూమ్ స్ప్రేయర్స్‌తో పిచికారి చేసేందుకు వెళ్లి ధరను మాట్లాడితే దుకాణ దారుడు ధర ఎక్కువగా చెప్పాడని, ఈ విషయమై ఇదేమని అడగగా తన దుకాణం తన ఇష్టమంటూ రైతును బూతు మాటలు తిట్టాడని ఆరోపించారు. ఈ విషయమై ఆగ్రహించిన రైతన్నలు మండల కేంద్రంలో ఆందోళనకు దిగడంతో వ్యవసాయశాఖ అధికారిణి శిరీష, స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి ఆందోళన కారులను సముదాయించారు. అయితే ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ పలువురు రైతులు ఏవోకు ఫిర్యాదు చేశారు. అధికారులు ఫెర్టిలైజర్స్ దుకాణాలను తనిఖీ చేసి రశీదులు ఇవ్వడంతోపాటు రైతులతో మర్యాదగా ప్రవర్తించేలా చూడాలని మండల రైతులు అభిప్రాయపడుతున్నారు.

## రేషన్ కార్డులు ఇస్తారా ఇయ్యారా ఆందోళనలో దరఖాస్తుదారులు



**మేడ్చల్, జులై20:** రేషన్ కార్డులు ఇస్తారా.. ఇయ్యారా అంటూ దరఖాస్తుదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అర్హులైన వారందరికి రేషన్ కార్డులు అందిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేపుతున్న అర్హులైన దరఖాస్తుదారులకు ఇప్పటి వరకు అందడం లేదంటున్నారు.మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో మేడ్చల్, మల్కాజిగిరి, ఉప్పల్, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాలలో ఇప్పటికీ ఇంకా 81 వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. జిల్లాలో రేషన్ కార్డుల కోసం 1.22 లక్షల దరఖాస్తులు వస్తే ఇందులో నుంచి నామమా త్రంగా 25,118 రేషన్ కార్డులను మాత్రమే జారీ చేయగా మిగతా దరఖాస్తుల్లో కొన్నింటిని తిరస్కరించగా, 81 దరఖాస్తులు ఉన్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు అందకపోవడం, అధికారులు సరైన సమాధానం చెప్పక పోవడంతో దరఖాస్తుదారులు ఆందోళన చెందుతున్నారు. దరఖాస్తుల విచారణలో కావాలనే అధికారులు జాప్యం చేస్తున్నట్లు విమర్శలను అధికారులు ఎదుర్కొంటున్నారు.ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న దరఖాస్తుదారులురేషన్ కార్డులు అందని వారు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. దరఖాస్తులపై విచారణ చేస్తున్నామని విచారణ అనంతరం రేషన్ కార్డులు జారీ చేస్తామని చెప్పి అధికారులు తప్పించుకున్నట్లు దరఖాస్తుదారులు ఆరోపిస్తున్నారు. దరఖాస్తులను ఇంకా ఎన్ని రోజులు విచారణ చేస్తారని అసహనం వ్యక్తం చేస్తున్నారు. వివిధ ప్రభుత్వ పథకాలకు రేషన్ కార్డు ప్రమాణికంగా ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ పథకాలను పొందేందుకు తప్పని సరిగా రేషన్ కార్డులు ఉండాల్సిందే. దీంతో నిరుపేదలు రేషన్ కార్డుల కోసం ఎదురు చూపులు చూడాల్సిన పరిస్థితి ఉంది.అయితే కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు నేతలు తాము అధికారులకు చెబితేనే రేషన్ కార్డులు జారీ అవుతాయని బాహాటంగా ప్రచారం చేసుకుంటున్న క్రమంలో అసలైన అర్హులు తమకు రేషన్ కార్డులు వస్తాయా రావా అంటూ ఆందోళన చెందుతున్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ అవుతున్నాయని అధికారులు చెబుతున్నా దరఖాస్తుదారుల సంఖ్య ఎందుకు తగ్గడం లేదని ప్రశ్నిస్తున్నారు. అర్హులైన వారికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వెంటనే రేషన్ కార్డులు జారీ చేసి నిరుపేదలను అదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. రేషన్ కార్డులను తక్కువ సంఖ్యలో జారీ చేస్తూ రేషన్ కార్డులు అందిస్తున్నామని ప్రభుత్వం చెప్పుకుంటుందని దరఖాస్తుదారులు ఆరోపిస్తున్నారు.

# ఆపరేషన్ సిందూర్‌పై పార్లమెంట్‌లో చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం : కేంద్రమంత్రి కిరణ్ రిజిజు



పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఈ నెల 21 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా ఆదివారం కేంద్రం అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా ప్రతి పక్షాలు పలు అంశాలపై చర్చించాలని డిమాండ్ చేశారు. పహ ల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, భారత్-పాక్ కాల్పుల విర మణ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై చర్చలకు ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. అయితే, సభ సజావుగు జరిగేలా చూడాలని ప్రభుత్వం ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేసింది. సమావేశంలో ఆయా అంశాలపై నిర్మాణాత్మక చర్చకు హామీ ఇచ్చింది. సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ తామ విశాల హృదయంతో చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. రూల్స్, సంప్రదాయం మేరకు పని చేస్తామని. వీటిని చాలా విలువైనవిగా భావిస్తామని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు పేర్కొన్నారు. కేంద్రం పార్లమెంట్‌లో తగిన విధంగా స్పందిస్తుందన్నారు. అయితే, ప్రతి పక్షాలు లేవనెత్తిన అంశంపై మీడియా ఆయనను ప్రశ్నించగా.. పార్లమెంట్‌లో ఆపరేషన్ సిందూర్ వంటి ముఖ్యమైన అంశాలపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. కాలిపోయిన రూ.500 నోట్ల కట్టలు దొరికిన తర్వాత అభిశంసనను ఎదుర్కొంటున్న ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ కేసుపై స్పందిస్తూ.. ఆయనను తొలగించేందుకు ఇప్పటికే వంద మంది ఎంపీలు సంతకాలు చేశారన్నారు. జస్టిస్ వర్మ కేసులో ఈ ప్రక్రియను అన్ని పార్టీలు కలిసి చేపడుతాయని.. ఇది ఒక్క ప్రభుత్వం చర్య కాదన్నారు. ఆపరేషన్ సిందూర్, బీహార్ ఓటర్ల జాబితా సవరణ అంశం, విదేశాంగ విధానం అంశాన్ని ప్రతిపక్షాలు లేవనెత్తుతాయని కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారీ పేర్కొన్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జులై 21 నుంచి ఆగస్టు 21 వరకు జరగనున్నాయి.

# రాజీనామాను వెనక్కి తీసుకున్న ఎమ్మెల్యే



**పంజాబ్** గాయనిగా పేరుతెచ్చుకుని రాజకీయాల్లోకి వచ్చిన 35 ఏళ్ల మాన్ 2022లో ఖరార్ నియోజకవర్గం నుంచి గెలుపొందారు. మంత్రిగా కీలక శాఖల్లో పనిచేశారు. ఆ తర్వాత మంత్రివర్గ విస్తరణలో పదవి దక్కలేదు. అనూహ్యంగా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తున్నట్టు శనివారంనాడు ప్రకటించారు. రాజీనామాను వెనక్కి తీసుకున్న ఎమ్మెల్యేఅమృత్‌సర్: పంజాబ్‌లోని ఖరార్ నియోజకవర్గం ఆప్ ఎమ్మెల్యే అన్మోల్ గగన్ మాన్ రాజీనామాను ఆ పార్టీ అధిష్టానం తిరస్కరించింది. పార్టీలోనే మాన్ కొనసాగుతారని తెలిపింది. పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని మాన్ ప్రకటించడంతో ఆమె రాజీనామాపై తలెత్తిన ఉత్కంఠకు తెరపడింది.పంజాబ్ గాయనిగా పేరుతెచ్చుకుని రాజకీయాల్లోకి వచ్చిన 35 ఏళ్ల మాన్ 2022లో ఖరార్ నియోజకవర్గం నుంచి గెలుపొందారు. మంత్రిగా కీలక శాఖల్లో పనిచేశారు. ఆ తర్వాత మంత్రివర్గ విస్తరణలో పదవి దక్కలేదు. అనూహ్యంగా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తున్నట్టు శనివారంనాడు ప్రకటించారు. రాజకీయాల నుంచి కూడా తప్పుకుంటున్నట్టు చెప్పారు. బరువెక్కిన హృదంతో రాజకీయాల నుంచి వైదొలుగుతన్నానని, తన రాజీనామాను స్పీకర్‌కు పంపానని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. ప్రజల అంచనాలకు అనుగుణంగా ఆప్ ప్రభుత్వం పాలన అందిస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారుకాగా, మాన్ రాజీనామా విషయం తెలియగానే ఆప్ పంజాబ్ అధ్యక్షుడు అమాన్ అరోరా నేరుగా ఆమెను కలుసుకున్నారు. ఆమె రాజీనామాను ఆమోదించడం లేదని, పార్టీలోనే కొనసాగాలని కోరారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండేందుకు మాన్ అంగీకరించారని, ఆమె పార్టీలోనే కొనసాగుతారని సమావేశానంతరం మీడియాకు అరోరా తెలిపారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి పార్టీ, తన నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని మాన్ చెప్పారు.

# బర్మింగ్‌హామ్ హీరోకు గాయం
## భారత స్క్వాడ్‌లోకి యువపేసర్.

లార్డ్స్ టెస్టులో అనూహ్యంగా ఓటమిపాలైన భారత జట్టుకు మరో షాకింగ్ న్యూస్. మాంచెస్టర్‌లో విజయంతో సిరీస్ సమం చేయాలనుకుంటున్న టీమిండియా మ్యాచ్ విన్నర్ ఆకాశ్ దీప్ సేవల్ని కోల్పోనుంది. బర్మింగ్‌హామ్‌లో 9 వికెట్లతో ఇంగ్లండ్‌ను దెబ్బతీసిన ఆకాశ్ గాయపడ్డాడు. లెఫ్ట్ ఆర్మ్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ సైతం గాయంతో బాధ పడుతున్నాడు. సో.. ఈ ఇద్దరిలో ఒక్కరు కూడా మాంచెస్టర్ టెస్టులో ఆడడడంపై సందేహాలు నెలకొన్నాయి. ఈ పరిస్థితుల్లో ఇంగ్లండ్ లయన్స్ పై వికెట్ల వేట కొనసాగించిన యువ పేసర్ అన్షుల్ కంభోజ్‌ను స్క్వాడ్‌లోకి తీసుకున్నారు సెలెక్టర్లు. బర్మింగ్‌హమ్ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో హ్యారీ బ్రూక్ వికెట్ తీసిన తర్వాత ఆకాశ్ తొడ కండరాల గాయంతో ఇబ్బంది పడ్డాడు. నొప్పి తగ్గకపోవడంతో మైదానం వీడిన అతడు కొద్ది సేపు విశ్రాంతి తీసుకున్నాడు. కాసేపయ్యాక మైదానంలోకి




వచ్చినప్పటికీ ఆకాశ్ బౌలింగ్ చేయలేదు. దాంతో.. సిరాజ్, బుమ్రాలతో బౌలింగ్ చేయించాడు కెప్టెన్ గిల్. అర్ష్‌దీప్ విషయానికొస్తే.. ప్రాక్టీస్ సెషన్‌లో అతడి చేతివేలికి గాయమైంది. మాంచెస్టర్ టెస్టుకు ఇంకా మూడు రోజులే ఉంది.

# డిజిటల్‌లో చెల్లింపుల్లో దూసుకుపోతున్న భారత్
## నెలలోనే 18.3౦ బిలియన్స్ లావాదేవీలు

డిజిటల్ చెల్లింపుల్లో భారత్ దూసుకుపోతున్నది. యూపీఐ పేమెంట్స్‌లో భారత్ ప్రపంచ అగ్రగామిగా నిలిచిందని అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. భారత్‌లో ప్రతినెలా రూ.1800 కోట్లకుపైగా యూపీఐ లావాదేవీలు జరుగుతు న్నాయని పేర్కొంది. 'ది రైజ్ ఆఫ్ రిటైల్ డిజిటల్ పేమెంట్స్: ది ఇంపార్టెన్స్ ఆఫ్ ఇంటర్ ఆపరబిలిటీ' పేరుతో ఐఎంఎఫ్ ఈ నివేదికను విడుదల చేసింది. యూపీఐ ద్వారా ఈ ఏడాది జూన్‌లో రూ.24.03 లక్షల కోట్ల సొత్తు ట్రా న్సాక్షన్స్ జరిగాయి. మొత్తం 18.39 బిలియన్ లావాదేవీలు నమోదైనట్లుగా నివేదిక పేర్కొంది. గతేడాది ఇదే నెలలో 13.88 బిలియన్ లావా దేవీలు జరగ్గా.. 32శాతం వృద్ధి నమోదైంది. ప్రస్తుతం 49.1 కోట్ల మంది సామాన్య ప్రజలు, 6.5 కోట్ల మంది వ్యాపారులు ఈ యూపీఐ సేవలను వినియోగిస్తున్నారు. 675 బ్యాంకులు యూపీఐతో కలిసి పని చేస్తున్నాయి.అయితే, మొత్తం డిజిటల్ చెల్లింపుల్లో 85శాతం యూ పీఐ ద్వారా భారత్‌లో జరుగుతున్నాయి. రియల్ టైమ్ డిజిటల్ చెల్లింపుల్లో 50 శాతం ఒక్క భారతదేశంలోనే జరుగుతున్నాయి. ఈ యూపీఐ సేవలు భారత్‌తో పాటు యూఏఈ, సింగపూర్, భూటాన్, నేపాల్, శ్రీలంక, ఫ్రాన్స్, మారిషస్




దేశాల్లోనూ కొనసాగుతున్నాయి. అయితే, బ్రిక్స్ సభ్యత్వ దేశాలకు యూపీఐని విస్తరించాలని రిజర్వ్ బ్యాంక్ యోచిస్తున్నది. సురక్షితమైన, వేగవంతమైన లావాదేవీలతో యూపీఐ చెల్లింపులు ప్రజల్లో భారీగా పెరిగింది. 2016లో నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రారంభించిన యూపీఐ సర్వీసులకు మంచి స్పందన బ్రిక్స్ సభ్యత్వ దేశాలకులభిస్తున్నది. అప్పటి నుంచి ఏటా యూపీఐ లావాదేవీలు పెరుగుతూ వచ్చాయి. యూపీఐ ద్వారా ఎన్ని బ్యాంక్ అకౌంట్స్ ఉన్నా ఆయా అకౌంట్లను ఒకే మొబైల్ యాప్‌లో లింక్ చేసుకునేందుకు అవకాశం ఉంది. ఎవరు ఎవ రికైనా డబ్బులు పంపడం, దుకాణంలో బిల్లులు చెల్లించేందుకు సైతం అవకాశం ఉన్నది.

# డబ్ల్యూటీసీ ఫైనల్స్‌పై కీలక నిర్ణయం
## ఇంగ్లండ్‌కే పట్టంకట్టిన ఐసీసీ

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌ఫైనల్ మ్యాచ్ ఆతిథ్యంపై అంతర్జాతీయ క్రికెట్ మండలి కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే మూడుసార్లు టెస్టు గద సమరాన్ని నిర్వహించిన ఇంగ్లండ్ బోర్డుకే పట్టం కట్టింది ఐసీసీ. వచ్చే సీజన్ ఒక్కటే కాదు మరో రెండు ఫైనల్స్ బాధ్యతను కూడా ఈసీబీకే రాసిచ్చింది. మూడుసార్లు డబ్ల్యూటీసీ టైటిల్ పోరును సమర్ధంగా నిర్వహించిందినందున.. వేదికను మార్చడం సరైంది కాదని ఐసీసీ భావించింది. దాంతో.. 2027 ఫైనల్‌కు ఆతిథ్యం ఇవ్వాలని ఆశ పడిన బీసీసీఐకి భంగపాటు ఎదురైంది. ఐసీసీ నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో 2027, 2029, 2031 టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు ఈసీబీనే ఆతిథ్యం ఇవ్వనుంది. న్యూజిలాండ్ మొదటి ఛాంపియన్‌టీ20లు.. ఫ్రాంచైజీ క్రికెట్‌ల విస్తరణతో కళ తప్పుతున్న సుదీర్ఘ ఫార్మాట్‌కు ఊపిరిలూదేందుకు ఐసీసీ 2019-21లో టెస్టు ఛాంపియన్‌షిప్‌ను తెరపైకి తీసుకొచ్చింది. తొలి ఎడిషన్‌ను ఇంగ్లండ్‌లోని సౌతాంప్టన్ మైదానంలో నిర్వహించారు. భారత్‌ను ఓడి ంచిన న్యూజిలాండ్ మొట్టమొదటి ఛాం పియన్ గా అవతరించింది. రెండో సీజన్ ఫైనల్ కూడా ఇంగ్లండ్‌లోనే. ఈసారి కూడా ఫలితం మాం




లేదు. ఓవల్ స్టేడియంలో టీమిండియాను 209 పరుగుల తేడాతో చిత్తు చేసి ఆస్ట్రేలియా విజేతగా నిలిచింది. ఈమధ్యే లార్డ్స్ వేదికగా జరిగిన డబ్ల్యూటీసీ ఫైనల్లో ఎడెన్ మర్క్రమ్ సూపర్ సెంచరీకి తోడు రబడ విజృంభణతో దక్షిణాఫ్రికా సంచలనం సృష్టించింది. అంతే.. రెండోసారి టెస్టు గదను తన్నుకుపో వాలను కున్న కమిన్స్ సేనుకు చెక్ పెట్టింది. తొలిసారి నిలిచిన ప్రొటీస్ జట్టు ఐసీసీ ట్రోఫీ గెలవాలనే తమ సుదీర్ఘ కలను సాకారం చేసుకుంది.

# ఆర్ఎఫ్‌సీఎల్..షట్‌డౌన్

మ్మోనియా పైప్‌లైన్ లీక్‌తో మళ్లీ మూత
25 రోజులవరకు యూరియా తయారీ డౌటే
జెడ్ఎల్‌డీ లేకపోవడంతోనే తరచూ సమస్యలు
ఇప్పటికే దాదాపు లక్ష మెట్రిక్ టన్నుల లోటు

మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టుంది పెద్దపల్లి జిల్లాలోని రామగుండం ఫర్టిలైజర్ కార్పొరేషన్ లిమిటెడ్(ఆర్ఎఫ్‌సీఎల్) పరిస్థితి. అసలే దేశంలో యూరియా కొరత వేధిస్తున్న క్రమంలో తెలంగాణతో పాటు ఆరు రాష్ట్రాల్లో యూరియా సరఫరా చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఆర్ఎఫ్‌సీఎల్ సాంకేతిక సమస్యలు తలెత్తడంతో మళ్లీ మూతపడింది. ఈ నెల 16న అమ్మోనియా కనెక్టర్ పైప్‌లైన్ లీక్ కావడంతో ప్లాంట్‌ను షట్ డౌన్ చేశారు. మూడు రోజులుగా మరమ్మతులు చేపడుతున్నప్పటికీ ఇప్పట్లో పూర్తయ్యే పరిస్థితి కనిపించడం లేదు. తిరిగి ప్లాంట్ అందుబాటులోకి రావడానికి కనీసం 20 రోజుల వరకూ సమయం పట్టవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. 2 025-26లో కేంద్ర, ఎరువులు రసాయనాల మంత్రిత్వ శాఖ 12.7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించింది. అయితే, ప్లాంట్ వార్షిక మరమ్మతుల నేపథ్యంలో ఈ ఏడాది మే 6న ప్లాంట్ షట్ డౌన్ చేసి, తిరిగి జూన్ 13న పునరుద్ధరించారు. జూన్‌లో 46,347.57 మెట్రిక్ టన్నుల యూరియాను ఉత్పత్తి జరిగింది. కర్మాగారంలో ఉత్పత్తి అయిన యూరియాలో ఏప్రిల్, జూన్ నెలలకు గాను రాష్ట్రానికి 30 శాతం మాత్రమే కేటాయించారు. మరింత యూరియా అవసరమని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ ఇటీవలే కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ కమిషనర్‌ను కలిసి విజ్ఞప్తి చేసినప్పటికీ.. ప్రస్తుత షట్ డౌన్ కారణంగా అసలుకే మోసం వచ్చింది. దాదాపు 25 రోజుల వరకూ ఉత్పత్తి నిలిచిపోయే అవకాశం ఉండటంతో యూరియా మరింత కొరత ఏర్పడే అవకాశాలు కనిపిస్తునా ్నయిజెడ్ఎల్‌డీ లేకపోవడం వల్లే ..ఆర్ఎఫ్‌సీఎ ల్‌ను 2021లో రూ. 6,500 కోట్ల వ్యయంతో నిర్మించారు. మొత్తం ఈ ప్లాంట్ ద్వారా రోజుకు 3,850 మెట్రిక్ టన్నుల యూరియా, 2,200 మెట్రిక్



టన్నుల అమ్మోనియా ఉత్పత్తి చేయడమే లక్ష్యం కాగా, తరచూ సాంకేతిక సమస్యలు వెంటాడుతు ండటంతో లక్ష్యాన్ని అందుక లేకపోతున్నారు. ప్లాంట్ నిర్మించిన సమయ ంలోనే మిషనరీతో పాటు జీరో లిక్విడ్ డిశ్చార్జ్(జెడ్ఎల్‌డీ)ని సైతం నిర్మించాల్సి ఉండగా, దీనిని నిర్లక్ష్యం చేశారు. ఈ క్రమంలో నే తరచూ సమస్యలు అధికం అవుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ జెడ్ఎల్‌డీ నిర్మాణానికి దాదాపుగా రూ.150 కోట్ల దాకా ఖర్చయ్యే అవకాశం ఉండగా, యాజమాన్యం వెనుకడుగు వేస్తున్నట్లు తెలుస్తున్నది. దీనికి తోడు గ్యాస్ లీకేజీలు, ఎల్‌బో లీకేజీలు, అమ్మోనియా లీకేజీలతో షట్ డౌన్‌లు జరుగుతున్నాయి. దాదాపుగా 25 రోజుల వరకూ ఈ షట్ డౌన్ కొనసాగే అవకాశం ఉండటంతో 96,250 మెట్రిక్ టన్నుల యూరియా, 55 వేల మెట్రిక్ టన్నుల వరకు అమ్మోనియా ఉత్పత్తికి ఆటంకం కలిగే ప్రమాదం ఉన్నది. వ్యవసాయ అవసరాల సమయంలో ఉత్పత్తికి బ్రేకులు పడటంతో తెలంగాణతో పాటు మరో ఆరు రాష్ట్రాలకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉందిరాష్ట్రానికి తగ్గిన కేటాయింపులు..గత నెలలో తెలంగాణకు 30 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయాల్సి ఉండగా, అందులో సగం మాత్రమే 15,924.87 మెట్రిక్ టన్నులు సరఫరా చేశారు. ఒక వైపు ఉత్పత్తిలో ఇబ్బందులతో పాటు తెలంగాణకు ఇచ్చే యూరియా కోటాలో కేంద్ర ప్రభుత్వం తగ్గింపులు చేయడంతో కోటా తగ్గింది. ఈ విషయమై కేంద్ర రసాయనాల శాఖ మంత్రికి వినతులు సమర్పించినప్పటికీ ఫలితం లేకపోయింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా యూరియా కొరతతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ఇబ్బందికర పరిస్థితుల్లో ఆర్ఎఫ్‌సీఎల్ షట్‌డౌన్ కావడం పట్ల రైతుల్లో ఆందోళన నెలకొంది. ప్లాంట్‌లో సాంకేతిక సమస్యలతో ఈ ఏడాది కేటాయింపులకు తగ్గట్టుగా యూరియాను సరఫరా చేయలేకపోయారు. ఏడు రాష్ట్రాలకు 3,30,000 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయాల్సి ఉండగా 2,40,679మెట్రిక్ టన్నులు మాత్రమే పంపించారు. ఇంకా దాదాపుగా లక్ష మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయాల్సి ఉంది.


# దేశం కంటే ఏదీ ఎక్కువ కాదు.. పాక్‌తో మ్యాచ్
## ఆడనని ఆ రోజే చెప్పా : శిఖర్ ధావన్

వరల్డ్ చాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ (%ఔజూ%) భారత్-పాకిస్తాన్ మధ్య ఆదివారం జరిగాల్సిన మ్యాచ్ రద్దయ్యింది. ఈ మ్యాచ్‌లో ఆడేందుకు టీమిండియా మాజీ ప్లేయర్స్ ఆసక్తి చూపకపోవడం, టోర్నీ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో టోర్నీ నిర్వాహకులు ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే, పాక్‌తో మ్యాచ్ ఆడేది లేదని, తాను మే 11నే నిర్ణయం తీసుకున్నానని శిఖర్ ధావన్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. యువరాజ్ సింగ్ నేతృత్వంలోని టీమిండియాకు ఈ టోర్నీలో ఇదే తొలి మ్యాచ్.అయితే, తాను పాక్‌తో మ్యాచ్ ఆడబోనని.. విషయాన్ని టోర్నీ నిర్వాహకులకు చెప్పిటన్లు శిఖర్ ధావన్ స్పష్టం చేశారు. మే 11న లీగ్ నిర్వాహకుల దృష్టికి తీసుకెళ్లినట్లు మెయిల్ స్క్రీన్‌షాట్స్‌ను సైతం ధావన్ షేర్ చేశాడు. తాను ఈ లీగ్‌లో పాక్‌తో మ్యాచ్‌లో ఆడకూడదని మే 11న నిర్ణయం తీసుకున్నానని.. ఇంకా అదే నిర్ణయానికి కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశాడు. తనకు తన దేశమే ముఖ్యమని.. దేశం కంటే ఏదీ ఎక్కువ కాదు.. జై హింద్ అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టాడు. అయితే, అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన స్టార్ ఆటగాళ్లు అందరూ ఈ టోర్నీలో ఆడుతున్నారు.ఇంగ్లండ్ వేదికగా ఈ టోర్నీ జరుగుతున్నది. అయితే, పాక్‌తో ఎలాంటి మ్యాచులను ఆడకూడదని బీసీసీఐ ఇప్పటికే అల్టిమేటం జారీ చేసింది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత బీసీసీఐ ఈ కీలక నిర్ణయం తీసుకున్నది. తాజాగా వరల్డ్ చాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ టోర్నీలో తొలి మ్యాచ్ ఇరుజట్ల మధ్య ఆదివారం జరుగాల్సి ఉంది. అయితే, మ్యాచ్‌పై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలోనే టోర్నీ నిర్వాహకులు మ్యాచ్‌ను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. మనోభావాలు దెబ్బతీసినందుకు క్షమాపణలు చెప్పారు. అయితే, మ్యాచ్‌లో ఇరు జట్లుకు చెరో పాయింట్ ఇచ్చారా? లేదా? అనే విషయంపై టోర్నీ నిర్వాహకులు క్లారిటీ ఇవ్వలేదు.




# హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 1:1 బోనస్ షేరు

ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. జూన్‌తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను బ్యాంక్ కన్సాలిడేటెడ్ నికర లాభం 1.31 శాతం తగ్గి రూ.16,258 కోట్లుగా నమోదైంది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో బ్యాంక్ రూ.16,475 కోట్ల లాభాన్ని గడించింది. సమీక్షకాలంలో బ్యాంక్ ఆదాయం రూ.83,701 కోట్ల నుంచి రూ.99,200 కోట్లకు ఎగబాకింది. మొండి బకాయిలను పూడ్చుకోవడానికి రూ.14,442 కోట్ల నిధులను వెచ్చించడంతో లాభాల్లో గండిపడిందని బ్యాంక్ వర్గాలు వెల్లడించాయి. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తుల విలువ 1.33 శాతం నుంచి 1.4 శాతానికి పెరిగాయి. మరోవైపు, వాటాదా రులకు బ్యాంక్ శుభవార్తను అందించింది. 1:1 బోనస్ షేరును ప్రకటించింది. ఆర్థిక ఫలితాల విడుదల సందర్భంగా శనివారం సమావేశమైన బ్యాంక్ బోర్డు ఈ నిర్ణయం తీసుకున్నది. దీంతో పాటు రూ.5 ప్రత్యేక డివిడెండ్ చెల్లింపులు జరపనున్నట్లు వెల్లడించింది. ఇంకా చదవల్సిన వార్తలుయూనియన్ బ్యాంక్ ఆకర్షణీయ యూనియన్ బ్యాంక్ ఆకర్షణీయమైన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో బ్యాంక్ రూ.4,116 కోట్ల నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో వచ్చిన రూ.3,676 కోట్ల లాభంతో పోలిస్తే 12 శాతం వృద్ధిని కనబరిచింది. సమీక్షకాలంలో బ్యాంక్ ఆదాయం రూ.31,791 కోట్లకు చేరుకున్నట్టు




వెల్లడించింది. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తుల విలువ 3.52 శాతానికి తగ్గగా, నికర ఎన్‌పీఏ 0.90 శాతం నుంచి 0.62 శాతానికి తగ్గాయని బ్యాంక్ వర్గాలు వెల్లడించాయి. బకాయిలను పూడ్చుకోవడానికి రూ.14,442 కోట్ల నిధులను వెచ్చించడంతో లాభాల్లో గండిపడిందని బ్యాంక్ వర్గాలు వెల్లడించాయి. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తుల విలువ 1.33 శాతం నుంచి 1.4 శాతానికి పెరిగాయి. మరోవైపు, వాటాదా రులకు బ్యాంక్ శుభవార్తను అందించింది. 1:1 బోనస్ షేరును ప్రకటించింది. మొండి బకాయిలను పూడ్చుకోవడానికి బ్యాంక్ నిధుల కేటాయింపులు రూ.1,651 కోట్ల నుంచి రూ.1,153 కోట్లకు తగ్గాయి.

# జూనియర్ మూవీ రివ్యూ


ప్రముఖ పారిశ్రామిక వేత్త, రాజకీయ నాయకుడు గాలి జనార్దనరెడ్డి కొడుకు కిరీటీ హీరోగా పరిచయమైన సినిమా 'జూనియర్' రాధాకృష్ణారెడ్డి దర్శకత్వంలో సాయి కొర్రపాటి సమర్పణలో రజని ఈ సినిమా నిర్మించారు. శ్రీలీల హీరోయిన్ గా, జెనీలియా కీలక పాత్ర పోషించిన ఈ మూవీ జూలై 18న తెలుగు, కన్నడ భాషల్లో విడుదలైంది. మరి ఈ సినిమాకు ఎలాంటి స్పందన లభిస్తుందో చూద్దాంకథ విషయానికి వస్తే.... చిన్నతనం నుంచే తండ్రి కోదండపాణి (రవిచంద్రన్ %=ఝజఅఎ్ఘుఅసతీఝఅ%) అతి ప్రేమ వల్ల తను కోల్పోయిన జ్ఞాపకాలను తిరిగి తెచ్చుకంటూ లైఫ్ ని ఎంజాయ్ చెయ్యాలని చూసే యువకుడు అభినవ్ (కిరీటి). అందుకోసం ఫ్రెండ్స్ ను కూడా తనే ఎంపిక చేసుకుని వారితో తన మెమొరీస్ ని పంచుకుంటూ ఎంజాయ్ చేస్తుంటాడు. అలా తనకు కాలేజ్ లో తారస పడిన స్ఫూర్తి (శ్రీలీల) ని ఇష్టపడటమే కాదు, ఆమె జాబ్ లో చేరిన చోటే తను కూడా జాబ్ సంపాదిస్తాడు. ఆ కంపెనీకి కాబోయే సీఈఓ విజయ సౌజన్య (జెనీలియా)తో తొలి భేటీలోనే అభి పట్ల ఒక నెగిటివ్ ఇంప్రెషన్ ఏర్పడుతుంది. దాంతో ప్రాధాన్యం లేని పోస్ట్ దక్కించుకున్న అభి అక్కడ తన ఉనికిని ఎలా చాటుకున్నాడు? ఆ తర్వాత అభి, విజయ మధ్య ఎలాంటి సంఘటనలు చోటు చేసుకున్నాయి? అసలు అభికి, విజయకి మధ్య ఉన్న సంబంధం ఏమిటి? చివరికి ఏం జరిగింది? అన్నదే ఈ సినిమా. ఈ మూవీ ఫస్ట్ హాఫ్ దాదాపుగా కాలేజీ నేపథ్యంలోనే సాగుతుంది. అయితే గతంలో ఇలాంటి సన్నివేశాలు, సంఘటనలను అనేకానేక చిత్రాలలో చూసి ఉండటం వల్ల ఎక్కడా కొత్తదనం కనిపించదు. సాంగ్స్, ఫైట్స్ బాగున్నా... వాటి కోసం బలవంతంగా సిట్యుయేషన్ క్రియేట్ చేసి పెట్టినట్టుగా ఉంటాయి. అసలు కథ సెకండ్ హాఫ్ లోనే ఉంటుంది. అది కూడా అంత గొప్పగా అనిపించదు. కిరిటీ, జెనీలియా మధ్య సన్నివేశాలు ఓ మేరకు సెంటిమెంట్ ను పండించినా... అవి ప్రేక్షకులను పూర్తి స్థాయిలో




మెప్పించలేవు. సహజంగా ఎవరైరా కొత్త హీరోలను పరిచయం చేస్తే... వాళ్ళ కాలిబర్ తెలుసుకుని, అదంతా తెర మీద ప్రెజెంట్ చేయడానికి దర్శక నిర్మాతలు తాపత్రయ పడుతుంటారు. కిరీటి విషయంలోనూ అదే జరిగింది. నిజానికి కిరీటి డాన్స్, ఫైట్స్ బాగా చేయడమే కాదు తొలి సినిమా అయినప్పటికీ చక్కటి నటనను ప్రదర్శించాడనే చెప్పాలి. ఇంట్రో సాంగ్ నుంచి 'వైరల్ వయ్యారి%ొ%' సాంగ్ వరకూ ఈజ్ తో ఇరగదీశాడు. ఇక శ్రీలీల విషయానికి వస్తే తను ఓ షో పీస్ మాత్రమే... ద్వితీయార్థంలో అయితే కేవలం ఓ డ్రీమ్ సాంగ్ కి మాత్రమే పనికి వస్తుందా పాత్ర. జెనీలియా ఎంట్రీ లేట్ గా జరిగినా తన స్క్రీన్ ప్రెజెన్స్ బాగుంది. అయితే కథలోని ఎత్తుగడ లోపం వల్ల ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతుంది. రవిచంద్రన్ కి ఈ తరహా పాత్ర కొట్టిన పిండే. మల్టీనేషనల్ కంపెనీ ఎక్కడో చిన్న పల్లెటూరిలో జనాలకు సాయం చేయాలనుకోవడం%ొ% అందులో కోట్ల స్కామ్ జరగటం%ొ% దాని కోసం కాబోయే సి.ఇ.వో అక్కడే మకాం వేయటం ఇవన్నీ సిల్లీగా అనిపిస్తాయి. అసలు కథనమే తేలిపోయిందిక్కడే. దర్శకుడు ఈ విషయంలో సరైన వర్క్ చేయలేదనిపిస్తుంది. సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ సమకూర్చిన బాణీలు బాగున్నాయి. అందులో ఒకటి రెండు పాటలు వైరల్ కూడా అయ్యాయి. వాటిని తెర మీద గ్రాండ్ గా చిత్రీకరించారు. సెంథిల్ సినిమాటోగ్రఫీ కూడా అదుర్స్. ప్రతి సీన్ ను బ్యూటిఫుల్ గా, రిచ్ గా కనిపించేలా జాగ్రత్త పడ్డాడు. నిర్మాణ పరంగా ఎలాంటి వంకా పెట్టడానికి లేదు. కానీ ప్రోపర్ గా కథను రాసుకుని, మరింత కన్విక్షన్ తో దాన్ని తీసి ఉంటే బాగుండేది. కిరిటీ కి ఉన్న నేపథ్యం దృష్ట్యా అతను ఈ సినిమా రిజల్ట్ తో ఆగిపోడు. మరో ప్రయత్నం చేయక మానడు. సో... ప్రోపర్ గా ఉండేలా చూసుకుంటేనే నిలదొక్కుకుంటాడు. లేదంటే... చాలా మంది వారసులు యూ టర్న్ తీసుకున్నట్టే ఇతనూ బిజినెస్ మ్యాన్ గానూ, పొలిటీషియన్ గానూ మారిపోవలసి వస్తుంది. సో బి కేర్ ఫుల్ కిరీటి!


# భారతీయ చిత్రపరిశ్రమలో విషాదం.. అమితాబ్ 'డాన్' మూవీ దర్శకుడు చంద్ర బారోట్ కన్నుమూత

భారతీయ చిత్ర పరిశ్రమలో విషాదం చోటు చేసుకున్నది. ప్రముఖ దర్శకుడు చంద్ర బారోట్ (86) ఆదివారం తుదిశ్వాస విడిచారు. ఆయన అమితాబ్ బచ్చన్ హీరోగా తెరకెక్కిన 'డాన్' మూవీకి దర్శకత్వం వహించారు. 1978లో వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఎంత పెద్ద హిట్‌ను అందుకుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ మూవీ బిగ్‌బీ అమితాబ్ కెరియర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. అయితే, గత ఏడు సంవత్సరాలుగా పల్మనరీ ఫైబ్రోసిస్‌తో పోరాడుతున్నారు. గత ఏడు సంవత్సరాలుగా ఆయన పల్మనరీ ఫైబ్రోసిస్‌తో పోరాడుతున్నట్లు ఆయన భార్య దీపా బారోట్ తెలిపారు. గురునానక్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చికిత్స పొందారు. గతంలో ఆయన జస్లోక్ ఆసుపత్రిలో చేరారు. చంద్ర బారోట్ ఆయన కెరియర్‌లో మొత్తం ఐదు సినిమాలను తెరకెక్కించారు. 1970లో తొలిసారిగా పురబ్–పశ్చిమ్ సినిమాకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేశారు. ఆ తర్వాత మరో మూడు సినిమాలకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా సేవలందించారు. ఇక 1978లో అమితాబ్ బచ్చన్‌తో డాన్ మూవీకి దర్శకత్వం వహించారు. ఈ మూవీ డాన్ సినిమాలకే ఓ ఒక పుస్తకంలా నిలిచింది. అప్పట్లోనే ఈ మూవీ రూ. 7కోట్లు వసూళ్లు సాధించింది. ఈ మూవీ తర్వాత 1989లో



బెంగాలీ చిత్రం ఆశ్రితకు దర్శకత్వం వహించారు. ఈ సినిమా దాదాపు రూ. 3కోట్ల వరకు వసూళ్లు సాధించింది1991లో ప్యార్ భార దిల్ సినిమా చేశారు. అనంతరం సినిమాలకు దూరమయ్యారు. ఇదిలా ఉండగా.. బాలీవుడ్‌లో ఇప్పటికే డాన్ సిరీస్‌లో ఇప్పటికే రెండు సినిమాలు వచ్చాయి. షారుక్ ఖాన్ హీరోగా వచ్చాయి. త్వరలో డాన్–3 మూవీ సైతం రానున్నది. ఇందులో రణ్‌వీర్ సింగ్ హీరోగా నటించనున్నాడు. చంద్ర బారోట్‌కు క్లాసిక్ మూవీ డాన్‌ను రీమేక్ చేసిన బాలీవుడ్ నటుడు, దర్శకుడు ఫర్హాన్ అక్తర్ నివాళులర్పించారు. ఇన్‌స్టాగ్రామ్ ప్రొఫైల్‌లో 'డాన్ మూవీ దర్శకుడు ఇక లేడని తెలిసి బాధపడ్డానంటూ ఆయన కుటుంబానికి సానుభూతి ప్రకటించారు.

# కొత్తపల్లిలో ఒకప్పుడు సినిమా రివ్యూ




గతంలో ప్రవీణ పరుచూరి 'కేరాఫ్ కంచరపాలెం, 'ఉమామహేశ్వర ఉగ్రరూపస్య' చిత్రాలను నిర్మించారు. ఈ రెండు సినిమాలకూ వెంకటేశ్ మహా దర్శకత్వం వహించారు. అయితే ముచ్చటగా మూడోసారి సినిమాను నిర్మిస్తూ ఈసారి దర్శకత్వం బాధ్యతలను సైతం తన భుజానికే ఎత్తుకున్నారు ప్రవీణ. 'కొత్తపల్లిలో ఒకప్పుడు' అనే ఈ సినిమా శుక్రవారం జనం ముందుకొచ్చింది. ఇందులో ఓ ప్రధాన పాత్రను కూడా ప్రవీణ పరుచూరి పోషించడం విశేషంకథేంటంటే..మూడు దశా బ్దాల క్రితం కొత్తపల్లి అనే గ్రామంలో జరిగే కథ ఇది. కొత్తపల్లిలో వడ్డీ వ్యాపారం చేసే అప్పన్న ప్రజలను పీడిస్తూ, వారి భూముల్ని లాక్కుంటూ ఉంటాడు. ఆ భూముల్లో నిధి నిక్షేపాలు ఉంటాయని అతని నమ్మకం. తన కళ్లముందే అప్పన్న ఎదిగిపోవడం ఊరిలోని భూస్వామి రైస్ మిల్లు ఓనర్ రెడ్డి తట్టుకోలేకు ండా ఉంటాడు. అతని మనవరాలు సావిత్రి (మోనిక)ని అప్పన్న దగ్గర పనిచేసే రామకృష్ణ (మనోజ్ చంద్ర ప్రేమిస్తాడు. రికార్డింగ్ డాన్స్ కంపెనీని నిర్వహించే రామకృష్ణ... సావిత్రితో పొరుగూరిలో ఓ ప్రోగ్రామ్ కు డాన్స్ చేయించాలనుకుంటాడు. అందుకోసం ఆమె దగ్గర పనిచేసే ఆదిలక్ష్మి (ఉషా బోనెల) సాయం కోరతాడు. ఆ క్రమంలో ఆదిలక్ష్మితో రామకృష్ణ సన్నిహితంగా మెలగడాన్ని చూసిన ఊరి జనం, వీరిద్దరి మధ్య ఏదో ఉందని అనుకుంటారు. ఆ అనుమానం... చివరకు అనుకోని పరిస్థితుల్లో రామకృష్ణ... సావిత్రిని కాకుండా ఆదిలక్ష్మిని పెళ్లాడాల్సిన స్థితికి తీసుకొస్తుంది. ఈ ఊహించని పరిస్థితుల నుండి రామకృష్ణ ఎలా బయట పడ్డాడు? తనకు – సావిత్రికి పెళ్ళి చేస్తానని మాట ఇచ్చిన అప్పన్న ఏమయ్యాడు? ఊరి పెద్దైన రెడ్డిగారు తన మనవరాలిని రామకృష్ణకు ఇచ్చి పెళ్ళి చేయడానికి అంగీ కరించాడా? అనేది మిగతా కథ. అయితే... ఈ సినిమా ద్వారా దర్శక నిర్మాత ప్రవీణ పరుచూరి జనాలకు చెప్పాలనుకున్న అసలు కథ వేరు. చదువుకోని వారే కాదు, చదువుకున్న వారు సైతం తమ కొందరు స్వలాభం కోసం చేసే కుట్రలలో భాగస్వాములు అవుతున్నారు? దేవుడు పేరు చెప్పి చేసే మోసంలో ఎలా బలి అయిపోతున్నారు? అనేది చెప్పాలనుకున్నారు. సినిమా ప్రథమార్థం అంతా రామకృష్ణ, సావిత్ర ప్రేమ గోలతో సాగితే, ద్వితీయార్థం చనిపోయిన అప్పన్న ను దైవంగా మార్చే కొందరి ప్రయత్నానికి ఊరి జనం ఎలా మోసపోయారు? ప్రజా ప్రతినిధి సైతం అందుకు ఎలా వంతపాడాడు? వారి మూఢ భక్తిని వ్యతిరేకించిన ఊరిపెద్ద రెడ్డి ఏమైపో యాడు? అనే దానిపై నడుస్తుంది. మూఢ నమ్మకాలు మనుషుల్ని ఎలా గుడ్డివాళ్ళ ను చేస్తాయో చూపించాలనుకున్న దర్శకురాలు ప్రవీణ ప్రయత్నం అంతగా సఫలం కాలేదు. ఇలాంటి ఓ సీరియస్ సబ్జెక్ట్ ను చూడాల్సి వస్తుందని మానసికంగా సిద్ధంగా లేని ప్రేక్షకులకు ఇదో చిందరవందర గందరగోళ వ్యవహారంగా అనిపిస్తుంది. నిజానికి ఈ సినిమాలో చాలానే లేయర్స్ ఉన్నాయి. 'కేరాఫ్ కంచర పాలెం'లో మాదిరి డౌన్ టు ఎర్త్ ఉండే పలు పాత్రలు ఇక్కడా కనిపిస్తాయి. అలానే 'ఉమామహేశ్వర ఉగ్రరూస్య'లోని ఇగో క్లాషెస్ ఇందులోనూ ఉన్నాయి. అయితే ఆ పాత్రలను తెరకెక్కించిన విధం బాగానే ఉన్నా... మొత్తంగా కథ చెప్పిన పద్ధతి, ప్రేక్షకులను ఎడ్యుకేట్ చేయడానికి దర్శకురాలు పడిన తాపత్రయం సక్సెస్ కాలేదు. సినిమా నిడివి తక్కువే అయినా... అందులోనూ అనవసరమైన సన్నివే శాలు చాలా ఉన్నాయి. రికార్డింగ్ డాన్స్ కోసం చేసే ప్రిపరేషన్ కు అంత నిడివి అనవసరం అనిపిస్తుంది. నటీనటులు, సాంకేతిక నిపుణులు...నటీనటుల విషయానికి వస్తే కొత్త నటుడే అయినా మనోజ్ చంద్ర బాగా చేశాడు. వాయిస్ మాడ్యులేషన్ కూడా బాగుంది. గత చిత్రాలతో పోల్చితే రవీంద్ర విజయ్ డబ్బింగ్ లో చాలా మెరుగుదల కనిపించింది. వడ్డీ వ్యాపారి పాత్రను అతను తన హావభావాలతో రక్తి కట్టించాడు. చాలా కాలం తర్వాత బెనర్జీకి పెర్ఫార్మెన్స్ కు స్కోప్ ఉన్న పాత్ర దక్కింది. ఆదిలక్ష్మి పాత్ర చేసిన ఉషా బోనెల సహజ నటనను కనబరిచింది. హీరోయిన్ మోనికా ఫర్వాలేదు. ఇతర ప్రధాన పాత్రలను ప్రవీణ్ పరుచూరి, ప్రేమ సాగర్, బాబూమోహన్, 'సత్యం' రాజేశ్, బొంగు సత్తి, ఫణి తదితరులు పోషించారు. సాంకేతిక నిపుణుల్లో మణిశర్మ బాణీలు ఎనభైల నాటి చిత్రాల్లోని పాటలను గుర్తు చేస్తాయి. నేపథ్య సంగీతం బాగుంది. గీత రచయితలు చక్కని సాహిత్యాన్ని అందించారు. వాటి పిక్చరైజేషన్ కూడా భిన్నంగానే ఉంది. కెమెరాపనితనం బాగుంది. ఈ చిత్రానికి రానా దగ్గుబాటి సమర్పకుడిగా వ్యవహరించారు. అమెరికాలో కార్డియాలజిస్ట్ గా సేవలు అందిస్తున్న ప్రవీణ పరుచూరి... భారత గ్రామీణ ప్రజల మూఢత్వాన్ని విశ్వాసాలను ప్రశ్నిస్తూ 'కొత్తపల్లిలో ఒకప్పుడు' సినిమాను తెరకెక్కించారు. ఇందులోనే ఒక పాత్ర చేత 'దేవుడంటే నిజమో అబద్ధమో కాదు నమ్మకం' అని చెప్పించారు దర్శకురాలు ప్రవీణ. అయితే... ఆ నమ్మకానికి, మూఢ నమ్మకానికి మధ్య ఉన్న తేడాను మరింత బలంగా చెప్పి ఉంటే బాగుండేది. అప్పుడు సినిమా ప్రజామోదం పొందే ఆస్కారం ఉండేది.


# నేను వండుకొనే పాత్రలో మూత్రం పోసింది అయినా అందులోనే వండుకొని తిన్నా

ఇప్పుడున్న స్టార్స్ అందరూ ఇంత స్టార్ డమ్ ను అనుభవిస్తున్నారు అంటే.. వారి కెరీర్ మొదట్లో ఎన్నో కష్టాలు పడి ఈస్థాయికి చేరుకున్నారని అర్థం. ఒక్కో మెట్టు ఎక్కుతూ పైకి వచ్చి ఇప్పుడు తమకంటూ ఒక సామ్రాజ్యాన్ని స్థాపించుకున్నారు. తెలుగు ఇండస్ట్రీలో మంచు మోహన్ బాబు (%మీుఅఎ్ట్రబ వీశ్ఝుఅ దీుఎబ%) కూడా తన సామ్రాజ్యాన్ని స్థాపించుకున్నాడు. ఎన్నో అవమానాలు, ఛీత్కారాలు, తిండి, నిద్ర లేని రాత్రులు.. ఇవన్నీ తట్టుకొని నిలబడడం అంటే మామూలు విషయం కాదు. మోహన్ బాబు నిలబడ్డాడు. అలా నిబడ్డాడు కాబట్టే పీటీ టీచర్ భక్తవత్సలం నాయుడు.. ఇప్పుడు మోహన్ బాబుగా కొనియాడబడుతున్నాడు. ఎన్నో ఇంటర్వ్యూల్లో మోహన్ బాబు తన గతం తాలూకు జ్ఞాపకాలను పంచుకున్నాడు. కానీ, చాలా తక్కువగా కెరీర్ మొదట్లో ఆయన అనుభవించిన కష్టాలను చెప్పుకోలేదు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో మోహన్ బాబు తానేంటి.. ? ఎలా వచ్చాను అనే విషయాన్ని చెప్పుకొచ్చాడు. కర్లీ టేల్స్ అనే ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. ' నేను ఎప్పుడు డిసిప్లేన్ గా ఉంటాను. ఇంటికి వచ్చినవారి ఎదుట కాళ్లు ముందుకు చాపి మాట్లాడితే పద్దతిగా ఉంటుందా.. ?. మర్యాద ఇవ్వడం అనేది ఎంతో ముఖ్యం. అది నేను నేర్చుకున్నవాటిలో మొదటిది. ఎంత డబ్బు నీకుంది అనేది నీ ఇష్టం. అది నీ దగ్గరే పెట్టుకో. డబ్బుతో మర్యాదను కొనలేము. దానిని నేను లెక్కచేయను. నీ దగ్గర డబ్బుంది.. నీకు మర్యాద ఇవ్వాలి అని నేను అనుకోను. ఒక మనిషికి అయితే మర్యాద ఇస్తాను. నా తండ్రి ఒక టీచర్.. నేనొక టీచర్ గా చేసి వచ్చాను.



ఆయన నాకు అదే నేర్పించాడు. నాకొక వీక్ నెస్ ఉంది. నేను ముక్కుసూటి మనిషిని. కోపం ఎక్కువ. ఈ రెండే నాకున్న బ్యాడ్ లక్షణాలు. వీటివలన నేను ఎన్నో సమస్యలను ఎదుర్కొన్నాను. ముక్కుసూటితనం ఇంకా అలానే ఉంది. కోపం కొద్దికొద్దిగా తగ్గించుకుంటున్నానుమద్రాస్ లో చదువుకున్నాను. అప్పుడే పీటీ టీచర్ గా జాబ్ వచ్చింది. అప్పుడు జీవితం మొదలయ్యింది. నెమ్మది నెమ్మదిగా యాక్టింగ్.. యాక్టింగ్ అంటూ తిరిగాను. మొదట్లో కార్ షెడ్ లో ఉండేవాడిని. నేను, ఇంకొక అతను. నా దగ్గర డబ్బులు ఉండేవి కాదు. ఒక్కోరోజు కేవలం నీళ్లు తాగే పడుకొనేవాడిని. ఉదయం మొత్తం ఛాన్స్ లు కోసం తిరిగేవాడిని. అలా అని చిన్న చిన్న పాత్రలు చేసేవాడిని కాదు. విలన్ గా ఉంటే చెప్పమని అడిగేవాడిని. ఆ కారు షెడ్ కు కూడా ప్రోపర్ గా రెంట్ ఇచ్చేవాడిని కాదు. అప్పట్లో నా దగ్గర చిన్న చిన్న పాత్రలు, ఒక స్టవ్ ఉండేవి. అందులోనే కొద్దిగా రైస్ పెట్టుకొనేవాడిని. రసం లాంటిది చేసుకునేవాడిని. అయితే ఒకరోజు మా ఇంటి ఓనర్.. వీళ్లు రెంట్ ఇవ్వడం లేదు అని చెప్పి నేను అన్నం వండుకొని పాత్రలో మల విసర్జన చేసింది. ఆరోజు రాత్రి నేను షెడ్ కు వెళ్లేసరికి చెడు వాసన. ఆమె చేసిందని అర్థమైంది. నేను వెళ్లి దాన్ని కిందపడేసి.. పంపు కింద పెట్టి కడిగాను. అందులో ఏదో పొడి వేసి పక్కన పెట్టాను. పొద్దునే ఒక ఓల్డ్ లేడీ వచ్చి.. బాబు గారు.. ఆ చెత్త లేడీ ఈ పని చేసింది. నేను చూసాను అని చెప్పింది. నేను.. అమ్మా అలా చేయకూడదు.. పద్దతి కాదు. చేయకండి అలా అనిచెప్పాను. ఆమె ఆ పాత్రను మట్టితో క్లీన్ చేసింది. ఆ తరువాత అందులోనే మళ్లీ వండుకొని తిన్నాను. ఏం చేయాలి. నాకు వేరే గత్యంతరం లేదు' అని చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం మోహన్ బాబు వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి.

## పవన్ కల్యాణ్ హీరోగా నటించిన చిత్రం హరి హర వీరమల్లు.





ఈ మూవీ ఈ నెల 24న విడుదల కానున్నది. ఈ మూవీని ప్రముఖ నిర్మాత ఏఎం రత్నం తెరకెక్కించారు. తమకు బకాయిలు ఉన్నారని.. వాటిని వసూలు చేయించాలని రెండు సంస్థలు తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. నైజాం డిస్ట్రిబ్యూషన్ హక్కులకు సంబంధించి రెండు సినిమాల విషయంలో ఒప్పందం ప్రకారం చెల్లించాల్సిన బకాయిలను ఆయన ఇప్పటి వరకు చెల్లించలేదని రెండు సంస్థలు ఆరోపించాయి. 'ఆక్సిజన్' మూవీకి సంబంధించి రూ. 2.5 కోట్ల రికవరీ కోసం ఏషియన్ ఎంటర్ప్రైజెస్, అలాగే 'ముద్దుల కొడుకు','బంగారం' చిత్రాలకు సంబంధించిన రూ. 90వేల రికవరీ కోసం మహాలక్ష్మి ఫిల్మ్స్ ఫిల్మ్ చాంబర్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలుస్తున్నది. హరి హర వీరమల్లు మూవీ విడుదలకు ముందే తమ బకాయిలు వసూలు చేయాలని రెండు సంస్థలు కోరాయి. అయితే, ఈ విషయంలో ఇతర డిస్ట్రిబ్యూటర్లు సహకరించాలని కోరడంతో పాటు ఫిల్మ్ ఛాంబర్ తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశాయి. అయితే, పవన్ సినిమా విడుదలకు సమయం పడుతున్న నేపథ్యంలోనే వివాదంలో చిక్కుకోవడం చర్చనీయాంశంగా మారింది. హరిహర వీరమల్లు మూవీ రెండు పార్టులుగా రానున్నది. తొలి పార్ట్–1 24న విడుదల కానున్నది. హీరోయిన్‌గా నిధి అగర్వాల్ నటిస్తున్నది. క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వం వహించారు. ఏఎం రత్నం ఈ చిత్రాన్ని నిర్మించారు.

# అప్పుడు యావరేజ్ అన్నారు.. ఇప్పుడు పిచ్చెక్కిపోతున్నారు.



హీరోయిన్స్ తమ అందాలతో ప్రేక్షకులను కవ్విస్తూ ఉంటారు. రోజు రోజుకు అందాన్ని మరింత పెంచుకుంటూ అభిమానులను ఆకట్టుకుంటూ ఉంటారు. అయితే కొంతమంది హీరోయిన్స్ చిన్ననాటి ఫోటోలు చూస్తే షాక్ అవ్వాల్సిందే. అప్పటికి ఇప్పటికీ ఇంత మార్పా అని నోరెళ్లబెట్టాల్సిందే.. చిన్నప్పుడు యావరేజ్ గా ఉన్న భామలు చాలా మంది ఇప్పుడు ఎక్స్ట్రా ఆర్డనరీ బ్యూటీస్ గా మారిపోయారు. అలాగే పైన కనిపిస్తున్న హీరోయిన్ కూడా.. పై ఫోటోలో ఉన్న బ్యూటీని గుర్తుపట్టారా. ఆమె ఎవరో తెలిస్తే దిమ్మతిరిగిపోతుంది. ఇప్పుడు ఆమె అందానికి కుర్రాళ్ళు ఫిదా అవుతున్నారు. క్యూట్ నెస్ కు కేరాఫ్ అడ్రస్ ఆమె.. అందం మాత్రమే కాదు అదిరిపోయే అభినయం ఈవయ్యారిది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా. పై ఫొటోలో ఉన్న ముద్దుగుమ్మ మరెవరో కాదు సోషల్ మీడియాతో విపరీతమైన క్రేజ్ తెచ్చుకున్న బ్రిగిడా సాగ. ఈ ముద్దుగుమ్మ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఈ అమ్మడు టెలివిజన్ నుంచి ఇండస్ట్రీలోకి వచ్చింది. విశాల్ హీరోగా నటించిన అయోగ్య సినిమాతో ఇండస్ట్రీలోకి వచ్చింది. ఇరవిన్ నిజాల్ అనే సినిమాలో నటించింది బ్రిగిడా సాగ. ఈ సినిమాలో నగ్నంగా నటించి షాక్ ఇచ్చింది. ఇందులో చిలకమ్మ అనే పాత్ర పోషించింది.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656